అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
బుధవారం 11-01-2023 సమగ్ర తెలుగు దినపత్రిక



విరాట్ శతక వీరంగం

- తొలి వన్డేలో శ్రీలంకపై భారత్ గెలుపు
- రాణించిన రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్

వివరాలు 10లో

సంపుటి : 8 | సంచిక : 311 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

సీఎస్ గారూ.. ఏపీకి వెళ్లాల్సిందే...



సోమేశ్ కుమార్‌కు హైకోర్టు ఆదేశాలు

- క్యాడర్ కేటాయింపు వివాదంపై కీలక తీర్పు
- గతంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులు కొట్టివేత
- రేపటిలోగా ఆంధ్రా సర్వీసుల్లో చేరాలంటూ డీవోపీటీ ఆదేశాలు



నవతెలంగాణ - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ (1989 బ్యాచ్, ఏపీ క్యాడర్)... ఆంధ్రప్రదేశ్ సర్వీసులో చేరాల్సిందేనంటూ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. తెలంగాణ సర్వీసులో సోమేశ్ కుమార్ కొనసాగొచ్చంటూ 2016లో కేంద్ర పరిపాలనా ...2లో

గెటౌట్ రవి పోస్టర్లు



తమిళనాడులో ముదురుతున్న వివాదం



- రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం తొలగించి.. పొంగల్ ఇన్విటేషన్ పంపిన గవర్నర్

న్యూఢిల్లీ : తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి, ఎం.కె.స్టాలిన్ ప్రభుత్వానికి మధ్య వివాదం అంతకంతకూ ముదురుతోంది. సోమవారం అసెంబ్లీలో చోటుచేసుకున్న రసాభాసకు కారణమైన గవర్నర్ తీరును విమర్శిస్తూ మంగళవారం పలు చోట్ల 'హ్యాష్‌ట్యాగ్ గెటౌట్ రవి' పోస్టర్లు వెలిశాయి. ట్విట్టర్‌లో పెద్ద సంఖ్యలో ట్వీట్లు వెలువడ్డాయి. దీనికి పోటీగా బీజేపీ మద్దతుదారులు గవర్నర్‌కు అనుకూలంగా సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టారు. పలు చోట్ల నిరసనలు తెలియజేశారు. గవర్నర్, స్టాలిన్ సర్కార్ మధ్య వివాదం ముదురుతున్న క్రమంలో మంగళవారం గవర్నర్ పంపిన సంక్రాంతి వేడుకల ఆహ్వానం సైతం డీఎంకే క్యాడర్ ఆగ్రహాన్ని రెట్టింపు చేసింది. ఈ ఇన్విటేషన్‌లో రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం ...5లో

ఎన్నికల వైపే...



రాష్ట్రంలో వ్యూహాత్మకంగా పార్టీల అడుగులు

సంక్రాంతి తర్వాత మరింత జోరు

- ఖమ్మంలో బీఆర్ఎస్ భారీ సభ
- రంగంలోకి మోడీ...బీజేపీ రాష్ట్ర నేతల్లో సమన్వయలేమి
- భద్రాచలం నుంచి రేవంత్ పాదయాత్ర
- బీఎస్పీ, వైఎస్ఆర్‌టీపీ యాత్రలు
- సైకిల్‌పై పవన్ కళ్యాణ్...బీజేపీతో సోపతి
- టికెట్ వస్తే ఎలా? రాకపోతే ఎలా? ఆలోచనల్లో ఆశావాహులు



రాష్ట్రంలో ఎన్నికల మూడ్ వచ్చేసింది. అందుకనుగుణంగా రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులేస్తున్నాయి. తమ తమ వ్యూహాలకు అవి పదును పెడుతున్నాయి. ఆయా పార్టీలు నిర్వహిస్తున్న బహిరంగ సభలు, పాదయాత్రలు, సమావేశాలన్నీ రానున్న సాధారణ ఎన్నికలే లక్ష్యంగా కొనసాగుతున్నాయి. సాధారణ ఎన్నికలకు ఏడాది సమయం ఉన్నప్పటికీ పార్టీలు ఇప్పటి నుంచి కూస్తున్నాయి. సంక్రాంతి పండుగ తర్వాత ఎన్నికల రాజకీయాలు మరింత జోరందుకోనున్నాయి.

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ఆయా పార్టీల నేతలు ఎవరికి తోచిన విధంగా వారు పావులు కదుపుతున్నాయి. ఒకవైపు రాజకీయ పార్టీలు అనేక ప్రకటనలు చేస్తూనే, మరోవైపు అంతర్గత సమావేశాలు నిర్వహించుకుని ఎప్పటికప్పుడు తాజా రాజకీయ పరిస్థితులను అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీలు ప్రజలతో మమేకమయ్యేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాయి.

సంక్రాంతికే ఎన్నికల శంఖారావం

టీఆర్ఎస్ కాస్త బీఆర్ఎస్‌గా మారిన క్రమంలో దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, దేశ వ్యాప్తంగా విస్తరించేందుకు సీఎం కేసీఆర్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు.ఈనెల 18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ బహిరంగసభను నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సభ అని చెబుతున్నా...దీంతోనే ఆ పార్టీ ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నది. ఇక్కడి నుంచి దేశ ప్రజలకు ఏం చేయబోతారో చెప్పేందుకు కసరత్తు ప్రారంభించింది. నదిజలాల సద్వినియోగం, రైతుల సమస్యలు, ఆహార భద్రత తదితర అంశాలతోపాటు తెలంగాణాలో అమలవుతున్న పథకాలను దేశ వ్యాప్తంగా విస్తరిస్తామనే సంకేతాలు ఇవ్వనున్నారు. బీఆర్ఎస్ ఎన్నికలకు పావులు కదుపుతున్న నేపథ్యంలో దాన్ని అక్కడే కట్టడి చేసేందుకు బీజేపీ రంగంలోకి దిగింది. ఏకంగా ప్రధాని మోడీని రప్పిస్తున్నది. హైదరాబాద్ వేదికగా సభకు ప్లాన్ చేసింది. మరోవైపు ఇతర పార్టీల్లోని అసంతృప్తులను అక్కున చేర్చుకునేందుకు ఆపరేషన్ ఆకర్ష్ తో గాలం వేయటానికి ప్లాన్ చేసినట్టు కనపడుతున్నది.

మునుగోడులో ప్లాన్ రివర్స్... ఖమ్మంలో మరో ప్లాన్

మునుగోడులో బీజేపీ ప్లాన్ రివర్సయింది. అంతటితో ఊరుకోకుండా ఖమ్మం జిల్లాకు చెందిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ...2లో

బీజేపీకి చుక్కలు చూపిస్తాం

సెస్ ఎన్నికల ఫలితం ట్రైలర్ మాత్రమే..

- పెట్రో డీజిల్, సిలిండర్ ధరలు పెంచిన మోడీ దేవుడెలా? : మంత్రి కేటీఆర్



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

"పెట్రో డీజిల్, సిలిండర్ సహా అన్ని రకాల నిత్యావసర సరుకుల ధరలు పెంచిన మోడీ.. ప్రజలకు దేవుడెలా అవుతాడు? ఆయన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌కి, గుజరాత్ ప్రజలకు మాత్రమే దేవుడవుతాడు. కర్నాటక, మహారాష్ట్రలో అధికారంలో ఉన్న బీజేపీ ఆ రాష్ట్రాల మధ్య గెట్టు పంచాయితీ తేల్చలేకపోతోంది. అలాంటి పార్టీ నేత మోడీ రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపాడని చెప్పటం సిగ్గుచేటు.. సిరిసిల్ల సెస్ ఎన్నికలు ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందు చూపిస్తాం" అని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ...5లో

బీజేపీ ఆశలను వమ్ము చేస్తాం
ఆ దమ్ము కమ్యూనిస్టులది..

తెలంగాణలో అడుగుపెట్టనివ్వం

- 18న ఖమ్మం సభకు కేరళ ముఖ్యమంత్రి హాజరు
- బీజేపీని అడ్డుకునేందుకు రాష్ట్రంలో బీఆర్ఎస్‌తో కలిసి పని చేస్తాం: తమ్మినేని



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణలో అధికారంలోకి రావాలని ఆశ పడుతున్న బీజేపీ ఆశలను అడియాసలు చేసే దమ్ము కమ్యూనిస్టులకు మాత్రమే ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సూర్యాపేట ...5లో

నిండాముంచిన లాంగ్‌జంప్



4 మీటర్లు దూకినా ఎంపిక చేయని వైనం

- షాట్‌పుట్ 6 మీటర్లు వేసినా అర్హత పొందలే
- పరుగుపందెంలో రాణించినా కొలువుకు దూరం
- ఆర్మీకి కూడా లేని నిబంధనలు అమలు
- 'పోలీసు' అభ్యర్థుల గోస పట్టని సర్కారు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ నియామక ప్రక్రియలో నిబంధనల ప్రకారం దేహదారుఢ్య పరీక్షల్లో చిన్నచిన్న కారణాలతో అనర్హులుగా ప్రకటించడం పట్ల వేలాది మంది అభ్యర్థులు మనోవేదనకు గురవుతున్నారు. కొన్నేండ్ల నుంచి ఇంటిని వదిలి ప్రాక్టీస్ చేసినా అడ్డగోలు నిబంధనలతో సర్కారు తమ జీవితాలతో చెలగాటమాడిందని కుమిలిపోతున్నారు. లాంగ్‌జంప్ అభ్యర్థులను నిండాముంచింది. ఆర్మీకి కూడా లేని నిబంధనలను పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకు వర్తింపచేశారు. పురుషులు 1,600 మీటర్లు, మహిళలు 800 మీటర్లు పరుగుపందెంలో అర్హత సాధించినా లాంగ్‌జంప్, షాట్‌పుట్‌లో అనర్హులు కావడం గమనార్హం. గత నోటిఫికేషన్‌లో ఉన్న నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక బోర్డు పూర్తిగా మార్చాయి. అవే అభ్యర్థులకు శాపంగా పరిణమించాయి. గత నోటిఫికేషన్‌లో పురుషుల పరుగుపందెం 800 మీటర్లు ఉండేది. దాన్ని అధికారులు 1,600 మీటర్లకు పెంచారు. మహిళల పరుగుపందెం గతంలో 100 మీటర్లు ఉంటే, దాన్ని 800 మీటర్లకు పొడిగించారు. పురుషులకు లాంగ్‌జంప్ ...2లో

ఆకట్టుకున్న జానపద కళాకారుల శోభాయాత్ర




నవతెలంగాణ-ముషీరాబాద్

స్వామి వివేకానంద జయంతి నేపథ్యంలో నిర్వహించిన జానపద కళాకారుల శోభాయాత్ర ఆకట్టుకుంది. భారత ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం తెలంగాణ జానపద వృత్తి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్యపార్కు వద్ద శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్రను అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి విజయశంకరస్వామి ప్రారంభించి.. వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శోభాయాత్రలో భాగంగా కోలాటం, హరికథలను కళాకారులు ప్రదర్శించారు. అవి ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జానపద వృత్తి కళాకారుల సంఘం అధ్యక్షులు కొండూరి భాస్కర్, సహాయ కార్యదర్శి ఎంజే వినోద్‌కుమార్, పీఎస్ మూర్తి, కుమ్మరి శంకర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఐదేండ్లలో 79 శాతం జడ్జీలు అగ్రకులాల వారే

- ఎస్సీ, మైనార్టీలు కేవలం 2 శాతమే 5లో..
- పార్లమెంటరీ ప్యానెల్‌కు చెప్పిన కేంద్రం



పేదోళ్లపై ఉక్కుపాదం

నడిగడ్డ తండాపై సీఆర్‌పీఎఫ్ డేగ

కాలనీల్లో కవాతులు, పేదల గుడిసెలపై దాడులు, బెదిరింపులు

- బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్న 3000 కుటుంబాలు
- కార్పొరేటర్ నుంచి కేంద్ర మంత్రికి విన్నవించినా ఫలితం శూన్యం
- భూములకు పట్టాలు ఇప్పించి, కేంద్ర బలగాల నుంచి కాపాడాలని బాధితుల డిమాండ్



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

'మా తాతల కాలం నుంచి గీడనే బతుకుతున్నాం. కూలీ నాలీ చేసుకుని పూట గడుపుతున్నం. గీ గుడిసెలే మా ఆస్తి.. గిప్పుడు ఈ గుడిసెల నుంచి మమ్మల్ని ఎల్లగొట్టేందుకు కుట్రలు చేస్తుండ్రు.. గీ భూములు సీఆర్‌పీఎఫ్ పోలీసోళ్ల యి అంటుండ్రు.. పోలీసోళ్లంటే రక్షణ భటులని ఇన్నాం గానీ గీళ్లు మా మీదే దాడి జేస్తుండ్రు. రాత్రుళ్ల కాలనీల్లో కవాత్ జేస్తుంటే.. అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బతుకుతున్నాం. కాలనీ ఎంట్రెన్స్‌లో చెక్‌పోస్టు పెట్టిండ్రు.. కూలిన గుడిసెలకు మరమ్మతులు చేసుకుందామన్న, బాత్‌రూంలు కట్టుకుందామన్న ఇటుక పెళ్ల కూడా తేనిస్తలేరు. గుడిసెలు ఖాళీ చేయాల్సిందే అని బెదిరింపులకు దిగుతుండ్రు.. మా గోసను ఏండ్ల సంధీ కార్పొరేటర్ నుంచి కేంద్ర మంత్రి దాకా మొర పెట్టుకున్నా వినే నాథుడే లేడు. గీ బలగాల నుంచి మమ్మల్ని కాపాడేదెవ్వరో..' అని మియాపూర్ పరిధిలోని నడిగడ్డ తండా ప్రజలు తమ గోడును 'నవతెలంగాణ' ముందు వెళ్లబోసుకున్నారు. సీఆర్‌పీఎఫ్ బలగాల అరాచకాలకు బలవుతున్న పేదలపై కథనం.

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండా సర్వే నెంబర్ 28లో 'జిలాని బేగం' (నావాబ్) వారసురాలికి సుమారు 251 ఎకరాల భూమి ఉంది. ఈమె విదేశాలకు వెళ్లే క్రమంలో దేశం నుంచి ఎలాంటి పర్మిషన్లు లేకుండా వెళ్తూ దేశ రహస్యలను ఇతర దేశాలకు చేరవేస్తుందన్న నెపంతో ఈ భూములను ఎనిమీ ప్రాపర్టీగా ప్రభుత్వం గుర్తించింది. అయితే జిలాని బేగం ఇక్కడ ఉన్నప్పటి నుంచే ఈ భూముల్లో పేదలు నివసిస్తున్నారు. సుమారు ...5లో

ఉపాధ్యాయుడిని దూషించిన.. మతోన్మాదులపై చర్యలు తీసుకోవాలి

కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు డిమాండ్

- సమాజం రక్షణగా నిలవాలి : సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరయ్య



నవతెలంగాణ-బోధన్

కోటగిరిలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న మల్లికార్జున్‌ను కులం పేరుతో దూషించి, వేధించిన మతోన్మాదులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వివక్ష పోరాట సమితి (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా బోధన్‌లో బాధిత ఉపాధ్యాయున్ని పరామర్శించి మాట్లాడారు. కోటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న దళిత సామాజిక తరగతికి చెందిన ఉపాధ్యాయుడిని బలిచ్చే గొర్రెను తీసుకెళ్లినట్టుగా బడి నుంచి గుడి వద్దకు బలవంతంగా మెడలు పట్టి లాక్కెళ్లి జై శ్రీరాం అనిపించారని, ఒత్తిడి చేసి బొట్టుపెట్టి ఆయన మనోభావాలు దెబ్బతీశారన్నారు. 2022 సెప్టెంబర్‌లో వినాయక చందా ఇవ్వనందుకు నాటి నుంచి ...3లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

బిజినెస్

రూ.60వేల కోట్ల డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యం

- **2023-24కు గాను కేంద్రం యోచన**



న్యూఢిల్లీ : వచ్చే ఏప్రిల్ నుంచి ప్రారంభం కానున్న ఆర్థిక సంవత్సరం 2023-24లో ప్రభుత్వ రంగ సంస్థల్లోని రూ.50,000 నుంచి రూ.60,000 కోట్ల విలువ చేసే వాటాలను ప్రయివేటుకు విక్రయించాలని కేంద్రం యోచిస్తోందని సమాచారం. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని డిజిన్వెస్ట్‌మెంట్ అంశంలో దూకుడుగా వ్యవహారించకూడదని భావిస్తోన్నట్టు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో వచ్చే ఆర్థిక సంవవత్సరంలో చమురు, బ్యాంకింగ్ రంగాల్లోని పీఎస్‌యూల వాటాల ఉపసంహరణ విషయంలో ఆచీతూచి వ్యవహరించనుందని ఫైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్ ఓ కథనంలో పేర్కొంది. "ఇప్పటికే క్యాబినెట్ ఆమోదించిన పీఎస్‌యూల్లో డిజిన్వెస్ట్‌మెంట్‌ను వచ్చే ఏడాది కొనసాగించనున్నాము. వాటాల విక్రయ జాబితాలో ఐడీబీఐ బ్యాంక్, కాన్‌కోర్, బీఈఎంఎల్, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎన్ఎండీసీ స్టీల్, హెచ్ఎల్ఎల్ లైఫ్ కేర్, పీడీఐఎల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి." అని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) సెక్రటరీ తూహిన్ కాంత పాండే తెలిపారు. రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులను, ఒక సాధారణ బీమా కంపెనీని ప్రయివేటీకరించనున్నామని క్రితం బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన విషయం తెలిసిందే. వీటి డిజిన్వెస్ట్‌మెంట్‌లో కొంచెం పురోగతి సాధించామని పాండే తెలిపారు. ఇటీవలి శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వం ఎలాంటి ప్రయివేటీకరణ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టలేదన్నారు. ఎల్ఐసీ, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంలోని ఐడీబీఐ బ్యాంక్ ప్రయివేటీకరణ ప్రక్రియ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ బ్యాంక్‌ను కొనుగోలు చేయడానికి విదేశీ పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారని తూహిన్ కాంత తెలిపారు. ఐడిబిఐ బ్యాంక్‌లోని మెజారిటీ 60.72 శాతం వాటాలను దేశ, విదేశీ కార్పొరేట్లకు విక్రయించాలని కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుతం 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.65వేల కోట్ల విలువ చేసే పిఎస్‌యుల వాటాలను ప్రయివేటు శక్తులకు విక్రయించాలని మోడీ సర్కార్ గడిచిన బడ్జెట్‌లో లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే.

డిసెంబర్ కల్లా 200 షోరూంల ఏర్పాటు

- దేశవ్యాప్త విస్తరణపై ఫ్రాంక్లిన్ ఇవి దృష్టి




హైదరాబాద్: విద్యుత్ స్కూటర్ల తయారీలో ఉన్న హైదరా బాద్ కంపెనీ ఫ్రాంక్లిన్ ఇవి దేశ వ్యాప్త విస్తరణపై దృష్టి పెట్టినట్టు ప్రకటించింది. ఈ ఏడాది డిసెంబర్ ముగింపు కల్లా 200 షోరూంలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా చేసుకున్నట్టు తెలిపింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు లో ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించినట్టు ఆ సంస్థ ఫౌండర్ డాక్టర్ శశిధర్ తెలిపారు. హైదరాబాద్‌లో మంగళవారం ఆ సంస్థ కో-ఫౌండర్లు రంజిత్ కుమార్, నవీన్ కుమార్‌లతో కలిసి శశిధర్ మీడియాతో మాట్లా డారు. తమ లక్ష్యాల ను చేరుకోవడానికి రూ.50 కోట్లు వ్యయం చేయనున్నా మని తెలిపారు. తమ సంస్థ హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్, వైజాగ్, విజయవాడ వంటి 30 నగరాల్లో మొత్తం 54 షోరూంలను నిర్వహిస్తోన్నా మన్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే 14 షోరూంలు కలిగి ఉన్నామన్నారు. రెండేళ్లలోనే 6వేల పైగా వినియోగదారులను సొంతం చేసుకున్నా మన్నారు. కొత్తగా ఫ్రాంచైజీ కోసం 30 మంది ఔత్సాహికులతో చర్చలు జరుగుతు న్నాయ న్నారు. నేపాల్, బంగ్లాదేశ్, ఆఫ్రికాకు ఎగుమతులు చేస్తున్నామన్నారు.

రూ.25 కోట్లతో జినోమ్ వ్యాలీలో ఆర్అండ్‌డీ

- మెటీయరిక్ బయో ఫార్మా వెల్లడి

హైదరాబాద్ : రూ.25 కోట్లతో జినోమ్ వ్యాలీలో పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని మెటీయరిక్ బయో ఫార్మాస్యూటికల్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ గౌరవ్ కౌశిక్ వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2023 ముగింపు నాటికి ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అహ్మదాబాద్‌లోని తన ఆర్అండ్‌డి సెంటర్‌ను ఇక్కడికి తరలించనున్నామని తెలిపారు. తొలుత 20-25 మంది సైంటిస్టులను తీసుకోనున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తమ సంస్థకు 600 మంది క్లయింట్లున్నారన్నారు. 80 దేశాలకు ఎగుమతులు చేస్తున్నామన్నారు. మెటీయిక్ బయోకు 100కు పైగా ఉత్పత్తులు, 10కి పైగా పేటెంట్లు, 50కు పైగా ట్రేడ్ మార్క్‌లున్నాయన్నారు.

హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో.. ఉచితంగా కండ్లద్దాల పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో 67 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. డిసెంబర్ 25న రాంనగర్ ఎంసీహెచ్ కాలనీలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన 'మెగా మెడికల్ క్యాంప్'లో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి అద్దాలు తయారు చేయించి, మంగళవారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ఆంటీసీ సీనియర్ ఆఫీసర్ కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా ఉదాత్తమైన కార్యక్రమమని, హైదరాబాద్ జిందాబాద్ కృషిని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమంలో తనకు భాగస్వామ్యం కల్పించినందుకు సంతోషంగా ఉన్నదని, ప్రతి ఒక్కరూ తమ వరకే కాక సమాజం కోసం ఆలోచించాలని, సాటి మనిషి కోసం ఏదో ఒకటి చేయాలని ఉద్బోధించారు. ఈస్ట్ ఎంసెట్ కాలనీ అధ్యక్షులు శ్రీధర్‌గౌడ్ మాట్లాడుతూ. తమ కాలనీలో వైద్య శిబిరాన్ని నిర్వహించి, ఉచిత కండ్లద్దాలు పంపిణీ చేసిన హైదరాబాద్ జిందాబాద్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. సినీ నిర్మాత శివనారాయణ వాసిరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి హాజరై కండ్ల అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిందాబాద్ ముషీరాబాద్ డివిజన్ నాయకులు రాజమౌళి, శ్రీవల్లి, నగర ప్రధానకార్యదర్శి కె.వీరయ్య, సంయుక్త కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, పి. నాగేశ్వరరావు తదితరులు నాయకత్వం వహించారు.

కృష్ణా జలాల కేటాయింపు సమీక్షపై

విచారణ నేటికి వాయిదా

న్యూఢిల్లీ : కృష్ణా జలాల కేటాయింపు తీర్పును సమీక్షించాలని కర్నాటక దాఖలు చేసిన పిటిషన్ విచారణ నేటికి (బుధవారం) వాయిదా పడింది. కష్ణా నదీ జలాల కేటాయింపుపై కష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ 2010లో తీర్పు ఇచ్చి 2013లో సవరించిన తీర్పును గెజిట్లో ప్రచురించాలంటూ కర్నాటక ప్రభుత్వం సుప్రీంకోర్టులో 2011లో పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్ విచారణలో ఉండగానే తీర్పును సమీక్షించాలంటూ ఇంటర్ లోకేటరీ (ఐఎల్) అప్లికేషన్ దాఖలు అయింది.

దానిపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. తాజాగా పిటిషన్లు మంగళవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి. రామసుబ్రమణియన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. కర్నాటక తరపున సీనియర్ న్యాయవాది శ్యాం దివాన్ వాదనలు వినిపించారు. పిటిషన్లను అత్యవసరంగా విచారణ చేపట్టాలని, కృష్ణా నదిపై ప్రాజెక్టులు, కాలువల ఇతర భారీ మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 13 వేల కోట్లు వెచ్చించిందని తెలిపారు. ఈ దశలో తెలంగాణ తరపు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ జోక్యం చేసుకుంటూ ఎటువంటి అనుమతులు లేకుండా చేశారన్నారు. కృష్ణా జలాలపై బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులకు అనుగుణంగా తాము భారీ ఎత్తున నిధులు కేటాయించి పనులు చేపట్టామని శ్యాం దివాన్ తెలిపారు. ఈ దశలో జస్టిస్ సూర్యకాంత్ జోక్యం చేసుకొని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ 2013లో ఇచ్చిన తీర్పు ఆధారంగా 75 టీఎంసీల నీటి వినియోగానికి మీరు అనుమతి కోరుతున్నారా..? మొత్తం వినియోగానికి కేంద్రం అనుమతించవచ్చా? అది ప్రశ్నించారు. మహారాష్ట్ర తరపు సీనియర్ న్యాయవాది నఫడే కర్నాటక దాఖలు చేసిన అప్లికేషన్ కు తాము మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. కృష్ణా నదిపై ఆధారపడి కర్ణాటకలో నిర్మించిన ప్రాజెక్టులు కాలవలు, అయిన వ్యయం, ఎగువ రాష్ట్రంగా నష్టపోతున్న తీరును శ్యాం దివాన్ వినిపించారు. కోర్టు సమయం పూర్తవడంతో బుధవారం వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. శ్యాం దివాన్ వాదనలపై అభిప్రాయాలను లిఖితపూర్వకంగా అందజేస్తామని వైద్యనాథన్ తెలిపారు.

ఎన్నికల వైపే...

(మొదటిపేజీ తరువాయి)

వల విసిరింది. ఆ జిల్లాలో బలమైన నేతగా ఎదిగిన ఆయన...బీఆర్ఎస్‌పై అసంతృప్తితో ఉన్నారు. దీంతో ఆయన్ను చేర్చుకునేందుకు బీజేపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నది. ఇప్పటికే పొంగులేటి బీజేపీలో చేరుతారనే వార్తలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలకు చెందిన నేతలు వస్తారంటూ ముందుగానే ఆపార్టీ పుకార్లు పుట్టిస్తున్నది. ఆ తర్వాత బీజేపీలో చేర్చుకుంటున్నది. కమలనాథుల ఎత్తులను చిత్తు చేసేందుకు వీలుగా కేసీఆర్ ప్రాంతీయ పార్టీలను కూడగట్టేందుకు ఎత్తులు వేస్తున్నారు.

ఒకే దెబ్బకు రెండు పిట్టలు... అదే రేవంత్ వ్యూహం

అంతర్గత కుమ్ములాటల్లో కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్ కూడా తామేమీ తక్కువ తినలేదంటూ... పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఈనెల 26 పాదయాత్రకు ప్లాన్ చేశారు. ఆ యాత్రను భద్రాచలం నుంచి అడుగులు పడనున్నాయి. యాత్ర ద్వారా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఎదుర్కోవడం ఒక ఎత్తైతే, పార్టీ సీనియర్ నేతల నోర్లు మూయించడం మరో ఎత్తు. అందుకోసం రేవంత్ అన్ని విధాల సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అధిష్టానం కూడా రేవంత్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. బీఎస్పీ కూడా రానున్న ఎన్నికల్లో తమ ఉనికి చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ఆ పార్టీని మునుగోడు ఎన్నికలు నిరాశ పరిచినప్పటికీ ముందుకు సాగుతున్నది. వైఎస్ఆర్‌టీపీ అధినేత్రి షర్మిల తమ పాదయాత్రల ద్వారా ప్రజల్లోకి వెళ్లారు. ఎమ్మెల్యేలు, మంత్రులపై ఆమె వ్యక్తిగత విమర్శలకు దిగుతుండటంతో వివాదాల్లో చిక్కుకుంటున్నారు. దీంతో వరంగల్‌లో జరగాల్సిన ఆమె పాదయాత్రకు పోలీసులు అనుమతివ్వడం లేదు. ఖమ్మం జిల్లా పాలేరు నుంచి షర్మిల పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతున్నది. అక్కడ పార్టీ ఆఫీస్ నిర్మాణానికి ఆమె పూనుకున్నారు. ఇదిలా ఉండగా వైఎస్ఆర్‌టీపీ వెనుక బీజేపీ ఉన్నదనే చర్చ కొనసాగుతున్నది.

టీడీపీ, జనసేన, బీజేపీ మూడు ముక్కలాట

మరోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల హైదరాబాద్‌లో భేటీ కావడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏపీలో ఆ రెండు పార్టీలు బీజేపీ జతకట్టి, తెలంగాణలోనూ బీజేపీకి సహకరించేందుకు ప్లాన్ చేస్తున్నాయనే చర్చ జోరందుకుంది. ఖమ్మంలో టీడీపీ నిర్వహించిన సభ విజయవంతం కావడంతో ఇలాంటి అనుమానాలు వస్తున్నాయి. ఎన్నికల వాతావరణ పరిస్థితులు రావడంతో ఆశావాహులు కూడా ఆలోచనల్లో పడ్డారు. సొంత పార్టీలో టికెట్ రాకపోతే తమ భవిష్యతు ఏంటనే ఆందోళనతో ఉన్నారు. ఈ పరిస్థితి బీఆర్ఎస్‌లో ఎక్కువగా కనపడుతున్నది. ఒక్కొక్క నియోజకవర్గానికి నలుగురు లేదా ఐదు మంది పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ లోనూ ఇదే పరిస్థితి నిండుకుండలా ఉన్నది. ఆయా పార్టీల్లోని అసంతృప్తులను తమ వైపు తిప్పుకునేందుకు బీజేపీ కాచుకుని కూర్చున్నది.

సీఎస్ గారూ.. ఏపీకి వెళ్లాల్సిందే...

(మొదటిపేజీ తరువాయి)

ట్రిబ్యునల్ (క్యాట్) ఇచ్చిన తీర్పును హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ సూరేపల్లి నందలతో కూడిన ధర్మాసనం కొట్టేసింది. తీర్పు అమలును మూడు వారాలపాటు నిలిపేయాలన్న సోమేశ్‌కుమార్ తరపు కౌన్సిల్ వినతిని కోర్టు నిర్ద్వందంగా తోసిపుచ్చింది.

హైకోర్టు తీర్పు వెలువడిన గంటల వ్యవధిలోనే...అఖిల భారత సర్వీసు అధికారుల వ్యవహారాలు చూసే డిపార్టుమెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీవోపీటీ) కార్యదర్శి అన్షుమన్ మిశ్ర కీలక ఆదేశాలు జారీచేశారు. గురువారం (ఈనెల 12)లోగా ఆంధ్రప్రదేశ్ సర్వీసులో చేరాలంటూ సోమేశ్ కుమార్‌కు స్పష్టంచేశారు. ఈ క్రమంలో తెలం గాణ సర్వీసులో కొనసాగేందుకు ఆయనకున్న దారులన్నీ మూసుకు పోయాయి. ఈ క్రమంలో కొత్త సీఎస్ ఎంపికపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు షురూ చేసింది.

ఇదీ కేసు నేపథ్యం...

ఏపీ పునర్విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య అఖిల భారత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల సర్దుబాటుకు సెంట్రల్ విజిలెన్స్ మాజీ కమిషనర్ ప్రత్యూష్ సిన్హా నేతృత్వంలో ఆరుగురు సభ్యుల కమిటీని కేంద్రం నియమించింది. అన్ని కసరత్తులను పూర్తిచేసిన ఆ కమిటీ.. రెండు రాష్ట్రాలకు ఆలిండియా సర్వీసెస్ (ఏఐఎస్) అధికారులను కేటాయిస్తూ 2014 సెప్టెంబర్‌లో ఉత్తర్వులు జారీచేసింది. ఆ ప్రకారంగా తెలంగాణకు 133 మంది ఐఏఎస్, 95 మంది ఐపీఎస్, 58 మంది ఐఎఫ్ఎస్‌లను...ఏపీకి 161 ఐఏఎస్, 116 ఐపీఎస్, 69 ఐఎఫ్ఎస్‌లను కేటాయించింది. ఆ ప్రకారంగా సోమేశ్ కుమార్ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సి ఉంది. అయితే తాను తెలంగాణలోనే కొనసాగుతానంటూ సోమేశ్‌కుమార్ క్యాట్‌ను ఆశ్రయించారు. 2016 మార్చిలో ఆయనకు అనుకూలంగా తీర్పు వెలువడింది. అయితే, క్యాట్ తీర్పును సవాల్ చేస్తూ డీవోపీటీ 2017లో తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ (4938/2017) దాఖలు చేసింది. ఈ కేసులో ఐదేండ్లకు పైగా సుదీర్ఘ వాదోపవాదాలు కొనసాగాయి. ఏఐఎస్ సర్వీసులకు సంబంధించి చట్ట ప్రకారం నిర్ణయాధికారం కేంద్రం పరిధిలోని డీవోపీటీకే ఉంటుందనీ, క్యాట్ అన్ని విషయాలనూ పరిశీలించలేదని హైకోర్టులో డీవోపీటీ కౌన్సిల్ టి.సూర్య నారాయణ రెడ్డి వాదనలు వినిపించారు. ఏఐఎస్ అధికారుల సర్వీసు కేసులకు సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు డీవోపీటీ అధికారాలను సమర్థించాయని తెలిపారు. వాదోపవాదాల అనంతరం... గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను కోడ్ చేస్తూ సీజే ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం.. మంగళవారం 89 పేజీల తీర్పును వెలువరించింది.

నిండాముంచిన లాంగ్‌జంప్

(మొదటిపేజీ తరువాయి)

దూరాన్ని 3.8 మీటర్ల నుంచి నాలుగు మీటర్లకు పెంచారు. షాట్‌పుట్ దూరాన్ని 5.6 మీటర్ల నుంచి ఆరు మీటర్లకు పొడిగించారు. మహిళలకు 3.75 మీటర్ల దూరాన్ని నాలుగు మీటర్లకు పెంచారు. పరుగుపందెంలో (పురుషులు 1,600 మీటర్లు, మహిళలు 800 మీటర్లు) అర్హత పొందినా లాంగ్‌జంప్, షాట్‌పుట్‌లో అర్హత సాధించకపోవడంతో వేలాది మంది అభ్యర్థులు కొలువుకు దూరమయ్యారు. ఇంకోవైపు నోటిఫికేషన్‌లో ప్రకటించిన నిబంధనల ప్రకారం పురుషులు లాంగ్‌జంప్ నాలుగు మీటర్లు దూకినా కూడా వారిని మెయిన్స్ రాతపరీక్షలకు ఎంపిక చేయలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాలుగు మీటర్ల కంటే ఎక్కువ దూకిన వారినే అధికారులు ఎంపిక చేశారు. ఇక షాట్‌పుట్ ఆరు మీటర్ల దూరం వేసిన వారు కూడా అర్హత పొందలేకపోయారు. ఆరు మీటర్ల కంటే ఎక్కువ దూరం వేసినోళ్లనే మెయిన్స్ రాతపరీక్షలకు ఎంపిక చేశారు.

గతంలో సులభంగా మెయిన్స్‌కు ఎంపిక

రాష్ట్రంలో 17,516 పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులకు 5,07,890 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారిలో ప్రిలిమినరీ రాతపరీక్షలో 2,07,106 మంది అర్హత సాధించారు. ఈవెంట్లు నిర్వహించిన తర్వాత మెయిన్స్ రాతపరీక్షలకు 1,11,209 మందిని పోలీసు నియామక బోర్డు ఎంపిక చేసింది. వారికి మార్చి 12 నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు రాతపరీక్షలను నిర్వహించనున్నట్టు ప్రకటించింది. పాత పద్ధతిలో ఈవెంట్లను నిర్వహిస్తే అభ్యర్థులు సులభంగా మెయిన్స్ రాతపరీక్షలకు ఎంపికయ్యే అవకాశముండేది. గత నోటిఫికేషన్‌లో ప్రిలిమినరీ రాతపరీక్షలో అర్హత పొందిన వారికి ఐదు రకాల ఈవెంట్లను నిర్వహించేవారు. అందులో పురుషులకు 800 మీటర్లు, వంద మీటర్ల పరుగుపందెం, లాంగ్‌జంప్, షాట్‌పుట్, హైజంప్ ఉండేవి. అందులో 800 మీటర్ల పరుగుపందెంలో అర్హత సాధించడం తప్పనిసరి. మిగిలిన నాలుగు ఈవెంట్లలో రెండు అర్హత పొందితే మెయిన్స్ రాతపరీక్షలకు ఎంపికవుతారు. అప్పుడు అభ్యర్థులకు చాయిస్ ఉండేది. కానీ ఇప్పుడు 800 మీటర్ల పరుగుపందెం, లాంగ్‌జంప్, షాట్‌పుట్ ఈ మూడు ఈవెంట్లలోనూ తప్పనిసరిగా అర్హత పొందాలి. ఒక్క దాంట్లో అర్హత లేకపోయినా మెయిన్స్ రాతపరీక్షలు రాసే అవకాశాన్ని కోల్పోతారు.

దీంతో ఉద్యోగానికి దూరమవుతారు. ఇక మహిళలకు సంబంధించి గతంలో వంద మీటర్ల పరుగుపందెం, లాంగ్‌జంప్, షాట్‌పుట్ ఈవెంట్లను నిర్వహించారు. అందులో వంద మీటర్ల పరుగుపందెంతో తప్పనిసరిగా అర్హత సాధించాలి. మిగిలిన రెండింటిలో ఒకదాంట్లో అర్హత పొందితే మెయిన్స్ రాతపరీక్షలు రాసేందుకు ఎంపికయ్యేవారు. కానీ ఇప్పుడు 800 పరుగు పందెం, లాంగ్‌జంప్, షాట్‌పుట్ మూడు ఈవెంట్ల నూ తప్పనిసరి చేశారు. అయితే ఎలాంటి చాయిస్ లేకుండా నిబంధనలు రూపొందించడం వేలాది మంది అభ్యర్థులు అన్యాయానికి గురవుతున్నారు. పాతపద్ధతిలోనే ఈవెంట్లను నిర్వహిస్తే వేలాది మంది అభ్యర్థులు మెయిన్స్ రాతపరీక్షలకు ఎంపికయ్యే అవకాశముండేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరుగుపందెంలో అర్హత పొందిన (పురుషులు, మహిళలు) అభ్యర్థులందరినీ మెయిన్స్ రాతపరీక్షలకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



మాకు న్యాయం చేయాలి : శ్రీకాంత్, కరీంనగర్

పోలీసు నియామక బోర్డు తప్పిదం వల్ల మాకు అన్యాయం జరిగింది. నాలుగు మీటర్ల లాంగ్ జంప్ దూకినా అనర్హులుగా ప్రకటిం చడం సరైంది కాదు. పరుగుపందెంలో అర్హత పొందిన వారికి సివిల్, ఎక్సైజ్, ఫైర్, జైల్, వార్డెన్, డ్రైవర్, కమ్యూనికేషన్ పోస్టులు పొందేందుకు మెయిన్స్‌కు ఎంపిక చేయాలి. దానివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసు నియామక బోర్డుకు ఎలాంటి ఇబ్బంది లేదు.



4 మీటర్లు దూకినా అనర్హులుగా ప్రకటించారు : మహేష్, నాగర్‌కర్నూల్

నేను మూడుసార్లు నాలుగు మీటర్ల గీత వద్ద లాంగ్‌జంప్ దూకాను. అయినా నన్ను అనర్హులుగా ప్రకటించారు. నాలుగు మీటర్ల కంటే ఎక్కువ దూరం దూకాలనడం సరైంది కాదు. ఆ నిర్ణయం వల్ల నేను ఉద్యోగం కోల్పోయాను. పరుగుపందెంలో అర్హత పొందిన నన్ను మెయిన్స్ రాతపరీక్షలకు ఎంపిక చేయాలి.



షాట్‌పుట్ 6 మీటర్ల గీత మీద వేశాను : సోమేశ్, నల్లగొండ

షాట్‌పుట్ ఆరు మీటర్ల గీత మీద వేశాను. అయినా అనర్హులు ప్రకటించడం అన్యాయం. డీఎస్పీని రివ్యూ చేయాలని కోరినా స్పందించలేదు. గ్రౌండ్ నుంచి బలవంతంగా బయటికి పంపారు. మాకు న్యాయం చేయాలి.



మూత్రవిసర్జనకూ అవకాశమివ్వలేదు : బోడ బాబురావు, మహబూబాబాద్

పరుగుపందెం అర్హత సాధించాను. నాకు మూత్రం వస్తుందంటూ అధికారులను వేడుకున్నా వెళ్లేందుకు అవకాశమివ్వలేదు. దీంతో ఈవెంట్లపై పూర్తిగా కేంద్రీకరించలేకపో యాను. అయినా లాంగ్‌జంప్ ఐదు మీటర్లు దూకినా ఫౌల్ పేరుతో అనర్హునిగా ప్రకటించారు. రివ్యూ అడిగినా అవకాశం కల్పించలేదు. సీసీ ఫుటేజీ బయటపెట్టాలి. లేదంటే మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తాం.

అరెస్టులపై ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంపై లేదు

- ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వానికి అరెస్టులపై ఉన్న శ్రద్ధ ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కారంపై లేకపోవడం విచారకరమని ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి, పలు విద్యార్థి సంఘాలు విమర్శించాయి. సోమవారం చలో ప్రగతిభవన్‌కు తరలివస్తున్న యువజన, విద్యార్థి సంఘాల నేతలు, పోలీసు అభ్యర్థులను అక్రమంగా అరెస్టు చేయడం, నిర్బంధించడం, దాడులు చేయడానికి ఖండించాయి. అక్రమ అరెస్టులను నిరసిస్తూ.. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం హైదరాబాద్ నారాయణగూడ ఫ్లైఓవర్ వద్ద పలు విద్యార్థి సంఘాలు నిరసన ప్రదర్శన నిర్వహించాయి. ఈ సందర్భంగా పోరాట సమితి కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు వలీ ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర, నేర్లకంటి శ్రీకాంత్, సత్యప్రసాద్ (ఏఐవైఎఫ్), అనగంటి వెంకటేష్, జావీద్ (డీవైఎఫ్ఐ),



సలీం పాషా(వైజేఎస్), అశోక్ రెడ్డి, సునీల్ (ఎస్ఎఫ్ఐ), అరుణ్ కుమార్(విజేఎస్) రాష్ట్ర బాధ్యులు మాట్లాడారు. తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వల్ల ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అభ్యర్థులకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. బోర్డ్ చైర్మెన్ రోజువారీ ప్రకటనలు ఆపాలని, అభ్యర్థుల వాదనను బోర్డు పరిగణలోకి తీసుకోవాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

మెట్రో పిల్లర్ కూలి తల్లీ, మూడేండ్ల చిన్నారి మృతి

బెంగళూరు : నిర్మాణంలో ఉన్న మెట్రో పిల్లర్ కూలడంతో తల్లీ, కుమారుడు మృతి చెందారు. ఈ ఘటన బెంగళూరులోని నగవరా ప్రాంతంలో మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. మంగళవారం ఉదయం భార్యా, భర్త వారి పిల్లలు బైక్‌పై వెళుతుండగా.. రోడ్డు పక్కనే ఉన్న 40 అడుగుల ఇనుప స్తంభం అకస్మాత్తుగా వారి బైక్‌పైకి దూసుకొచ్చింది. వీరంతా బైక్‌పై నుంచి కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన జరిగిన ప్రాంతంలో వున్నవారు... గాయపడిన వారిని వెంటనే సమీపంలోని అల్టియస్ హాస్పిటల్‌కి తరలించారు. అయితే చికిత్స పొందుతూ తల్లి తేజశ్విని, కవలపిల్లల్లో ఒకరైన మూడేళ్ల కుమారుడు విహాన్ మృతి చెందారు. తేజశ్విని భర్త లోహిత్, కుమార్తె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని డిప్యూటీ కమిషనర్ డాక్టర్ భీమశంకర్ ఎస్ గులేద్ తెలిపారు. లోహిత్ బైక్ నడుపుతుంటే అతను, తన భార్య ఇద్దరూ హెల్మెట్ ధరించారని పోలీసులు తెలిపారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. పిల్లర్ కూలడానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఘటనా స్థలానికి నిపుణులను పంపినట్టు డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు. అలాగే బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బీఎంఆర్‌సీఎల్) నిర్లక్ష్యానికి పాల్పడిందన్న ఆరోపణలపై కూడా విచారణ జరుపుతామని పోలీసులు తెలిపారు. ఇక ఈ ఘటనపై బృహత్ బెంగళూరు పాలికే (బీబీఎంపీ)కి వ్యతిరేకంగా స్థానికులు, ప్రయాణికులు నిరసన చేపట్టారు.

జేఎన్‌యూ మాజీ విద్యార్థినిపై విచారణ..

- అనుమతించిన ఎల్‌జీ

న్యూఢిల్లీ : జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్ మాజీ ఉపాధ్యక్షురాలు షెహ్లా రషీద్ షోరాను విచారించేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ మంగళవారం అనుమతించారు. 2019లో భారత్ ఆర్మీపై ఆమె చేసిన ఆరోపణలపై స్థానిక స్పెషల్ సెల్ పోలీస్‌స్టేషన్‌లో ఐపీసీ సెక్షన్ 153 కింద ఆమెపై కేసు నమోదైందని ఎల్‌జీ కార్యాలయంలోని ఓ అధికారి తెలిపారు. అలఖ్ అలోక్ శ్రీవాస్తవ ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదైందని అన్నారు. ఆమె తన ట్వీట్ ద్వారా వివిధ వర్గాల మధ్య శతృత్వాన్ని పెంచి, సామరస్య వాతావరణానికి విఘాతం కలిగించే చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ కేసు విచారణ నిమిత్తం ఢిల్లీ పోలీసులు అనుమతి కోరారనీ, ఢిల్లీ హెూం శాఖ మద్దతునిచ్చిందని ఆ అధికారి తెలిపారు. కాశ్మీర్‌లో ఆర్మీ స్థానికుల నివాసాల్లోకి ప్రవేశించి.. వారిని హింసిస్తున్నదని ఆగస్టు 18, 2019లో షోరా ట్వీట్ చేశారు. ఈ ఆరోపణలు నిరాధారమైనవంటూ ఆర్మీ తోసిపుచ్చింది.

అప్పటివరకు స్వెటర్ వేసుకోను : రాహుల్ గాంధీ

చండీగఢ్ : చలిగాలులు తనను గజగజ వణికించినపుడే స్వెటర్ ధరిస్తానని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో చలి తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్రలో టీషర్ట్ ధరించడంపై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. "మధ్యప్రదేశ్‌లో చిరిగిన దుస్తులతో చలితో వణికిపోతున్న ముగ్గురు పేద బాలికలను చూసిన తర్వాత టీ షర్టు మాత్రమే ధరించాలని నిర్ణయించుకున్నా. ఆ బాలికలు చలికి వణికిపోతుంటే.. రాహుల్ గాంధీ కూడా వణుకుతాడని వారికి సందేశం ఇవ్వాలనుకుంటున్నా" అన్నారు. జోడోయాత్ర ప్రారంభమైనప్పటి నుండి టీ షర్ట్ మాత్రమే ఎందుకు ధరిస్తున్నారనీ, మీకు చలివేయడం లేదా అని తనను అడిగిన వారికి తన సమాధానం ఇదేనని చెప్పారు. తన యాత్ర ప్రారంభించినప్పుడు కేరళలో వాతావరణం వేడిగా ఉంది. ఆ తర్వాత మధ్యప్రదేశ్‌లోకి అడుగుపెట్టాక కాస్త చలిగా అనిపించింది. అయితే ఆ రాష్ట్రంలో యాత్ర జరుగుతున్నప్పుడు ఒకరోజు ముగ్గురు పేద బాలికలు చిరిగిన దుస్తుల్లో తన దగ్గరకు వచ్చారనీ, చలికి వణికిపోతున్న వారిని చూసి టీ షర్ట్ మాత్రమే వేసుకోవాలని నిర్ణయించుకున్నానని అన్నారు. శీతల వాతావరణం తనను గజగజ వణికించేలా చేసినప్పుడు స్వెటర్ గురించి ఆలోచిస్తానని, అప్పటిదాకా కేవలం టీషర్టుతోనే యాత్ర కొనసాగిస్తానని అన్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపైనా ఆయన విమర్శలు చేశారు. వారంతా 21వ శతాబ్దపు కౌరవులంటూ మండిపడ్డారు.

ఓబుళాపురం మైనింగ్ పిటిషన్ విచారణ వాయిదా

న్యూఢిల్లీ : ఏపీ, కర్నాటక సరిహద్దుల్లో మైనింగ్ కొనసాగింపు కోసం ఓబుళాపురం మైనింగ్ కంపెనీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ రామ సుబ్రమణియన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారించింది. కర్నాటక ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది శ్యాం దివాన్, ఓబుళాపురం కంపెనీ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గిలు వాదనలు వినిపించారు. ఏపీ, కర్నాటక సరిహద్దు వివాదం ఇప్పటికే ముగిసిపోయిందని రోహత్గి ధర్మాసనం దష్టికి తీసుకెళ్లారు. 13 ఏండ్లుగా మైనింగ్ హక్కులు కోల్పోయామని పేర్కొన్నారు. ఈ దశలో జస్టిస్ రామ సుబ్రమణియన్ జోక్యం చేసుకొని మైనింగ్ వ్యవహారాలు తాము చూస్తున్నామనీ, భూమి లోపల ఏం చేస్తున్నారో ఎవరికి తెలుసు?.. ఇక్కడ మైనింగ్ ప్రారంభించి ఆస్ట్రేలియాలో బయటకు వస్తారంటూ సరదాగా వ్యాఖ్యానించారు. సరిహద్దులకు సంబంధించి ఉన్న అంశాన్ని కంపెనీ, ఏపీకి మాత్రమే పరిమితం చేయాలని కోరారు.

భారతదేశ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

- మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-మద్దూరు

భారతదేశ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, రాష్ట్రానికి రావాల్సిన రూ.48 వేల కోట్లను కేంద్రం ఇవ్వడంలేదని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, అందుకే బీఆర్ఎస్ పార్టీని స్థాపించారని మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా దూళ్మిట్ట మండల కేంద్రంలో రూ.1.10 కోట్లతో సీసీరోడ్లు, రెడ్డి కమ్యూనిటీ హాల్, పద్మశాలీ భవనం, అంగన్వాడీ భవన నిర్మాణానికి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో కలిసి మంత్రులు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో దూళ్మిట్ట ప్రజలు చేసిన పోరాటం మర్చిపోలేనిదన్నారు.

నూతన దూళ్మిట్ట మండలాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల అభివృద్ధికి రూ.70 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు గ్రామీణ స్థాయిలో సర్పంచులు ప్రజలకు తాగునీరు అందించడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్‌లను పట్టించుకోని కాంగ్రెస్ ఇప్పుడు సర్పంచ్‌లను రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నారన్నారు. పేదలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతులకు రైతుబంధు, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని తెలిపారు.

రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించడంతో పంటలు అధికంగా దిగుబడి వచ్చిందని, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలు ధాన్యం ఇవ్వాలని అడుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట జడ్పీ చైర్మెన్ వేలేటి రోజా రాధాకృష్ణ వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్ర

- కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- పబ్లిక్ అండ్ ప్రయివేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) సంఘర్ష యాత్రలో..: అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరయ్య, శ్రీకాంత్



నవతెలంగాణ-బోధన్/బాన్సువాడ/రామాయంపేట

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన మోటారు రవాణా సవరణ చట్టం-2019 ప్రకారం మొత్తం రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్ర జరుగుతుందని ఆలిండియా పబ్లిక్ అండ్ ప్రయివేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వీరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టం అమలులోకి వస్తే ఆటో, టాక్సీ, మినీ గూడ్స్, బస్సులు.. నడుపుకుంటూ ఉపాధి పొందుతున్న వారు సైతం ఇకపై ఈ వాహనాలన్నింటినీ కార్పొరేట్ సంస్థలకి అప్పజెప్పి వారి కింద దేహి అని బతికేలా కార్మికుల జీవితాలను దిగజార్చే పరిస్థితి తీసుకోచ్చారని అన్నారు. యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర మంగళవారం ఉదయం నిజామాబాద్ జిల్లా బోధన్, కామారెడ్డి జిల్లా బాన్సువాడలో కొనసాగింది. బోధన్ బస్టాండ్ వద్ద యాత్రకు కార్మికులు, నాయకులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి చేరుకుంది. రామాయంపేట శివారులోకి ఆటో కార్మికులు పెద్ద ఎత్తున చేరుకొని అధ్యక్షులు వీరయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌లకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి మెదక్ క్రాస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయా పట్టణాల్లో, అడ్డాల్లో జరిగిన సభల్లో వీరయ్య, శ్రీకాంత్ మాట్లాడారు. కార్పొరేట్ శక్తులను ఎదిరించి రవాణా రంగ వ్యవస్థను కాపాడుకునే విధంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ తీసుకువచ్చిన కార్మిక చట్టాల సవరణ వల్ల సంఘాలు పెట్టుకునే హక్కును హరించే ధోరణిని తెలంగాణలోని టీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీలో అమలు చేస్తున్నట్టుగా స్పష్టంగా కనబడుతోందని అన్నారు.

ఈ ధోరణిని రాష్ట్ర ప్రభుత్వం విడనాడి ఆర్టీసీ సంస్థను పరిరక్షిస్తూ, ఆర్టీసీలో కార్మిక సంఘాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. హక్కులను హరిస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. మోటారు వాహనాల సవరణ చట్టం ప్రకారమే ప్రతిరోజు వాహనాల ఫొటోలు తీస్తూ పెద్ద ఎత్తున జరిమానాలు విధిస్తూ దుర్మార్గపు చర్యకు పాల్పడుతున్నారని అన్నారు. వాహనాలకు జరిమానాలు విధించే పరిస్థితి తెలంగాణకే పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ఇది మోడీ చేసిన చట్టం ఫలితమన్నారు. ఈ చట్టాన్ని అడ్డుకోవడానికి దేశవ్యాప్త ఉద్యమాలు రావాలన్నారు. యాత్రలో సీఐటీయూ మెదక్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు, రవాణా రంగ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్‌ప్లాన్‌పై ప్రభుత్వం ఆచితూచి
గ్రీన్, ఇండస్ట్రీ జోన్‌పై రైతన్న ఆగ్రహం

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌పై అధికార పార్టీ ఆచితూచి వ్యవహరిస్తోంది. ఊహించని రైతు పోరుతో బీఆర్ఎస్ నేతలు ఆత్మరక్షణలో పడ్డారు. పార్టీగా నేతలంతా ఒకే మాటపై ఉండేలా జాగ్రత్త వహిస్తున్నారు. ఈ కారణంతోనే రైతులు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సమయంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజుల సురేందర్ విలేకరుల సమావేశం నిర్వహిస్తారని ప్రచారం జరిగినా.. చివరకు వాయిదా వేశారు. తదుపరి రోజు కలెక్టర్, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్దన్ మ్యాప్ తీసుకొచ్చి ప్రయివేటు కన్సల్టెంట్‌ది తప్పుగా తేల్చారు. కాగా ఈ పోరుతో రాజకీయ లబ్దిపొందాలన్న బీజేపీ, కాంగ్రెస్ యత్నాలకు బ్రేక్ పడినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం రైతు పోరులో కాంగ్రెస్ నేతృత్వం వహించే ప్రయత్నం చేస్తోంది.

కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌పై రైతన్నలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్లాన్‌ను రద్దు చేయాలని కోరుతూ సోమవారం పట్టణంలోని కార్పొరేటర్లకు వినతిపత్రాలు అందజేశారు. ఇక 11వ తేదీన మున్సిపల్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ప్రధానంగా మాస్టర్‌ప్లాన్‌లో గ్రీన్ జోన్, ఇండస్ట్రీయల్ జోన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రీన్‌జోన్‌లో తమ భూములు ప్రతిపాదిస్తే.. భవిష్యత్తులో భూములు కొనుగోలు, అమ్మకాలు చేయలేమని వాపోతున్నారు. ఇక పరిశ్రమల జోన్‌కు వ్యవసాయ భూములు ప్రతిపాదించడమేంటని ప్రధానంగా నిలదీస్తున్నారు. అయితే ప్రభుత్వ భూములతో మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తే తమకు అభ్యంతరం లేదని స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుత మాస్టర్‌ప్లాన్‌లో ఇండస్ట్రీయల్ జోన్‌కు 1195 ఎకరాలు, 300 ఎకరాల వరకు బఫర్, రిక్రేయషనల్ జోన్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే.

తొలగించిన ఔట్‌సోర్సింగ్ కార్మికులను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని..

- ఎంజీఎం ఉద్యోగుల మౌన దీక్ష



నవతెలంగాణ- మట్టేవాడ

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగులకు ఇచ్చిన అపాయింట్‌మెంట్ ఆర్డర్లు మరుసటి రోజు నుంచే చెల్లుబాటు కావని చెప్పి తమ కుటుంబాలను రోడ్డు పాలు చేశారని కార్మికులు ఆరోపించారు. ఈ సమస్యపై మంగళవారం వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్ ఛాంబర్ ఎదుట 16మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులు మౌన దీక్ష చేపట్టారు. 16 మందిని ఉద్యోగాల్లోకి తీసుకున్నాక కలెక్టర్ నియామకాలను ఆపి వేయమని చెప్పారంటూ విధుల నుంచి తొలగించడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. తమకు న్యాయం జరిగే వరకూ నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గడల రమేష్ యాదవ్, బాధితులు పాల్గొన్నారు.

విచ్ఛిన్నకర శక్తులను తిప్పికొడతాం

- కార్మికులకు కనీసవేతనం కోసం కొట్లాడుతాం
- అన్నదాతలకు గిట్టుబాటు ధర కల్పించాలి: సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- అఖిల భారత మహాసభల నేపథ్యంలో సీఐటీయూ జెండాఎగురవేత



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశాభివృద్ధికి ఆటంకంగా మారిన విచ్ఛిన్నకరశక్తుల ఎత్తుగడలను తిప్పికొడతామని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాల కోసం కొట్లాడుతామన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయం వద్ద ఆ యూనియన్ అఖిల భారత మహా సభలను పురస్కరించుకుని అరుణపతాకాన్ని ఆయన ఎగుర వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఐటీయూ అఖిల భారత మహాసభలు బెంగుళూరులో ఈ నెల 18 నుంచి 22 వరకు జరుగబోతున్నాయనీ, వాటిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మతోన్మాద శక్తులు, కార్పొరేట్ శక్తులు దేశాన్ని దివాళా తీయిస్తున్నారని విమర్శించారు.

ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, దేశ ఆర్థిక సార్వ భౌమత్వాన్ని కాపాడుకునేందుకు కార్మికులను రాజకీయంగా చైతన్యపరిచి పోరాటాలు చేస్తామన్నారు. దేశంలో శాంతిని నెలకొల్పేం దుకు కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ముందుకు సాగుతామని చెప్పారు. సమాజమార్పు, దోపిడీ అంతానికి సీఐటీయూ ఎల్ల వేళలా కృషి చేస్తుందని తెలిపారు. ఏప్రిల్ ఐదో తేదీన కార్మి కులు-వ్యవసాయ కూలీలు-రైతులు సంయుక్తంగా తల పెట్టిన చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ.రమ, రాష్ట్ర కార్యదర్శి మధు, వర్కింగ్ కమిటీ సభ్యులు ఆర్.కోటంరాజు, కె.సోమన్న, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఎ.సునీత, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఖిల్లా

- 10 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాలు మావే..
- గెలిపించి సోనియాకు కానుకగా ఇస్తాం..
- మత విద్వేషాలు రెచ్చగొట్టే బీజేపీకి ఇక్కడ స్థానం లేదు: కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి



నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం జిల్లా నేటికీ కాంగ్రెస్ ఖిల్లా అని కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి అన్నారు. ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మంగళవారం మాట్లాడారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ మరింత బలపడటం ఖాయమని, ప్రభుత్వ ఏర్పాటు చేస్తుందని దీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో సాక్షాత్తు కేసీఆర్ ఖమ్మం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి దాదాపు రూ.36 కోట్లు ఓట్ల కోసం ఖర్చు పెట్టి ప్రచారాలు చేస్తే ఆ పార్టీకి వచ్చింది ఒక్క సీటేనని గుర్తు చేశారు. ఈ సారి కాంగ్రెస్ కార్యకర్తలు అంతా కసితో ఉన్నారనీ, కలిసికట్టుగా పనిచేయడం ద్వారా జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాలను కాంగ్రెస్ పార్టీకి దక్కేలా కృషిచేసి సోనియా గాంధీకి కానుకగా ఇస్తామని చెప్పారు. ఖమ్మం పరిసరాల్లో కోతుల గుట్ట, కుక్కల గుట్టలు అనేవి ఉండేవని, ఇప్పుడు ఆయా గుట్టల మట్టి లక్షల రూపాయలకు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అమ్ముకోవడం ద్వారా లోయలుగా మారాయని విమర్శించారు. మట్టి అమ్మకం అక్రమాలపై తాను ఫిర్యాదు చేయబోతున్నట్టు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెబుతోందని, చేసిన అభివృద్ధిలో అక్రమాలు డొల్లతనం తప్ప గట్టితనం లేదన్నారు. ఖమ్మం ఆర్టీసీ నూతన బస్టాండ్ 20 కోట్లు ఖర్చుపెట్టి గొప్పగా కట్టినట్టు చెబుతున్నప్పటికీ వర్షం వస్తే వాటర్‌ఫాల్ మాదిరిగా మారిపోతుందని, లోపాలను వీడియో తీసి ప్రజల ముందు ఉంచితే ఆ వీడియో తీసిన వ్యక్తిని జైల్లో వేశారని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు గెలిపించి ప్రజాప్రతినిధులుగా అసెంబ్లీకి పంపిస్తే కొంతమంది సంతలో గొర్రెల్లాగా అమ్ముడుపోయారనీ, అటువంటి వారిపట్ల కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి హిందువుల ఓట్లు పొందాలనీ, చూసే బీజేపీకి ఇక్కడ స్థానం లేదని తెలిపారు. బీజేపీ పాలనలో ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కనీస స్థాయి ఓట్లు కూడా లేని బీజేపీ ఇక్కడేదో చేయబోతున్నామంటే నమ్మవలసిన అవసరం లేదని అన్నారు. తొలుత ఖమ్మం వచ్చిన ఆమె తన క్యాంపు కార్యాయాలన్ని తిరిగి ప్రారంభించారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టీపీసీసీ అధికార ప్రతినిధి ఎడవల్లి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మానుకొండ రాధా కిషోర్, నగర కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

24 గంటల్లో 35 డెలివరీలు..

- జనగామ ఎంసీహెచ్ రాష్ట్రస్థాయి రికార్డు



నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా ఎంసీహెచ్ ఆస్పత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది ఒకే రోజు 35 డెలివరీలు చేసి రాష్ట్రస్థాయిలో రికార్డు నెలకొల్పారు. ఈ సందర్భంగా మంగళవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు డాక్టర్లు, వైద్య సిబ్బందిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ... 24 గంటల్లో 35 డెలివరీలు జరగడం రాష్ట్రంలోనే ప్రథమమన్నారు. మొదటి కాన్పు వారు 9 మందికి నార్మల్ డెలివరీ, ఆరుగురుకి ఆపరేషన్ చేయడం జరిగిందని తెలిపారు. 22 మందికి ఇంతకుముందు ఆపరేషన్ అయిన వారికి ఆపరేషన్ చేశారని తెలిపారు. ఇందులో 20 మంది మగ పిల్లలు, 15 మంది ఆడపిల్లలతోపాటు తల్లులూ ఆరోగ్యంగా ఉన్నట్టు చెప్పారు. కొత్తగా జాయినయిన డాక్టర్ శోభ, డాక్టర్ మనస్విని ఇద్దరు కలిసి ఆస్పత్రిని రాష్ట్రంలో ఉన్నత స్థానంలో నిలిపారని కొనియాడారు. సిస్టర్ మరియమ్మ, సిస్టర్ సంగీత, మేడ్ వైఫరీ సిస్టర్, సపోర్టింగ్ స్టాఫ్ అందరికీ అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయుడిని దూషించిన..
మతోన్మాదులపై చర్యలు తీసుకోవాలి


ఉపాధ్యాయుడితో మాట్లాడుతున్న వీరయ్య

(మొదటిపేజీ తరువాయి)

కక్షపెంచుకొని జనవరి 2న ఈ దుర్మార్గానికి ఒడిగట్టారని ఉపాధ్యాయుడు ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిపారు. కులం పేరుతో దూషించి తీవ్రమైన పరుష పదజాలంతో హేళన చేశారని అన్నారు. ఒక టీచర్ సైన్స్ హేతువాదాన్ని మాత్రమే బోధిస్తాడని, మూఢత్వాలు ఎందుకు బోధిస్తాడని ప్రశ్నించారు? సైన్స్ బోధించడం నేరం కాదన్నారు. ఉపాధ్యాయున్ని అవమానించిన దుండగులను ప్రభుత్వం అరెస్ట్ చేయడంలో జాప్యం చేయడం సరికాదన్నారు.

దౌర్జన్యం చేసిన మతోన్మాద దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు హత్యాయత్నం నమోదు చేయాలని, అలాగే ప్రభుత్వ విధులకు ఆటంకపర్చినందుకు కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జిల్లా పోలీసు కమీషనర్, కలెక్టర్ జోక్యం చేసుకొని తక్షణమే దుండగులను అరెస్ట్ చేయాల న్నారు. ఆయనకు ప్రాణభయం ఉందని, ఆయన కుటుంబానికి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని కోరారు. లేకుంటే కేవీపీఎస్ ఆధ్వర్యంలో అన్ని సామాజిక ప్రజాసంఘాలను కలుపుకొని ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం టీచర్ మల్లిఖార్జున్‌ను పూలదండ, శాలువతో ఘనంగా సన్మానించారు. పరామర్శిన వారిలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్యాల సుమన్, కొండ గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు నల్వాల నర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు డి. శంకర్, భాస్కర్, రైతుసంఘం నాయకులు భాస్కర్, సీఐటీయూ వ్యవసాయ కార్మికసంఘాల జిల్లా అధ్యక్షులు ఎం.గంగాధరప్ప, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌కు సమాజం అండగా నిలవాలి : సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరయ్య

కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్‌ను కొంతమంది ఉద్దేశపూర్వకంగా మతం పేరుతో అవమానపరచడం సహించలేనిదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య అన్నారు. మతోన్మాదుల చేతిలో అవమానాల పాలైన ఉపాధ్యాయుడికి సమాజం అండగా నిలవాలని కోరారు. మంగళవారం ఆయన బోధన్ పట్టణంలోని బాధిత ఉపాధ్యాయ కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. ప్రతి వ్యక్తిలోనూ ఆస్తికత్వం, నాస్తికత్వం ఉంటాయని, ఆస్తికులంతా దేశ పౌరులు, నాస్తికులంతా దేశద్రోహులు అనడం సమంజసం కాదన్నారు. దళితుడైన మల్లికార్జున్ టీచర్‌గా ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యను బోధిస్తున్నాడని అన్నారు. మనిషిని మనిషిగా చూడలేని ఈ వ్యక్తులు ప్రజలకు ఏ విధంగా సేవ చేస్తారని ప్రశ్నించారు. ప్రతి వ్యక్తికి భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, మతాన్ని స్వీకరించే స్వేచ్ఛ భారత రాజ్యాంగం కల్పించిందని అన్నారు. టీచర్‌ను బెదిరించి అవమానపరిచిన వారిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మల్లికార్జున్ కుటుంబానికి సీఐటీయూ తరపున పూర్తి సహకారం ఉంటుందని భరోసాని చ్చారు. ఆయన వెంట కార్యదర్శులు శ్రీకాంత్, రమేష్, జిల్లా సీఐటీయూ కార్యదర్శి నూర్జహాన్, అధ్యక్షులు శంకర్‌గౌడ్, తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి

- అదుపుతప్పి కాల్వలో బోల్తాకొట్టిన కారు
- మరొకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-జగదేవపూర్

కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టి పక్కనే గల కాల్వలో పడటంతో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం మునిగడప గ్రామంలో జరిగింది. సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ కృష్ణమూర్తి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బీబీనగరర్, బొమ్మల రామారానికి చెందిన ఆల్టో కారు ఏపీ 29 బీడీ 4538లో బోల్లు సమ్మయ్య, బొల్లు స్రవంతి, రాజమణి, భవ్యశ్రీ, లోకేష్, వెంకటేష్ వేములవాడ వెళ్లి రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో మునిగడప గ్రామంలో ఎల్లమ్మ గుడివద్ద పెద్ద మూల మలుపులో కొడకండ్ల నుంచి జగదేవపూర్ వైపు వెళ్తున్న కారు అదుపు తప్పి కొండపోచమ్మ కాలువ బ్రిడ్జిని ఢీకొట్టి పక్కనే ఉన్న కాలువలో పడిపోయింది. దాంతో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురిలో బోల్లు సమ్మయ్య(40), బొల్లు స్రవంతి(32), రాజమణి(48), భవ్యశ్రీ(15), లోకేష్(12) అక్కడికక్కడే మృతి చెందారు. గాయాల గురైన వెంకటేష్‌ను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానికుల సహకారంతో పైకి తీశారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణలో వచ్చేది బీజేపీ డబుల్ ఇంజన్ సర్కారే..

- కేంద్ర నిధులు దారి మళిస్తున్నారు
- విలేకరుల సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి బిఎల్ వర్మ

నవతెలంగాణ-ఖమ్మం

వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా బీజేపీ డబుల్ ఇంజన్ సర్కారు తెలంగాణలో వస్తుందని కేంద్ర సహాయ మంత్రి బీఎల్ వర్మ అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు రుణమాఫీ చేయకుండా ఇబ్బంది పెడుతున్న తెలంగాణ ప్రభుత్వం రైతు విరోధి ప్రభుత్వమన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించి కేంద్ర పథకాలను తమ పథకాలుగా చిత్రీకరించి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులను ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్నదని ఆరోపించారు. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడటమే కాకుండా ఎదురు పెట్టుబడులు పెట్టి పనులు చేయించిన సర్పంచులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో బీజేపీలోకి భారీ చేరికలకు సన్నాహాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇక నుంచి బీజేపీ కేంద్ర పార్టీకి తెలంగాణ పేరు ఎత్తగానే ఖమ్మం జిల్లా కనిపిస్తుందని, అటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ చొరవ వల్లనే ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులు వచ్చాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ యోజన పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం చాలాకాలం ఉపయోగించుకోలేదని, దీనివల్ల రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమాను పేదలు కోల్పోయారని ఆరోపించారు. సమావేశంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, సీనియర్ బీజేపీ నాయకులు గంట్యాల విద్యాసాగర్, రాష్ట్ర నాయకులు సన్ని, ఉమారాణి, ఉప్పల శారద, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే నా రాజకీయ గాడ్ ఫాదర్..

నన్ను టార్గెట్ చేసేందుకు నలుగురు సీఎంలతో బహిరంగ సభ

- పోడు భూముల సమస్యను పరిష్కరించలేదు
- ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి



నవతెలంగాణ-మణుగూరు

ఎవరి అండా లేకుండా రాజకీయాల్లో స్వయం శక్తితో ఎదిగాననీ, ప్రజలే తన రాజకీయ గాడ్ ఫాదర్ అని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు మండలం తోగ్గూడెం పంచాయతీ సమ్మక్క సారక్క ఆలయ ప్రాంగణంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య అధ్యక్షతన పినపాక నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. దీనికి పొంగులేటి హాజరై మాట్లాడారు. నాలుగేండ్లలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా మౌనంగా భరించానని తెలిపారు. పదవి లేకున్నా ప్రజల్లో ఉంటూ సాయం చేస్తూనే ఉంటానని స్పష్టంచేశారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో పోటీ చేస్తానని తెలిపారు. సంక్రాంతి పండుగలో వచ్చే గంగిరెద్దును కాదనీ, మౌనం అంగీకారం అనుకుంటే సరికాదనీ, మనసులో ఎన్నో బాధలు, గాయాలు ఉంటాయనీ, ప్రేమా, గౌరవం లేని చోట తాను ఇమడలేనన్నారు. సెక్యూరిటీలను తీసేసినా నొచ్చుకోలేదని, ప్రజలే నాకు సెక్యూరిటీ అని తెలిపారు. కష్టపడి సంపాధించిన ధనాన్ని ఇన్‌కమ్ టాక్స్ కట్టిన తర్వాత మిగిలిన దాన్ని ప్రజలకు పంచుతున్నానన్నారు. రాబోయే కాలంలో ప్రజా తీర్పును గౌరవిస్తానన్నారు. నాలుగేండ్లలో పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేకపోయారని అన్నారు.

ప్రజలను పాలకులు చిత్రహింసలు పెడుతున్నారనీ, తిరిగి వడ్డీతో చెల్లించాల్సి వస్తుందని పరోక్షంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎన్నికల కోసం రాలేదని చెప్పారు. రాష్ట్రంలో ఎన్ని వేల కోట్ల రూపాయల పనులు చేశానో, ఎంత సంపాదించానో త్వరలోనే ప్రజల ముందు ఉంచుతానని తెలిపారు. రాష్ట్రం ఏర్పడకముందే పదిమంది కాంట్రాక్టర్లలో నేనూ ఒక ప్రముఖ కాంట్రాక్టర్ అని, రాజకీయాల్లోకి వచ్చి కాంట్రాక్టర్‌ని కాలేదన్నారు. నన్ను టార్గెట్ చేసేందుకు ఖమ్మంలో నలుగురు ముఖ్యమంత్రితో బహిరంగ సభ పెడుతున్నారని అన్నారు. ఇబ్బందులు పెట్టినా, ఆర్థికంగా నష్టపోయినా ప్రజల వద్దకు జోల పట్టుకొని అడుక్కుంటూ రాజకీయం చేస్తానన్నారు.

నాలుగేండ్ల కాలంలో కేసీఆర్, తనది తండ్రి కొడుకుల బంధంగా భావించాననీ, కానీ అటువైపు నుంచి ఏమీ దక్కకపోవడంతో రాజకీయ నిర్ణయం తీసుకుంటు న్నానని తెలిపారు. పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నియోజక వర్గంలో తన హయాంలోనే అభివృద్ధి జరిగింద న్నారు. రూ.400 కోట్లు నేనే తెచ్చానని, వాటికి శంకుస్థాపన చేస్తూ ప్రస్తుత ఎమ్మెల్యే కాలయాపన చేస్తున్నారని చెప్పారు. భూ కబ్జాలు, భూదందాలు, ఇసుక మాఫియా చేస్తూ కార్ల మీద కార్లు కొంటూ దోచుకుని దాచుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో జాలే ఆదినారాయణ, మువ్వ విజయబాబు, ముత్తినేని సుజాత, కె.వి. రావు, పుచ్చకాయల శంకర్, బల్లెం సురేష్, ఎస్కే బాజీ, నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని 117 పంచాయతీల నుంచి అధిక సంఖ్యలో పొంగులేటి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

టచ్ చేస్తూ.. టార్చర్ చేస్తున్నాడు

- ఉపాధ్యాయుడు వద్దంటూ విద్యార్థినుల కంప్లైంట్
- అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్లను డిస్మిస్ చేయాలి : పీడీఎస్‌యూ



నవతెలంగాణ-నిజామాబాద్

'రాజేందర్ సార్ మమ్మల్ని ఫిజికల్‌గా టార్చర్ చేస్తుండు. ఊరికనే పిలిచి మాట్లాడుదాం అని అనుకుంటూ టచ్ చేస్తుండు. ఉపాధ్యాయుడు రాజేందర్, ఉపాధ్యాయిని కుదైజ మాతో చెడుగా ప్రవర్తిస్తున్నారు. వారిద్దరూ మాకు వద్దు' అంటూ నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు తెలిపారు. ఈ మేరకు వారు అధికారులకు సోమవారం లేఖ రాయగా.. మంగళవారం వెలుగుజూసింది. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు.. విద్యార్థుల పట్ల కీచకంగా ప్రవర్తించడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎంఈవో సోమవారం విచారణ చేపట్టారు. నివేదికను డీఈవో, కలెక్టర్‌కు అందజేసినట్టు సమాచారం. శాఖపరమైన చర్యలు తీసుకోనున్నట్టు ఎంఈవో ఆంధ్రయ్య తెలిపారు.

కాగా విద్యార్థుల పట్ల కీచకంగా వ్యవహరించిన ఉపాధ్యాయులను డిస్మిస్ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు నరేందర్ డిమాండ్ చేశారు. ఈ విషయమై ఏర్గట్ల పాఠశాలలో మంగళవారం పీడీఎస్‌యూ, ప్రగతిశీల మహిళా సంఘం ఆర్మూర్ డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలో జరిగిన ఘటనపై నిజనిర్ధారణ కమిటీ చేపట్టారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.నరేంధర్, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెక్క మాట్లాడుతూ.. ఏర్గట్ల పాఠశాలలో గణితం బోధిస్తున్న రాజేందర్ విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ.. విద్యార్థునులను ఇబ్బందికి గురిచేస్తున్నారని, చిన్న పిల్లలు అని చూడకుండా అసభ్య పదజాలంతో నువ్వు నన్ను మాత్రమే ప్రేమించాలని, ఎక్కడ పడితే అక్కడ చేతులు వేశాడని అన్నారు. రాజేందర్‌కు సహకరించిన ఉపాధ్యాయురాలు కుదైజను ఇద్దరిని డిస్మిస్ చేయాలని అన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన టీచర్లే ఈ విధంగా ప్రవర్తిస్తే వారు ఎవరికి చెప్పుకుంటారని ప్రశ్నించారు. ఈ విషయమై డీఈవో, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సంఘం ఏరియా అధ్యక్షులు పద్మ, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ సునీత, పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, ఏరియా నాయకులు రాము, బాలు తదితరులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛ వల్లనే మానవాళి స్వేచ్ఛకు రక్షణ ఉంటుంది.
- థామస్ జెఫర్సన్

సంపాదకీయం

వైజ్ఞానిక అద్భుతాలు సాకారమయ్యేనా?

'శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచానికే భారత్ దిక్సూచి' అని ఏటేటా భారీగా వెలువడుతున్న పరిశోధనా పత్రాలను ఉటంకిస్తూ ప్రభుత్వ పెద్దలు కొన్నేండ్లుగా ఊదరగొడుతున్నారు. తాజాగా నాగ్‌పూర్ విశ్వవిద్యాలయం వేదికగా జరిగిన 108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌ను ప్రారంభిస్తూ ప్రధాని నరేంద్రమోడీ 'ఆత్మనిర్భర భారత్ ఆవిష్కారానికి

ఆర్‌అండ్‌డీకి ప్రభుత్వ కేటాయింపులు ఇతోధికం కావాలని పార్లమెంటరీ సంఘం ఎప్పుడో సూచించింది. 84వేలకు పైగా అంకుర సంస్థలతో నూతన ఆవిష్కరణలకు ప్రధాన కేంద్రంగా భారత్ అవతరిస్తోందని ప్రధాని సహా వారి నేతలందరూ హెూరెత్తిస్తున్నారు. కానీ, వినూత్న సాంకేతికతలతో ముందడుగు వేస్తున్న స్టార్టప్‌ల సంఖ్య నాలుగు వందలకు మించడం లేదన్నది ప్రభుత్వ వర్గాల అంచనే. పేటెంట్ నమోదు చేసుకోవాలంటే సగటున 42 నెలలు సమయం పడుతోందని 2021-22 ఆర్థిక సర్వే స్పష్టం చేస్తోంది.

శాస్త్రవేత్తలు దోహదపడాలని, జనజీవనంలో మేలిమి మార్పులు తీసుకొచ్చేందుకు తమ మేధాశక్తిని వినియోగించాలి' అని పిలుపిచ్చారు. ప్రధాని ఆశించినట్టు వైజ్ఞానిక అద్భుతాలు సాకారం కావాలంటే పరిశోధనలూ అభివృద్ధి(ఆర్‌అండ్‌డీ)కి విరివిగా నిధులు కేటాయించాలి. రెండున్నర దశాబ్దాల క్రితం ఈ రంగానికి ఇండియా, చైనాల వ్యయం దాదాపు సమంగానే (జీడీపీలో సుమారు 0.6శాతం) ఉండేది. తరువాతి కాలంలో చైనా ఆ మొత్తాన్ని అధికంగా పెంచి... నేడు శాస్త్రసాంకేతిక అగ్రశక్తిగా ఎదిగింది. మనం మాత్రం ఇప్పటికీ జీడీపీలో 0.7శాతం మాత్రమే ఖర్చు పెడుతున్నాం. అంటే బ్రెజిల్, దక్షిణాఫ్రికా వంటి దేశాలకన్నా తక్కువే అని దేశ దుస్థితిని పార్లమెంటరీ సంఘమే నివేదించింది.

కేంద్ర పెద్దలు చెప్పినట్టు శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ దూసుకుపోతుంటే విశ్వ జ్ఞాన సూచీ(జీకేఐ)లో 138 దేశాలకుగాను 75వ స్థానంలో ఎందుకుంది? ఎందుకంటే ఇప్పుడు దేశంలో నాటి చాందస భావాలను, ఆచార సంప్రదాయాలను నేటి విజ్ఞానంలో మిళితం చేయడానికి అధికారంలో ఉన్న సూడోసైన్స్ ప్రచారకులు ప్రయత్నిస్తున్నారు కాబట్టి. పాఠ్య పుస్తకాలు, మీడియా, రచనలు, సినిమాలు, పత్రికల నుపయోగించి చరిత్రను వక్రీకరిస్తున్నారు. గతంలో 'ఇండియన్ సైన్స్ కాంగ్రెస్' సాక్షిగా మోడీ సహా వారి వంది మాగాధులందరూ డార్విన్ సిద్ధాంతంపై, న్యూటన్ సిద్ధాంతంపై చేసిన అనుచిత వ్యాఖ్యలు గుర్తుకురాక మానవు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ- క్లాజ్ హెచ్ ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని, మానవ విలువల్ని, నూతన విషయాలను కనుక్కొనే స్ఫూర్తి, సంస్కరణ శీలతను అభివృద్ధి పరచడం ప్రతి పౌరుని ప్రాథమిక బాధ్యతగా నిర్దేశించబడింది. కానీ రాజ్యాంగబద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులు, శాస్త్రీయ ఆలోచనలతో విజ్ఞానాన్ని అందించాల్సిన ప్రొఫెసర్లే అశాస్త్రీయ భావజాలాన్ని ప్రచారం చేయటం దౌర్భాగ్యం.



ఆర్‌అండ్‌డీకి ప్రభుత్వ కేటాయింపులు ఇతోధికం కావాలని పార్లమెంటరీ సంఘం ఎప్పుడో సూచించింది. 84వేలకు పైగా అంకుర సంస్థలతో నూతన ఆవిష్కరణలకు ప్రధాన కేంద్రంగా భారత్ అవతరిస్తోందని ప్రధాని సహా వారి నేతలందరూ హెూరెత్తిస్తున్నారు. కానీ, వినూత్న సాంకేతికతలతో ముందడుగు వేస్తున్న స్టార్టప్‌ల సంఖ్య నాలుగు వందలకు మించడం లేదన్నది ప్రభుత్వ వర్గాల అంచనే. పేటెంట్ నమోదు చేసుకోవాలంటే సగటున 42 నెలలు సమయం పడుతోందని 2021-22 ఆర్థిక సర్వే స్పష్టం చేస్తోంది. అమెరికా, చైనా, దక్షిణ కొరియాలతో పోలిస్తే ఇది దాదాపు రెండు రెట్లు అధికం. అటువంటి ప్రగతి విఘాతక వ్యవస్థాగత లోపాలను పరిష్కరించకుండా, ఉన్నత విద్యను పరిశ్రమలతో అనుసంధానం చేయకుండా ప్రధాని ఎన్ని పిలుపులిచ్చి ఏం ఉపయోగం?

కేంద్ర ప్రభుత్వ ప్రధాన వైజ్ఞానిక సలహాదారు ఆచార్య అజయ్ కుమార్ సూద్ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో మాట్లాడుతూ, మన శాస్త్రీయ ప్రచురణల నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన ఉదాహరించిన లెక్కల ప్రకారం దక్షిణ కొరియా, జపాన్‌లలో ప్రతి పది లక్షల జనాభాకు వరసగా7498, 5304 మంది చొప్పున పరిశోధకులు ఉన్నారు. అదే భారత్‌లో140 కోట్లకు ఆ సంఖ్య కేవలం 255. మార్కులూ ర్యాంకుల చట్రంలో ఇరుక్కుపోయిన మన విద్యావ్యవస్థ నవతరంలో వైజ్ఞానిక స్పృహ పెంపొందించడం లేదు. పైగా సమాజాన్ని తిరోగమనం వైపు నడిపే నూతన విద్యావిధానాన్నికి తలుపులు తీసి, వైజ్ఞానికంగా దేశం దూసుకుపోతుందంటే ఎలా? మౌలిక పరిశోధనలపై ఆసక్తి కలిగిన యువతకు దాన్నే జీవనోపాధిగా ఎంచుకొనేందుకు అవకాశాలూ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. తత్ఫలితంగా శాస్త్రవేత్తలుగా రాణించగలిగినవారు అనివార్యంగా ఇతర రంగాల వైపు మరలిపోతున్నారని నిటి అయోగ్ గతంలోనే ఆందోళన వ్యక్తంచేసింది. రాశిలోనే కాదు, వాసిలోనూ మన పరిశోధనలు సమాజానికి ఉపయోగపడాలంటే మూస చదువులను సంస్కరించినప్పుడే మన విజ్ఞానశాస్త్ర వెలుగులు దేశ సరిహద్దులు దాటుతాయి.

దేశ సుస్థిరాభివృద్ధికి చోదకశక్తిగా విజ్ఞానశాస్త్రాన్ని గుర్తించి దీర్ఘకాల ప్రణాళికలతో ప్రభుత్వాలు దాన్ని ప్రోత్సహించాలి. విజ్ఞానశాస్త్ర ఫలితాల్ని అనుభవించడమే కాదు, ఆ జ్ఞానానికి బాసటగా నిలబడటం శాస్త్రీయతకు బలం. ఇదే నిజమైన జ్ఞానం. శాస్త్రీయ వివేచన పెంపొందేలా జీవితాన్ని మలుచుకోవాలి. నూతన ఆవిష్కరణలతోనే సమాజం మారుతోంది. అప్పుడే మూఢత్వపు చీకట్లు తొలగి జ్ఞానకాంతులు ప్రసరిస్తాయి. వీన్ బర్గ్ అనే శాస్త్రవేత్త చెప్పినట్టు ప్రస్తుత సమాజంలోని సాంఘిక సమస్యలను ఎదుర్కోవటం విజ్ఞాన శాస్త్రంతోనే సాధ్యం.

బ్రెజిల్ అధికార కేంద్రాలపై బోల్సనారో మద్దతుదార్ల దాడి!



ఎం. కోటేశ్వరరావు

చరిత్ర పునరావృతమైంది, అదీ మరింత ఆందోళన కలిగించే రీతిలో ఆదివారంనాడు బ్రెజిల్లో జరిగింది. అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన డెమోక్రటిక్ పార్టీ నేత జో బైడెన్ ఎన్నికను నిర్ధారిస్తూ ధృవీకరణ పత్రం ఇవ్వరాదంటూ ఓడిన డోనాల్డ్ ట్రంప్ మద్దతుదార్లు 2021 జనవరి 6న దాడికి తెగబడ్డారు. అమెరికా అధికార కేంద్రమైన పార్లమెంటు ఉభయ సభలు, సుప్రీం కోర్టు భవనాలున్న వాషింగ్టన్‌లోని కాపిటల్ హిల్‌పై దాడి చేశారు. రెండు సంవత్సరాల తరువాత 2023 జనవరి 8న లాటిన్ అమెరికాలో పెద్ద దేశమైన బ్రెజిల్ అధ్యక్ష భవనం, పార్లమెంటు, సుప్రీం కోర్టులపై గతేడాది జరిగిన ఎన్నికల్లో ఓడిన జైర్ బోల్సనారో మద్దతుదార్లు దాదాపు మూడు వేల మంది దాడికి తెగబడ్డారు. గెలిచిన లూలా ఎన్నికను నిర్ధారించి, పదవీ స్వీకారం కూడా జరిగిన తరువాత ప్రభుత్వాన్ని రద్దు చేయాలంటూ దాడి చేసి విధ్వంసకాండకు పాల్పడ్డారు. బోల్సనారోకు డోనాల్డ్ ట్రంప్ పెద్ద మద్దతుదారన్నది తెలిసిందే. జనవరి 1న మూడవసారి అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వామపక్ష నేత లూలా డి సిల్వా దాడి జరిగినపుడు అక్కడ లేరు. ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మ అని చెప్పుకొనే అమెరికా ఈ దాడి సూత్రధారైన బోల్సనారోకు ఆశ్రయం కల్పించింది. ఖండిస్తూ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దాడి జరిగిన వెంటనే పొత్తి కడుపులో నొప్పి అంటూ బోల్సనారో ఆసుపత్రిలో చేరాడు.

పచ్చి మితవాది, నియంతలకు జేజేలు పలికిన బ్రెజిల్

రానున్న రోజుల్లో బ్రెజిల్‌లో ఏం జరగనుందన్నది మరింత ప్రశ్నార్థకంగా మారింది. అమెరికా, బ్రెజిల్ పరిణామాల్లో ఓడిన శక్తులు దాడులకు తెగబడటాన్ని చూసి ప్రపంచంలోని మిగతా దేశాల్లో కూడా అదే బాటలో నడిస్తే ప్రజాస్వామ్య భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్న! బోల్సనారో మద్దతుదార్ల దుండగాలను ఖండిస్తూ లక్షలాది మంది లూలా మద్దతుదార్లు వీధుల్లోకి వచ్చారు. ప్రజా ప్రతిఘటన తప్ప మితవాద శక్తులను అడ్డుకొనేందుకు మార్గం లేదు?

మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సనారో అక్టోబరు 30న జరిగిన తుది విడత పోరులో లూలా చేతిలో స్వల్ప తేడాతో ఓడారు. గెలిచిన వామపక్ష లూలాకు 50.9శాతం రాగా బోల్సనారోకు 49.1శాతం వచ్చాయి. అమెరికాలో ట్రంప్ మాదిరి ఒక వేళ తాను గనుక ఓడితే ఎన్నికను గుర్తించనని ముందే చెప్పిన అతగాడు ఎన్నికలు సక్రమంగా జరిగి ఉంటే తనకు 60లక్షల ఓట్లు అదనంగా వచ్చేవని, ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో అక్రమాలు జరిగినట్లు ఆరోపించాడు. లూలా ఎన్నికను గుర్తించినట్లు గానీ తాను ఓడినట్లు గానీ ప్రకటించేందుకు ముందుకు రాలేదు. తానే అధికారంలో ఉన్నప్పటికీ ఎన్నికలు సక్రమంగా జరగవని, ఫలితాలను తాను అంగీకరించనని, ఇద్దరు సుప్రీం కోర్టు న్యాయమూర్తులు తనకు వ్యతిరేకంగా పని చేస్తున్నారంటూ ఎన్నికలకు ముందే ధ్వజమెత్తాడు. డిసెంబరు 30 అర్ధరాత్రి తన నమ్మిన బంట్లను తీసుకొని ఒక విమానంలో అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రానికి వెళ్లి అప్పటి నుంచి అక్కడే ఉన్నాడు.

సాంప్రదాయకంగా జరిగే అధికార మార్పిడి కార్యక్రమాన్ని బహిష్కరించటం కూడా లూలా ఎన్నికను తాను గుర్తించటం లేదని మద్దతుదారులకు ఇచ్చిన సందేశంలో భాగమే. బ్రెజిల్లో తాజాగా జరిగిన పరిణామాల తీవ్రతను అర్థం చేసుకోవాలంటే బోల్సనారో 2018 ఎన్నికల్లో గెలిచిన నాటి నుంచి జరిగిన కొన్ని ఉదంతాలను నెమరు వేసుకోవాల్సి ఉంది.

2019జనవరిలో అధికారానికి రాగానే గత మిలిటరీ నియంతలను పొగడటం, మహిళలు, ట్రాన్స్ జెండర్లు మొదలైనవారిపై నోరుపారవేసు కున్నాడు. గత ఎన్నికల్లోనే అక్రమాలు జరిగినట్లు, వచ్చే ఎన్నికల్లో తాను ఓడితే ఫలితాలను అంగీకరించేది లేదంటూ బోల్సనారో చేసిన బెదిరింపుల తరువాత మిలిటరీ అప్రమత్తమైందని, 2021జనవరి 6న అమెరికా పార్లమెంటుపై మాదిరి దాడి జరిగితే నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించిందని, వివిధ కార్యక్రమాలతో రూపొందించిన కాలెండర్‌ను ఎన్నికలకు ముందే పూర్తి చేయాలని విభాగాలను కోరినట్లు, ఒక వేళ



అమెరికా మాదిరి పరిణామాలు సంభవిస్తే ఎదుర్కొనేందుకు మొత్తం మిలిటరీని సిద్ధం చేస్తున్నట్లు అధికారులు ఇష్టాగోష్టిగా విలేకర్లతో మాట్లాడినపుడు చెప్పారు.

రాజ్యాంగం ప్రకారం తేదీలు ముందే నిర్ణయం జరిగినప్పటికీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాక ముందే ఫలితాలను తాను అంగీకరించేది లేదని బోల్సనారో చెప్పటం ఫాసిస్టు ధోరణి తప్ప మరొకటి కాదు. బాలట్ పత్రాలు లేకపోతే అమెరికా మాదిరి ఎన్నికల అక్రమాలు జరుగుతాయని బోల్సనారో అన్నాడు. గతంలో తాను అధికారానికి వచ్చినప్పటి నుంచి దాన్ని సుస్థిరం చేసుకోవటం మీదనే బోల్సనారో కేంద్రీకరించాడు. కరోనాకు జనాన్ని వదలివేశాడు. బాలట్ పత్రాలను ముద్రించాలన్న తన ప్రతిపాదనకు పార్లమెంటు ఆమోదం తెలపనట్లయితే ఎన్నికలను అడ్డుకుంటానని బోల్సనారో బెదిరించాడు. దీనికి మిలిటరీ మద్దతు తెలిపింది, పార్లమెంటులో చర్చ సమయంలో రాజధానిలో టాంకులతో ప్రదర్శన జరపాలన్న అతగాడి కోరికను కూడా మన్నించి మిలిటరీ ఆపని చేసింది. అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీ లేకుండానే బాలట్ పత్రాల ముద్రణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఇతనికి మీడియా పూర్తిగా మద్దతు ఇచ్చింది. పార్లమెంటు తీర్మానం చేసినా చివరకు ఎన్నికలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లతోనే జరిపారు.

2022 ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడినప్పటి నుంచి బోల్సనారో మద్దతుదారులు రాజధానిలో కీలక కేంద్రాలు, మిలిటరీ కేంద్రాల సమీపంలో తిష్టవేశారు. లూలా ఎన్నికను అంగీకరించరాదని, మిలిటరీ జోక్యం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో శాంతి భద్రతల సమస్యల సృష్టికి తీవ్రంగా ప్రయత్నించారు. బోల్సనారో వీటిని ఒక్కసారి కూడా తప్పు పట్టలేదు. మౌనంగా ఉంటూ ప్రోత్సహించాడు. బోల్సనారో దేశం విడిచి వెళ్లిన తరువాత రాజధానిలోని కొన్ని కేంద్రాల్లో తిష్టవేసిన మద్దతుదార్లు వెనక్కు వెళ్లినట్లు కనిపించినా తిరిగి సమీకృతం కావటానికే అని ఇప్పుడు స్పష్టమైంది. మరి కొందరు అక్కడే ఉన్నారు. ఆదివారంనాడు దాడికి తెగబడిన వారు తమది దండయాత్ర కాదని, పార్లమెంటును ఆక్రమించిన చారిత్రాత్మక ఉదంతమని చెప్పుకున్నారు.

తనకు మద్దతు ఇచ్చేదిగా మిలిటరీని మార్చుకోవాలని చూసిన బోల్సనారోకు ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా మద్దతుతో 1964 నుంచి 1985వరకు 21ఏండ్ల పాటు అక్కడ మిలిటరీ పాలన సాగింది. దాని బాధితులు, వ్యతిరేకంగా పోరాడిన వారు ఇంకా ఎందరో ఉన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మరోసారి ఉక్కుపాదాల కింద నలిగేందుకు సిద్ధంగా లేరు. అందుకే లూలాను సైద్ధాంతికంగా ఆమోదించని వారు కూడా బోల్సనారోను ఓడించేందుకు ఓటు వేశారు. రెండవది లాటిన్ అమెరికాలో మిలిటరీ నియంతలను రుద్దిన అమెరికాకు తీవ్రమైన ఎదురుదెబ్బలే తప్ప తన పెత్తనాన్ని సుస్థిరం చేసుకోలేపోయింది. అనేక దేశాల్లో సామాజిక, మిలిటరీ వ్యతిరేక, వామపక్ష ఉద్యమాలు పెరగటానికి దాని పోకడలు దోహదం చేశాయి. దానిలో భాగంగానె బ్రెజిల్‌లో లూలా నేతగా ఉన్న వర్కర్స్ పార్టీ ఉనికిలోకి వచ్చింది. అందువలన పెరుగుతున్న వామపక్ష శక్తులను అడ్డుకొనేందుకు మరోసారి మిలిటరీ మార్గాన్ని అనుసరించేందుకు అమెరికా సిద్ధంగా లేక పోవటం, బోల్సనారోకు మద్దతు ఇచ్చేందుకు మిలిటరీ అధికారులు సిద్ధంగాకపోవటం వంటి అనేక పరిణామాలు ఉన్నాయి.

అయినప్పటికీ మిలిటరీ, పోలీసు యంత్రాంగంలో ఉన్న మితవాద శక్తుల మద్దతు కారణంగానే తాజా దాడి జరిగిందని చెప్పవచ్చు. అధ్యక్ష భవనం, పార్లమెంటు, సుప్రీం కోర్టు మీద దాడికి వచ్చిన వారు ఎనిమిది కిలోమీటర్ల దూరం ప్రయాణించి వచ్చే వరకు నిఘా, భద్రతా దళాలు ఏమి చేసినట్లు అన్నది ప్రశ్న. విధుల్లో ఉన్నవారి నుంచి ఆ భవనాల్లో ప్రవేశించిన దుండగులకు ఎలాంటి ప్రతిఘటన లేకపోగా అనుమతించినట్లు కొన్ని వార్తలు వచ్చాయి. దుండగులు మిలిటరీ ప్రధాన కేంద్రం వెలుపలి నుంచే ప్రదర్శనగా వచ్చారని, అప్పుడు ఒక హెలికాప్టర్ ఎగిరిన శబ్దం వినిపించినట్లు, అనేక మంది పోలీసులు ప్రతి చోటా ఉన్నారని, అనేక రోడ్లను మూసివేశారని, తాము లూలాను వదిలించుకొనేందుకే వెళుతున్నట్లు, తమకు బోల్సనారో మద్దతు ఉందని దాడికి వెళ్లిన వారిలోని ఒక మహిళ చెప్పినట్లు లండన్ నుంచి వెలువడే గార్డియన్ విలేకరి కథనం.

అంటే పోలీసులు దుండగుల వెనుక నడిచారు తప్ప అడ్డుకొనేందుకు చూడలేదన్నది స్పష్టం. దీని గురించి అధ్యక్షుడు లూలా మాట్లాడుతూ దుండగులను నిరోధించేందుకు భద్రతా దళాలు చేసిందేమీ లేదని, అనుమతించారని అన్నాడు. బోల్సనారోకు మిలిటరీ పోలీసుల మద్దతు గురించి 2021 ఆగస్టులో జరిగిన ఒక సమావేశంలో 25 రాష్ట్రాల గవర్నర్లు ఆందోళన వెల్లడించినట్లు వెల్లడైంది. గతేడాది రెండవ విడత ఎన్నికల్లో ఓటు వేసేందుకు 550 బస్సుల్లో వస్తున్న లూలా మద్దతుదార్లను మిలిటరీ బలగాలు రోడ్లపై అడ్డుకున్నట్లు వార్తలొచ్చాయి. 2020లో సుప్రీం కోర్టుకు వ్యతిరేకంగా తన మద్దతుదార్లతో నిర్వహించిన ప్రదర్శనలో మిలిటరీ గుర్రమెక్కి బోల్సనారో పాల్గొన్నాడు. తనకు మద్దతుగా మిలిటరీ నిలవాలని, తుపాకులు కొని సిద్ధంగా ఉంచుకోవాలని మద్దతుదార్లను కోరాడు, ఆయుధాలు ఉన్నవారెవరినీ బానిసలుగా చేసుకోలేరని, అవసరమైతే మనం యుద్ధానికి వెళ్లాలని అన్నాడు. ఎన్నికల ఫలితాల తరువాత అలాంటి పరిణామాలు జరగలేదు గానీ మద్దతుదార్లలో ఎక్కించిన ఉన్మాదం తాజా పరిణామాలకు పురికొల్పిందన్నది స్పష్టం. అందుకే దాడి జరిగిన ఆరుగంటల తరువాత బోల్సనారో ఒక ప్రకటన చేస్తూ ప్రభుత్వ భవనాలపై దాడి, విధ్వంసం సరైంది కాదన్నాడు తప్ప ఖండన మాట లేదు.

అందువలన బోల్సనారో బహిరంగంగా పిలుపు ఇచ్చినా ఇవ్వకున్నా పరోక్షంగా అతనే బాధ్యుడు. తన తండ్రి తదుపరి కార్యాచరణ గురించి మార్గదర్శనం చేయాలంటూ నవంబరు నెలలో బోల్సనారో కుమారుడు, బ్రెజిల్ ఎంపీగా ఎడ్వర్డ్ బోల్సనారో ఫ్లోరిడాలో డోనాల్డ్ ట్రంప్‌ను కలుసుకొని చర్చించాడు. తరువాత ఇప్పుడు దాడి జరిగింది. ఈ కారణంగానే అమెరికాలోని డెమోక్రటిక్ పార్టీకి చెందిన కొందరు పురోగామి ఎంపీలు బోల్సనారో పాస్‌పోర్టును రద్దు చేసి వెనక్కు పంపాలని, ఆశ్రయం ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. ట్రంపు మీద అతగాడి మద్దతుదార్ల మీద కాపిటల్ హిల్ దాడి గురించి విచారణ జరుపుతున్న జో బైడెన్ సర్కార్ అలాంటి దుండగానికి పురికొల్పిన బోల్సనారోకు మద్దతు ఇస్తుందా, వెంటనే బ్రెజిల్ వెళ్లాలని ఆదేశిస్తుందా? అధికార భవనాలపై దాడులను ఖండించి, బ్రెజిల్ ప్రజాస్వామిక వ్యవస్థలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, పౌరుల వాంఛలను తక్కువగా చూడరాదని, లూలాతో కలసి పని చేసేందుకే ముందుకు పోతానని పేర్కొన్న జో బైడెన్ ప్రకటనలో ఎక్కడా బోల్సనారో తమ దేశంలో ఉన్నా డన్న ప్రస్తావన లేదు. రానున్న రోజుల్లో బ్రెజిల్‌లో ఏం జరగనుందన్నది మరింత ప్రశ్నార్థకంగా మారింది. అమెరికా, బ్రెజిల్ పరిణామాల్లో ఓడిన శక్తులు దాడులకు తెగబడటాన్ని చూసి ప్రపంచంలోని మిగతా దేశాల్లో కూడా అదే బాటలో నడిస్తే ప్రజాస్వామ్య భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్న! బోల్సనారో మద్దతుదార్ల దుండగాలను ఖండిస్తూ లక్షలాది మంది లూలా మద్దతుదార్లు వీధుల్లోకి వచ్చారు. ప్రజా ప్రతిఘటన తప్ప మితవాద శక్తులను అడ్డుకొనేందుకు మార్గం లేదు?

సెల్:8331013288



ఈ భౌతికదాడులు దేనికి సంకేతం?

2022 డిసెంబర్ 19 వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గిలో ఒక సభ. నాస్తికవాద నాయకుడు బైరి నరేష్ అయ్యప్పస్వామి పుట్టుకపై అనుచిత వ్యాఖ్యలు చేశాడని మతోన్మాద శక్తుల భౌతికదాడి. 31న ఆసభ నిర్వాహకుడు గుండమల్ల బాలరాజుపై అయ్యప్పస్వామి ముసుగులోఉన్న ఆరెస్సెస్, బీజేపీ శ్రేణుల దాష్టీకం. ఈ భౌతికదాడులు దేనికి సంకేతం? కేవలం బెదిరించడానికో, భయపెట్టించేందుకో అనుకుంటే పొరపాటే. భవిష్యత్తులో తమకు ఎవరూ అడ్డం రాకూడదనే సమయం దొరకగానే దాడులకు తెగబడటం మతోన్మాదుల నైజం. బైరి నరేష్ వ్యాఖ్యలతో అయ్యప్పల మనోభావాలు దెబ్బతిన్నాయని, హిందూ మతం జోలికి వచ్చినా, హిందూ దేవుళ్లను కించపరుస్తూ మాట్లాడిన 'తలలు నరుకుతాం..ముక్కలు ముక్కలుగా నరికి పోగులు పెడతాం' అంటూ దూర్భష లాడటం, ఇష్టారీతినా తిట్టడం చూస్తుంటే రాష్ట్రంలో ఓ భయానక వాతావరణాన్ని సృష్టించడం స్పష్టంగా కనిపిస్తోంది.

వాగ్గేయకారుడు రేంజర్ల రాజేష్ సరస్వతీ దేవిని కించపరిచాడని ఆయన ఇంటిపై దాడి చేశారు. ఆయన లేని సందర్భంలో అతని తల్లి, భార్య, చిన్నపిల్లలు అని చూడకుండా వారిపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. మళ్లీ వారే బాసర బంద్‌కు పిలుపునిచ్చారు. బైరి నరేష్‌పై భౌతిక దాడి తప్పు అని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెట్టినందుకు మహబూబాబాద్‌లో ఎస్ఎఫ్ఐ నాయకుడు, గిరిజన విద్యార్థి గుగులోత్ సూర్యప్రకాష్‌పై ఆరెస్సెస్, భజరంగ్ దళ్ కార్యకర్తలు అతని చొక్కా చింపి భౌతిక దాడి చేశారు. దీన్ని బట్టి చూస్తే రాష్ట్రంలో భావ ప్రకటన స్వేచ్ఛ ఉందా? మాట్లాడేవారందరిపై ఇలా దాడులు చేయడం ఎంతవరకు సమంజసం? నిజామాబాద్ జిల్లాలోనూ ఇలాంటి ఘటనే జరిగింది. కోటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల దళిత ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌ను కులంపేరుతో దూషించారు. బడి నుంచి గుడికి బలవంతంగా లాక్కెళ్లి బొట్టు పెట్టి జైశ్రీరాం అనిపించారు. ఆయన చేసిన తప్పేంటి? పాఠశాలలో శాస్త్రీయతను బోధించాడు. దీన్ని ఆసరాగా చేసుకుని మల్లిఖార్జున్‌కు చావు భయం చూపించారు. బడినుంచి గుడికి తీసుకెళ్లి బొట్టు పెట్టి జైశ్రీరాం అనిపించారు. ఇదంతా పోలీసుల సమక్షంలోనే జరగడం ఆశ్చర్యకరం. దీనికన్నా ముందే అదే ఉపాధ్యాయుని వద్దకు గతేడాది సెప్టెంబర్‌లో వినాయక చందా కోసం కొంతమంది వెళ్లారు. ఆయన 'నేను నాస్తికుడిని ఆకలితో ఉన్నవాడికి నా తోచిన మేరకు అన్నం పెడుతాను' అని జవాబిచ్చాడు. అప్పటినుంచి కక్ష గట్టిన ఆరెస్సెస్, బీజేపీ శ్రేణులు విద్యార్థులకు నాస్తికవాదం బోధిస్తున్నాడనే నెపంతో బెదిరించి దాడి చేశారు.

మన దేశంలో ప్రశ్నించడం నేరం కాకూడదు, ప్రశ్నకు శాస్త్రీయ సమాధానం వెతకాలి. కానీ ప్రశ్ననే నియంత్రించ కూడదు. విశ్వాసాలు, నమ్మకాలు ఉండడం కూడా ఒక ప్రజాస్వామిక హక్కు. దేవుడున్నాడు అనే వారికి ఎంత హక్కు వుందో, లేడని చెప్పే హక్కు కూడా భారత రాజ్యాంగం కల్పించింది. బైరి నరేష్ మాటల్లో వ్యంగ్యం, బూతు ఉంటే కచ్చితంగా తప్పు పట్టాల్సిందే. తమ మనోభావాలు దెబ్బతిన్నాయని దాడి చేయడం మాత్రం హేయనీయం.

గోషమహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆవు మాంసం తినే లం....కొడుకులు అని అభ్యంతరకర భాషలో వ్యాఖ్యానించారు అప్పుడు కోట్లాది మంది ఆవుమాంసం తినే వారి మనోభావాలు దెబ్బతిన్నాయి. అప్పుడు ఆయనపై ఎవ్వరు భౌతిక దాడికి పాల్పడలేదు. చట్టబద్ధంగా పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఆధ్యాత్మిక గురువు చినజీయర్ స్వామీ అస్సలు సమ్మక్క సారలమ్మలు దేవతలు కాదు, వాళ్ళు ఏమైనా బ్రహ్మలోకం నుండి ఊడిపడ్డారా? వాళ్ళు ఒక గ్రామ దేవతలు అంటూ కించపరుస్తూ వ్యాఖ్యానించారు. లక్షలాది మంది ఆదివాసుల ఆరాధ్యదైవం సమ్మక్క సారలమ్మ.. ఆదివాసుల మనోభావాలు దెబ్బతిన్నాయి. కాబట్టి ఆదివాసుల చినజీయర్‌పై భౌతిక దాడి చేశారా? మహిళలు బట్టలు వేసుకోకున్నా అందంగా కనిపిస్తారు అని దేశంలోని 70కోట్ల మంది మహిళలను కించపరుస్తూ మాట్లాడిన రాందేవ్ బాబాను ఏ మహిళలు కొట్టారు?

రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తేవడానికి ఆరెస్సెస్ పథకం ప్రకారం పని చేస్తోంది. దేశంలో మొత్తంలో సరిహద్దు వివాదాలు విద్వేషాలు రెచ్చగొడుతోంది రాష్ట్రంలో కులం, మతం, దైవం వంటి వాటి చుట్టూ తిప్పి ఎనిమి దేండ్ల బీజేపీ పాలనలోని వైఫల్యాలను కప్పిపుచ్చడానికి మనోభావాల మాటున మతోన్మాదాన్ని ఉసిగొల్పుతోంది. మన రాష్ట్రంలోనూ దళితులపై దాడులకు పాల్పడింది ఆరెస్సెస్, బీజేపీ శ్రేణులే. రామోజీ పేట, చిన్న కందుకూరు, చండూరు వంటి గ్రామాల్లో దళితవాడలపై దాడులకు పాల్పడ్డారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కేంద్రంలోని తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఇదిగో అని ఏనాడు చెప్పలేదు. భాగ్యలక్ష్మి టెంపుల్ వద్దకు వెళ్లి రాష్ట్రంలోని 'అన్ని మసీదులను తవ్వుదాం.. శవాలు ఎల్లె మీకిస్తాం. శివాలు వస్తే మాకివ్వండి' అని ఎంతటి విద్వేషాపూరిత వ్యాఖ్యలు చేశాడో తెలంగాణ సమాజం గమనించింది. అంటే ఇక్కడ ఉద్దేశపూర్వకంగా దాడులు జరుగుతన్నాయనే విషయం అర్థం చేసుకోవాలి. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ సమాజం చాలా సంయమనం పాటించాలి.

ఎవరు విద్వేషాలు రెచ్చగొడుతున్నారు? ఎందుకు రెచ్చగొడుతున్నారు? తెలంగాణ సమాజం సరైన దిశలో ఆలోచించాలి. తగు జాగ్రత్తల తీసుకోవాలి. రాష్ట్రాన్ని ప్రశాంత వాతావరణంలో ఉంచడానికి ప్రభుత్వంతో పాటు పౌర సమాజం కూడా కృషి చేయాలి. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని భౌతిక దాడులకు పాల్పడుతున్న ఎంతటివారినైన కఠినంగా శిక్షించాలి. ఒక భావం వ్యక్తపరిచినప్పుడు ప్రతి భావంతో ప్రతిస్పందించాలి కానీ భౌతిక దాడి సమాధానం కాకూడదు. భావసంఘర్షణను సంపూర్ణంగా స్వాగతించాలి. కానీ ప్రజలను రెచ్చగొట్టే వాళ్ళ ఉచ్చులో పడకుండా ఉండాలి. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలి ప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేయాలి. దీనికి ప్రజలతో పాటు విద్యావంతులు, మేధావులు సహకరించాలి. •



టి. స్కైలాబ్ బాబు
9177549656

ప్రభుత్వ బ్యాంకులను ప్రయివేటీకరణకు సిద్ధం చేసిన బీజేపీ

ప్రభుత్వ రంగ సంస్థల విధానాన్ని ప్రకటిస్తామని 2020-2021 బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఆ తరువాత కొద్ది కాలానికే సదరు విధానం వచ్చేసింది. వ్యూహాత్మక రంగాలలో మినహా మిగతా రంగాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిగా ప్రయివేటీ కరించడం ఆ విధానం లక్ష్యం. అందులో కూడా ఒక్కో రంగంలో కేవలం నాలుగు సంస్థలు మాత్రమే ప్రభుత్వ ఆధీనంలో వుంటాయి. కానీ వాటిలో ప్రభుత్వ వాటా 26శాతానికి పరిమితం చేయబడుతుంది. మెజారిటీ వాటాలు ప్రయివేటు రంగానికి అమ్మి వేయబడతాయి.

బ్యాంకింగ్ రంగం వ్యూహాత్మక రంగం. నాలుగు బ్యాంకులు మాత్రమే ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయి. అదీ కేవలం 26శాతం మైనారిటీ వాటాలతో. మిగతావన్నీ పూర్తి ప్రయివేటీకరణకు గురవుతాయి. పల్లెటూళ్ళలో గేదెలను అమ్మబోయే ముందు వాటిని గట్టిగా మేపుతారు. రోజూ కడుగుతూ నున్నగా తయారుచేస్తారు. ప్రయివేటు కార్పొరేట్ కంపెనీలు ఎగ్గొట్టిన పారు బకాయిలు బాగా తగ్గిపోయాయి. ప్రభుత్వ బ్యాంకులకు వుండీ వుండీ లాభాల వరద వచ్చి పడింది. నష్టాలు ఎగిరిపోయాయి. అందరికీ అనుమానాలు వచ్చాయి. ఇదెలా సాధ్యమైందని మెదళ్ళు తొలిచివేయ బడుతున్నాయి. మోడీ మంత్రాంగం తెలిసిన వారికి అంత ఆశ్చర్యం కలగదు. మనది ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలకు చెందిన ప్రభుత్వం నడుస్తుంది. మరలా ఎన్నికలు వచ్చేంతవరకు ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నించకూడదు. ఎవరైనా ఈ ప్రభుత్వంతో తేల్చుకోదల్చుకుంటే ఎన్నికలలో తప్ప మరెక్కడా మాట్లాడకూడదని పాలకులు నూరిపోస్తున్నారు.

నిబంధనల ప్రకారం వసూలు కాని బాకీల మేరకు బ్యాంకులు తమ నిర్వహణ లాభాలను బదిలీ చేయాలి. 2021 డిసెంబర్ 31 నాటికి 43 బడా కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వ బ్యాంకులకు రూ.5,44,000 కోట్లు బకాయి పడ్డాయి. రాని బాకీలలో బడా రుణ గ్రహీతల వాటా 2020-21 లో 66.4 శాతం. ఈ బాకీల మేరకు నిర్వహణ లాభాలను భవిష్యత్ అవసరాల ఖాతాకు బదిలీ చేయాలి (దీనినే ప్రోవిజనింగ్ అంటారు). అటువంటి బాకీలను కనుక 4 సంవత్సరాలలో తిరిగి రాబట్టుకోలేకపోతే వాటిని రద్దుచేస్తారు.

2016-2017 నుంచి 2021-22 వరకు 6ఏండ్ల కాలంలో ప్రభుత్వ బ్యాంకులు రూ.8,16,421 కోట్ల పారు బకాయిలను రద్దుచేశాయి. బ్యాంకులు తమ ఖాతాలలో ఈ మేరకు భవిష్యత్ అవసరాల ఖాతాకు ఖర్చు రాసుకొని వాటిని బడా కార్పొరేట్ కంపెనీల పారుబకాయిలకు జమచేస్తాయి. 2017-18, 2018-2019 రెండు ఆర్థిక సంవత్సరాల కాలంలో తమ నిర్వహణా లాభాలనే కాకుండా, పెట్టుబడుల నుండి కూడా రూ.లక్ష కోట్లను భవిష్యత్ అవసరాల ఖాతా (ప్రోవిజనింగ్)కు బదిలీ చేశాయి. అంటే మరో కోణంలో చూస్తే బ్యాంకులు రెండు సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయల నికర నష్టాలను చవిచూశాయి. ఆ తరువాత మూడు సంవత్సరాలలో 2019-2020 నుండి 2021-2022 వరకు బ్యాంకులకు రూ.1,24,373 కోట్ల నికర లాభాలు వచ్చిపడ్డాయి. ఇదెలా సాధ్యమైంది? రాని బాకీలు రద్దు చేయబడుతున్నాయి. కాబట్టి నిర్వహణా లాభాలను భవిష్యత్ అవసరాలకు బదిలీ చేయటం బాగా తగ్గింది. నికర లాభాలు బాగా పెరుగుతున్నాయి.

కథ ఇంతటితో ముగిసిపోదు. అంతర్జాతీయ నిబంధనల ప్రకారం రిస్కుతో కూడుకున్న రుణాలలో 12శాతం మేరకు బ్యాంకులు తమ పెట్టుబడులను పెంచుకోవాలి. ఈ బడా కార్పొరేట్ కంపెనీలు ఎగ్గొట్టిన పారు బకాయిల స్థానంలో నిర్వహణా లాభాలను బదిలీ చేయటం వలన, వాటిని రద్దు చేయడం వలన ప్రభుత్వ బ్యాంకులు నష్టాలను చవిచూశాయి. వాటి పెట్టుబడులు కరిగిపోతున్నాయి. నిబంధనల మేర పెట్టుబడులను పెంచుకోవాలి. ప్రభుత్వ బ్యాంకుల ఖాతాల దుమ్ము దులిపి శుభ్రం చేయటానికి మోడీ ప్రభుత్వం రెండు మార్గాలను అనుసరించింది. ప్రభుత్వ బ్యాంకు లను బలోపేతం చేయకపోతే ఎవరూ కొనరు. మొదటి పద్ధతి బ్యాంకుల విలీనం. ఒకప్పుడు 27 ఉండే ప్రభుత్వరంగ బ్యాంకులు ఇప్పుడు 12కు తగ్గాయి. ఒక గట్టి బ్యాంకుతో రెండో, మూడో ఓడు బ్యాంకులను విలీనం చేసింది. బ్యాంక్ ఆఫ్ బరోడాలో విజయా బ్యాంక్, దేనా బ్యాంకులను కలిపిన తరువాత రూ.8,339 కోట్లు ఉన్న నష్టం, రెండు సంవత్సరాలు తిరిగే సరికి రూ.828 కోట్ల లాభాలలోకి వచ్చింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో ఓరియెంటల్ బ్యాంకు, యునైటెడ్ బ్యాంకులు విలీనం చేసిన తరువాత ఒక్క సంవత్సరంలోనే రూ.8310కోట్ల నికర నష్టం



రూ.2026 కోట్ల నికర లాభంగా మారింది. విలీనాల వలన బ్యాంకుల సంఖ్య, శాఖల సంఖ్య తగ్గుతోంది. ప్రజల సేవలు తగ్గుతాయి.

రెండో పద్ధతి ప్రకారం ప్రభుత్వ రంగ బ్యాంకుల పెట్టుబడుల శాతాన్ని తగినంతగా పెంచడానికి, నష్టాలను పూడ్చడానికి 2010-2011 నుండి 2017-18 ఆర్థిక సంవత్సరం వరకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ నుండి రూ.1,12,000 కోట్లను బదిలీ చేసింది. ఆ తరువాత బడ్జెట్ నుండి బదిలీ చేయటం ఆపేసి, ప్రభుత్వ బ్యాంకులకు అవసరమైన పెట్టుబడులను సమకూర్చడానికి బాండ్లు జారీ చేయడం మొదలుపెట్టింది. ఏప్రిల్ 2022 వరకు రూ.2,79,000 కోట్ల బాండ్లను జారీచేసింది. అంటే ఆ మేర పెట్టుబడులను సమకూర్చింది.

కేంద్ర ప్రభుత్వం బాండ్లు (అప్పుపత్రాలు) జారీ చేస్తుంది. ప్రభుత్వ బ్యాంకులు తమ వద్ద ఉన్న ప్రజల డిపాజిట్లతో వాటిని కొంటాయి. ఆ బాండ్లు బ్యాంకు పెట్టుబడులుగా మారతాయి. పరోక్షంగా చూస్తే ప్రజల డిపాజిట్లు బ్యాంకు పెట్టుబడులుగా మారతాయి. ఆ బాండ్ల మీద బ్యాంకులకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుంది. ఏప్రిల్ 2022 వరకు ప్రభుత్వం బాండ్ల రూపంలో బ్యాంకుల నుండి తీసుకున్న అప్పు రూ.2,79,000 కోట్లను 2028 నుండి 2031 మధ్య కాలంలో చెల్లించాలి. ఏ సంవత్సరంలో ఎంత అప్పు తిరిగి చెల్లించాల్సి ఉంటుందో, ఆ అప్పు ఆ సంవత్సరపు బడ్జెట్ నుండి చెల్లించాలి.

2015-2016 నుండి 2021-2022 వరకు ఏడు సంవత్సరాల కాలంలో కేంద్ర బడ్జెట్ నుండి బ్యాంకులకు పెట్టిన పెట్టుబడులు ప్రజల డబ్బులే. బ్యాంకుల నుండి తీసుకున్న అప్పు తిరిగి చెల్లించేది ప్రజల డబ్బులే. ఈ కాలంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల నిర్వహణా లాభాలు రూ.14,91,177 కోట్లు...కార్పొరేట్ కంపెనీలు కట్టాల్సిన పారు బకాయిల స్థానంలోకి తరలించబడ్డాయి. కేంద్ర బడ్జెట్ నుండి ప్రభుత్వం బ్యాంకులకు ఇచ్చింది రూ.3,91,000 కోట్లు. మొత్తంగా ప్రజల డబ్బులతో కార్పొరేట్లు లాభపడింది రుణాల రద్దు రూపంలో రూ.8,16,421 కోట్లు. పైగా కార్పొరేట్ కంపెనీల రాని బాకీల వలన పెట్టుబడుల రూపంలో ప్రభుత్వం సమకూర్చింది రూ.3,91,000 కోట్లు. మొత్తం కలిపి రూ.12,07,421 కోట్లు అవుతుంది. ఇది ఎవరి ప్రభుత్వమో ఇప్పుడు అర్థమవుతుంది.

బేతాళుడి కథ అంత తొందరగా ముగియదు.

ప్రభుత్వ రంగ బ్యాంకులలో ప్రభుత్వ వాటాలను 33 శాతానికి తగ్గించాలని 1998లో రెండో నరసింహం కమిటీ సిఫార్సు చేసింది. ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసి 4, 5 బ్యాంకులుగా మార్చాలని 1991లో మొదటి నరసింహం కమిటీ సిఫార్సు చేసింది. ఈ రెంటినీ మోడీ ప్రభుత్వం ఇప్పుడు అమలు చేస్తున్నది. ప్రభుత్వ బ్యాంకులకు రుణాలు ఎగ్గొట్టిన కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి ప్రభుత్వ రంగ బ్యాంకులు పోతాయి. ప్రజల దోపిడీ మరింత తీవ్రమవుతుంది.

బేతాళుడి ప్రశ్నలకు విక్రమార్కుడు సరైన జవాబులు చెప్పేంత వరకు చందమామ సీరియల్ కొనసాగుతుంది. ప్రభుత్వ రంగ బ్యాంకులకు సంబంధించిన ఒక అంకం ముగిసింది. మరో అంకం మొదలవుతుంది. అది మొదలైతే ప్రభుత్వ బ్యాంకుల కథ సమాప్తమవుతుంది. ప్రభుత్వ బ్యాంకుల ప్రయివేటీకరణకు అంతా సిద్ధమైంది. ఇక వాటిని ప్రైవేటీకరించడమే తరువాయి. మోడీ ప్రభుత్వం బ్యాంకింగ్ చట్టం (సవరణ) బిల్లును సిద్ధం చేసింది. 2020-2021 బడ్జెట్ ఉపన్యాసంలో రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులను పూర్తిగా ప్రైవేటీకరిస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించింది. అవి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులని వార్తల్లో వచ్చాయి. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లులో ప్రభుత్వ బ్యాంకులలో ప్రభుత్వ వాటా 26 శాతానికి కుదించబడింది.

ప్రభుత్వ రంగ బ్యాంకులలో ప్రభుత్వ వాటాలను 33 శాతానికి తగ్గించాలని 1998లో రెండో నరసింహం కమిటీ సిఫార్సు చేసింది. ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసి 4, 5 బ్యాంకులుగా మార్చాలని 1991లో మొదటి నరసింహం కమిటీ సిఫార్సు చేసింది. ఈ రెంటినీ మోడీ ప్రభుత్వం ఇప్పుడు అమలు చేస్తున్నది. ప్రభుత్వ బ్యాంకులకు రుణాలు ఎగ్గొట్టిన కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి ప్రభుత్వ రంగ బ్యాంకులు పోతాయి. ప్రజల దోపిడీ మరింత తీవ్రమవు తుంది.

- పి. అజయ కుమార్

ఈ కాలపు దంపతుల్లో భాగస్వామి కోసం నేనెందుకు మారాలన్న స్వార్థ పూరిత ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. ఇందుకు మితిమీరిన స్వీయ ప్రేమతో పాటు మరెన్నో కాణాలుగా వుంటున్నాయి. అయితే ఇద్దరి మధ్య అన్ని విషయాల్లో ఈ స్వార్థం పనికి రాదంటున్నారు మానసిక నిపుణులు. ఇది అర్థం చేసుకోలేక చాలామంది దంపతులు తమ వైవాహిక జీవితంలో తొలి ఏడాదే కొన్ని చేదు అనుభవాలు, కష్టాలు కొనితెచ్చుకుంటున్నారని చెబుతున్నారు. తద్వారా దీని ప్రభావం వాళ్ల అనుబంధం పైనే పడచ్చు. కాబట్టి వీటి గురించి ముందే అవగాహన పెంచుకొని.. పరిణతితో ముందడుగు వేస్తే నిండు నూరేండ్ల దాంపత్య బంధానికి తొలి ఏడాదే గట్టి పునాది వేసుకోవచ్చు. అదెలాగో తెలుసుకుందాం రండి..



అవగాహన పెంచుకోండి

పెండ్లయ్యాక అమ్మాయిలు మాత్రమే తమ ఇంటి పేరు మార్చుకోవడం పాత ట్రెండ్. భార్యాభర్తలిద్దరూ ఒకరి పేరు వెనకాల మరొకరి పేరు జోడించుకోవడం ఇప్పుడున్న కొత్త ట్రెండ్. నిజానికి ఇది దాంపత్య బంధంలోని సమానత్వాన్ని చాటుతుంది. అయితే అందరూ ఇలా ఉండచ్చు.. ఉండకపోవచ్చు. కొంతమంది 'ఇది నా జీవితం.. నాకు నచ్చినట్టుగా ఉంటా.. పెండ్లయితే పేరు మార్చుకోవాల్సిన అవసరమేముంది' అన్నట్టుగా ముక్కు సూటి ధోరణిలో వెళ్తుంటారు. ఇలాంటి మొండితనం పెండ్లయిన తొలి ఏడాదిలో దంపతుల్లో ఎక్కువగా ఉంటుందంటున్నారు నిపుణులు. ఇదే కొన్ని కొన్ని సందర్భాల్లో ఇద్దరి మధ్య తగాదాలకు దారితీయచ్చు. కాబట్టి ఇంత చిన్న విషయాన్ని పెద్దది చేయకుండా.. ఎవరో ఒకరు సర్దుకుపోవడం లేదంటే ఏ సమస్యా లేకుండా ఒకరి పేరు మరొకరు జోడించుకోవడం.. వంటివి చేస్తే కలతల్లేకుండా కాపురం చేసుకోవచ్చు.

భరోసా కల్పించాలి

పెండ్లయిన తొలి ఏడాది చాలామంది దంపతులకు కష్టంగా అనిపించే మరో అంశం ఆర్థిక విషయాలు. ఎందుకంటే అప్పటిదాకా తమ సంపాదనతో స్వేచ్ఛగా గడిపిన వారు.. ఇప్పుడు కుటుంబం కోసం ఖర్చు పెట్టాల్సి రావచ్చు. మరికొంతమందికి భవిష్యత్తు కోసం చేసే పొదుపు-మదుపుల గురించి సరైన అవగాహన ఉండకపోవచ్చు. ఇంకొంతమంది తక్కువ సంపాదనతో ఖర్చులన్నీ నెట్టుకురావాల్సిన పరిస్థితులు తలెత్తచ్చు. ఇలా కారణమేదైనా ఆర్థిక విషయాల్లో ఇద్దరికీ సరిపడక పలు భేదాభిప్రాయాలు రావచ్చు. ఇలాంటప్పుడు ఇద్దరూ గొడవపడడం మాని భవిష్యత్తు కోసం భరోసా ఇచ్చిపుచ్చుకోవాలి. ముందు ముందు ఇద్దరికీ ఉన్న లక్ష్యాలు, ఆలోచనలు, ప్రణాళికలు.. వంటివన్నీ పంచుకొని.. చక్కటి ప్రణాళిక వేసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.. సంసారమూ సాఫీగా సాగుతుంది.

మొహమాటాలొద్దు



పెండ్లంటే రెండు కుటుంబాల కలయిక. కాబట్టి ఇకపై మీరు తీసుకునే ఏ నిర్ణయమైనా కుటుంబాలను సైతం ప్రభావితం చేయచ్చు. అయితే పెండ్లయిన కొత్తలో చాలా జంటలు మొహమాటానికి పోయి ఇరు కుటుంబాలను సంతృప్తిపరిచే క్రమంలో కాస్త ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది వారి దాంపత్య జీవితం పైనా ప్రభావం చూపచ్చు. కాబట్టి మీరు తీసుకునే ప్రతి నిర్ణయం మీ ఇద్దరికీ నచ్చినట్లుగా, పెద్దవాళ్లను నొప్పించకుండా ఉండేలా చూసుకుంటే సరిపోతుంది. తద్వారా మీరూ సంతోషంగా ఉండచ్చు.. అనుబంధాన్నీ దృఢం చేసుకోవచ్చు.

వాళ్లూ ముఖ్యమే

వైవాహిక బంధం శాశ్వతం కావాలంటే దంపతులిద్దరూ సర్దుకుపోవడం ఎంతో ముఖ్యం. అలాగని ప్రతి విషయంలోనూ సర్దుకుపోయినా.. ఒకరంటే మరొకరికి లోకువై.. క్రమంగా గొడవలకు దారితీయచ్చు. అలాగే కొత్తగా పెండ్లయిన మోజులో ఎక్కువ సమయం భాగస్వామితో గడపడం మంచిదే అయినా.. కొన్నాళ్లకు ఇది బోర్ కొట్టచ్చు. కాబట్టి ఈ రెండు విషయాలు మితిమీరకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదే. దీన్ని బ్రేక్ చేయాలంటే ఎవరికి వారు కొంత వ్యక్తిగత సమయాన్ని కేటాయించుకోవాలి. అలాంటప్పుడు మీ స్నేహితుల్ని కలవడం, మీకు నచ్చిన పనులు చేయడం, అభిరుచులకు పదును పెట్టడం.. వంటివి చేస్తే జీవితంలో బోర్ అనే ఫీలింగే రాదు.. ఈ సంతృప్తి దాంపత్య బంధం పైనా సానుకూల ప్రభావం చూపుతుంది.

ముఖం తాజాగా ఉండాలంటే..?



చర్మతత్వం, కాలంతో సంబంధం లేకుండా కొంతమంది తమ ముఖం తాజాగా ఉండాలన్న ఉద్దేశంతో రోజులో ఎక్కువ సార్లు కడుగుతూనే ఉంటారు. అది కూడా రసాయనాలు అధికంగా ఉండే ఫేస్‌వాష్‌లతో! ఇలా చేయడం వల్ల చర్మం పొడిబారిపోయి నిర్జీవమై పోతుందంటున్నారు సౌందర్య నిపుణులు. అంతేకాదు.. ఒక్కో చర్మతత్వం ఉన్న వారు తమ ముఖాన్ని శుభ్రం చేసుకునే క్రమంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..

- మేకప్ వేసుకునే వారు ఇంటికొచ్చాక ముందుగా మేకప్ రిమూవర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకున్న తర్వాతే ఫేస్‌వాష్‌తో ముఖం కడుక్కోవాలి. అప్పుడే చర్మ రంధ్రాల్లోకి చేరిన మేకప్ అవశేషాలు పూర్తిగా తొలగిపోతాయి.
- ఎలాంటి చర్మతత్వం ఉన్న వారైనా సరే ముఖం శుభ్రం చేసుకోవడానికి గోరువెచ్చగా ఉండే నీళ్లు లేదంటే చల్లటి నీళ్లను ఉపయోగించాలి. అదే మరీ వేడి ఎక్కువగా ఉండే నీటిని వాడితే చర్మం మరింత పొడిబారి నిర్జీవమైపోతుంది.
- ముఖమంటే బుగ్గల వరకే రుద్దుకొని శుభ్రం చేసుకుంటారు చాలామంది. కానీ గడ్డం కింద, మెడ కూడా అందులో భాగమే! అక్కడ చేరిన దుమ్ము, ధూళి కూడా చర్మ ఆరోగ్యాన్ని, అందాన్ని దెబ్బతీస్తాయి. అందుకే ముఖం కడుక్కున్న ప్రతిసారీ గడ్డం కింద, మెడను కూడా శుభ్రం చేసుకోవాలి.
- ముఖం కడుక్కున్న తర్వాత త్వరగా ఆరిపోవాలని టవల్‌తో బాగా రుద్దడం కాకుండా మృదువైన టవల్‌తో నెమ్మదిగా అద్దుతూ తుడుచుకోవాలి. ఫలితంగా ముఖ చర్మం దెబ్బతినకుండా జాగ్రత్తపడచ్చు.
- ముఖం కడుక్కోవడానికి ఉపయోగించే ఫేస్‌వాష్ కూడా ఎక్కువగా ఉపయోగిస్తే చర్మ ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి ఈ విషయంలో మీ చర్మతత్వాన్ని బట్టి ఎంత ఫేస్‌వాష్ వాడడం మంచిదో నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం. లేదంటే మీరు ఎంచుకునే ఫేస్‌వాష్ లేబుల్‌ని ఓసారి పరిశీలించినా సరిపోతుంది.
- ఇక ముఖం కడుక్కున్న తర్వాత చర్మం పొడిబారిపోకుండా, ఎక్కువ సమయం తాజాగా ఉండాలంటే మాయిశ్చరైజర్ రాసుకోవడం మాత్రం మర్చిపోవద్దు. ఈ క్రమంలో జిడ్డు చర్మం ఉన్న వారు ఆయిల్ రహిత మాయిశ్చరైజర్స్ వాడాలన్న విషయం గుర్తుపెట్టుకోండి. లేదంటే మీ ముఖం మరింత జిడ్డుగా మారుతుంది.

మీకోసం మీరు...

మహిళలు సాధారణంగా తమ గురించి తాము పట్టించుకోరు. ఇంట్లో వారి కోసం అన్నీ చేస్తారు కానీ తమ వరకు వచ్చే వరకు నిర్లక్ష్యం చేస్తారు. ఇప్పటి నుండైనా కాస్త మీ గురించి కూడా పట్టించుకోమంటున్నారు నిపుణులు.

- ఉదయం త్వరగా లేవడం మనకలవాటే. రాత్రుళ్లు త్వరగా నిద్రపోండి. రేపు చేయాల్సిన వాటిని ఆలోచిస్తూ పడుకుంటారు చాలామంది. అదీ ఒత్తిడే! దీంతో కలత నిద్ర. ఆలోచనలు పక్కన పెట్టండి.. నిద్రపుచ్చే మార్గాలు, అరోమా థెరపీ వంటివి ప్రయత్నించండి.
- రోజువారీ చర్మసంరక్షణపై దృష్టిపెట్టే వారెందరు? పిల్లలు పుట్టాక ఇవన్నీ అవసరమా అనుకుంటారు. మిమ్మల్ని మీరే అలా వదిలేస్తే ఎలా? అందం కోసమనే కాదు.. ఆరోగ్యంగా కనిపిస్తోంటే.. మనసూ ఉల్లాసంగా మారుతుంది.
- లేవగానే హడావుడిగా పనిలో పడిపోవద్దు. ఓ కప్పు కాఫీ, టీ, కొద్దిపాటి ధ్యానం.. ఇలా ఆనందాన్నిచ్చే వాటికి కేటాయించుకోండి. మహా అయితే పావుగంట. ఆ సానుకూల ప్రభావం రోజంతా ఉంటుంది.
- పనిలో పడి నీళ్లు, తిండి మర్చిపోతుంటాం.. ఫలితమే అనారోగ్య సమస్యలు. మీ కోసమే ప్రత్యేకంగా ఓ బాటిల్ కొనుక్కోండి. దాని వంక చూసినప్పుడల్లా నీళ్లు తాగాలని గుర్తొస్తుంటుంది. లేచిన గంటలోపు ఏదైనా తినాలంటారు నిపుణులు. మనమేమో అతిముఖ్యమైన అల్పాహారాన్నే మానేస్తుంటాం. పండు, నట్స్, ఓట్స్ వంటివి పక్కన పెట్టుకోండి. ఆకలేసినప్పుడు త్వరగా తినేయొచ్చు.
- 'ఇంట్లోనేగా ఉండేది..' చిన్న గొడవొచ్చినా గృహిణులకు ఈ మాట ఎదురవుతుంది. హస్తకళలు, చిన్న వ్యాపారం, యూట్యూబ్.. ఇలా ఏదైనా 'సొంతంగా' ప్రయత్నించేయండి.
- మిమ్మల్ని మీరు నమ్మండి. ప్రతి విషయంలో పక్కవారితో పోల్చుకుంటే నెగెటివిటీ పెరుగుతుంది. మీ శక్తి సామర్థ్యాలను నమ్మడం.. వాటిని మెరుగు పరచుకోవడంపైనే దృష్టి పెట్టండి.. పని ప్రదేశమూ ఉత్సాహాన్ని నింపగలదు.
- 'ఇతరుల' మెప్పు కోసం పని చేయొద్దు. మన మనసును మించిన జడ్జి ఉండదు. దాన్ని మెప్పించండి ముందుకెళ్లడం ఖాయం. 'ఎందుకొచ్చిందిలే' అని మనం వేసే వెనకడుగే ఎన్నో సమస్యలను తెచ్చి పెడుతుంది. చేసిన పనికి గుర్తింపు రాకపోయినా.. ఏ విషయంలోనైనా అన్యాయం జరిగినా, వేధింపులు ఎదురైనా ప్రశ్నించండి. మీ తరఫున మీరే నిలబడాలి, హక్కుల్ని దక్కించుకోవాలి.



- నచ్చకపోయినా, భారమైనా ఏమనుకుంటారోనని మోయలేని బాధ్యతలు మీదేసుకోవడం మన ఆడ వాళ్లకు అలవాటు. తర్వాత ఆ ఫలితాన్ని భరించాల్సిందీ మనమే. మీకు వీలు కాకపోతే మొహమాటపడకుండా చెప్పేయండి.
- 'ఫుల్ బాడీ చెకప్' చేయించుకోండి. 'నాకేమయింది.. ఆరోగ్యంగా ఉన్నా' అని మీరనుకుంటే సరిపోదు. రిపోర్టుల్లోనూ ఏ సమస్యా లేదని వస్తే అంతకు మించిన ఆనందమేది? ఫలితం ఏదైనా రోజూ కొంతసేపు వ్యాయామానికి కేటాయించండి. జిమ్‌కే వెళ్లాలనేం లేదు. కాలు బయట పెట్టకుండానూ చెమట చిందించొచ్చు. '20 నిమిషాలు' అని సమయం పెట్టుకొని నడక, తేలికపాటి వ్యాయామాలు తప్పక చేస్తూ ఉంటే ఫిట్‌గా ఉండొచ్చు. ఇన్ని కేజీలు తగ్గాలి, పొట్ట తగ్గించుకోవాలి లాంటి ఆరోగ్యకరమైన లక్ష్యాలు పెట్టుకుంటే కొనసాగించడమూ తేలికే. మనసు గురించీ ఆలోచించండి. ఫోన్ వినియోగానికి పరిధులు పెట్టుకోవడం, పుస్తక పఠనం, సంగీతం వినడం, మొక్కల మధ్య 10 నిమిషాలు గడపడం వంటివి తప్పనిసరి చేసుకోండి.. మనసుకీ హాయి.
- ఉద్యోగం చేస్తోంటే.. చేతిలో డబ్బులు మెదులుతాయి. గృహిణులకా అవకాశమేది అంటారా.. వేలు లక్షలే అవసరం లేదు. ఫ్యామిలీ బడ్జెట్‌లో మీకోసం కొంత కేటాయించుకొని, దాచుకోండి. అయితే ప్రతి చిన్న అవసరానికీ తీయొద్దు. ఒక లక్ష్యం పెట్టుకొని అంత మొత్తం పోగు చేశాక పెట్టుబడి, అత్యవసరనిధి కింద విభజించుకోండి. పెట్టుబడిని రాబడి వచ్చే వాటిల్లో పెట్టొచ్చు. అత్యవసరనిధిని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసుకోండి. అది మీ మలి దశ అవసరాలకు మాత్రమే. ఈ సూత్రం ఉద్యోగినులకీ వర్తిస్తుంది.

ఐదేండ్లలో 79 శాతం జడ్జీలు అగ్రకులాల వారే



న్యూఢిల్లీ : గత ఐదేండ్లలో దేశంలోని హైకోర్టులకు 79 శాతం మంది న్యాయమూర్తులు అగ్ర కులాల వారే నియమితులయ్యారు. షెడ్యూల్డ్ కులాలు, మైనారిటీలు కేవలం 2 శాతం మాత్రమే నియామకం అయ్యారు. ఈ మేరకు పార్లమెంటరీ ప్యానెల్‌కు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లా అండ్ జస్టిస్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వివరాల ప్రకారం... న్యాయ వ్యవస్థలోని సామాజిక వైవిధ్యాన్ని సూచిస్తోంది. 2018-2022 మధ్య కాలంలో నియమించిన హైకోర్టు న్యాయమూర్తులలో 79 శాతం మంది అగ్రవర్ణాలకు (జనరల్ కేటగిరీ) చెందినవారే ఉన్నారు. 2018 నుంచి 2022 డిసెంబర్ 19 వరకు వివిధ హైకోర్టులకు 537 మంది న్యాయమూర్తులు నియమితులయ్యారు. అందులో 79 శాతం జనరల్ కేటగిరీ, 11 శాతం ఇతర వెనుకబడిన తరగతులు (ఓబీసీ), 2.6 శాతం మైనారిటీ, 2.8 శాతం షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ),1.3 శాతం షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) వారు ఉన్నారు. దేశంలోని 25 హైకోర్టుల్లో నియామకాలు ఎక్కువగా అగ్రవర్ణాల వారే కావడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. రాజ్యాంగ న్యాయస్థానాల నియామకాలలో 11 శాతం కంటే తక్కువగా ఉన్న దేశ జనాభాలో 35 శాతం కంటే ఎక్కువ ఉన్న ఇతర వెనుకబడిన తరగతులు (ఓబీసీ) పట్ల నియామకాలలో "వివక్ష"ను ఇది సూచిస్తుంది.

న్యాయమూర్తుల నియామకానికి షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, మహిళలకు చెందిన అభ్యర్థులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం అన్ని హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులను అభ్యర్థిస్తోందని న్యాయ మంత్రి కిరెన్ రిజిజు 2021లో పార్లమెంటుకు తెలిపారు. న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకారం, "రాజ్యాంగ న్యాయస్థానాలకు నియామక ప్రక్రియలో సామాజిక వైవిధ్యం, సామాజిక న్యాయం సమస్యను పరిష్కరించడం సుప్రీంకోర్టు కొలీజియం, హైకోర్టు కొలీజియం ప్రాథమిక బాధ్యత" అని తెలిపింది. న్యాయమూర్తుల నియామకం విషయాలలో న్యాయవ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వబడిందనీ, అందువల్ల న్యాయవ్యవస్థ స్వయంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. న్యాయవ్యవస్థలో "సామాజిక వైవిధ్యం, సామాజిక న్యాయం సమస్యను పరిష్కరించాల్సిన" అవసరాన్ని నొక్కి చెప్పింది. న్యాయమూర్తుల నియామకంలో కొలీజియంకు ఉన్న ప్రాధాన్యత ప్రస్తుత అసమానతలను తొలగించలేదని పార్లమెంటరీ స్థాయీ సంఘం ముందు కేంద్రం పేర్కొంది.

అయితే రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 217, 224 ప్రకారం హైకోర్టు న్యాయమూర్తుల నియామకం సూత్రం ప్రకారం "ఏ కులానికీ, వర్గానికి చెందిన వ్యక్తులకు రిజర్వేషన్లు కల్పించడం లేదని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. న్యాయమూర్తుల నియామకానికి ప్రతిపాదనలు పంపేటప్పుడు, సామాజిక వైవిధ్యాన్ని నిర్ధారించడానికి షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, మహిళలకు చెందిన తగిన అభ్యర్థులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొంది.

సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసులను పంపినప్పుడల్లా, న్యాయ మంత్రిత్వ శాఖ వాటిని పరిశీలిస్తుంది. ఇంటెలిజెన్స్ బ్యూరో సిఫారసు చేసిన అభ్యర్థుల నేపథ్యాన్ని తనిఖీ చేస్తుంది. ఆపై వారి సలహా కోసం హైకోర్టు కొలీజియం సిఫారసులతో సహా వివరణాత్మక నివేదికను సుప్రీంకోర్టు కొలీజియానికి పంపుతోంది. సుప్రీంకోర్టు కొలీజియం పేర్లను క్లియర్ చేసిన తర్వాత, కేంద్ర ప్రభుత్వం నియామకాలను నోటిఫై చేస్తుంది.

ప్రభుత్వం, అత్యున్నత న్యాయస్థానం మధ్య విభేదాలు ఉన్నట్లయితే, ప్రభుత్వం పేర్లను పున్హపరిశీలన కోసం సుప్రీంకోర్టు కొలీజియానికి తిరిగి పంపుతుంది. కానీ కొలీజియం అదే పేరును పునరుద్ఘాటించిన తరువాత, ప్రస్తుత కొలీజియం వ్యవస్థ ప్రకారం ఆ వ్యక్తిని న్యాయమూర్తిగా నియమించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలి.

ఇతర సంస్థల్లోనూ ఇదే పరిస్థితి

న్యాయస్థానాల్లోనే కాదు, ఇతర సంస్థల్లో ఇదే పరిస్థితి నెలకొంది. వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఉన్న సంస్థల్లో పరిస్థితి మరింత దిగజారింది. ఈ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయడం సంస్థల రాజ్యాంగ బాధ్యత. ఉదాహరణకు, ఎయిమ్స్ విషయానికి వస్తే, 1,111 అధ్యాపక స్థానాల్లో, అసిస్టెంట్ ప్రొఫెసర్ల కోసం మొత్తం 275, ప్రొఫెసర్ల కోసం 92 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అయితే, పార్లమెంటరీ కమిటీ తన నివేదికలో అర్హత ఉన్నప్పటికీ, సమర్థులు, అనుభవజ్ఞులైన రిజర్వ్‌డ్ కేటగిరీ వైద్యులను ఫ్యాకల్టీ స్థానాల్లో నియమించడం లేదని పేర్కొంది.

మీడియాలో కూడా ఇలాంటి ఉదంతం వెలుగు చూసింది. ఆక్స్‌ఫామ్ ఇండియా-న్యూస్‌లాండ్రీ విడుదల చేసిన ఒక నివేదిక ప్రకారం దేశంలో అగ్రవర్ణాల వారు 90 శాతం మీడియా పదవులను కలిగి ఉన్నారు. దిగ్భ్రాంతికరమైన వాస్తవం ఏమిటంటే, ప్రధాన స్రవంతి మీడియా నాయకత్వంలో ఒక్క దళితుడు, ఆదివాసి కూడా లేరు. పై వాస్తవాలను బట్టి, దళితులు, గిరిజనుల పట్ల వివక్ష అనేది సంస్థాగత, క్రమబద్ధమైనదని చెప్పవచ్చు. అయితే మైనారిటీలు, ఇతర వెనుకబడిన తరగతులు కూడా దీనికి బాధితులే. 'స్వాతంత్ర్యం వచ్చిన స్వర్ణయుగం'లో కూడా ఈ వర్గాలు తమ అస్తిత్వం కోసం పాకులాడుతున్నా ఎవరూ వినడం లేదు.

బీజేపీకి చుక్కలు చూపిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. మంగళవారం రాజన్నసిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థ (సెస్) పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. తెలంగాణకు కేంద్రం నిధుల విషయంలో మంత్రి కేటీఆర్ బీజేపీ నేతలకు మళ్లీ సవాల్ విసిరారు. ఇప్పటివరకు రాష్ట్రం నుంచి కేంద్రానికి రూ.3.68లక్షల కోట్లు వెళ్లాయని, కేంద్రం మాత్రం తెలంగాణకు రూ.2లక్షల కోట్లు మాత్రమే ఇచ్చిందని తెలిపారు. ఈ విషయంలో తాను చెప్పింది తప్పని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. గుజరాత్‌లో దోచుకున్న సంపదను బీజేపీ నేతలు సెస్ ఎన్నికల్లో ఖర్చు చేశారని విమర్శించారు. '24వ తేదీ సెస్ ఎన్నికలు.. మాకు 22, 23 తేదీల్లో ఫోన్లు వచ్చాయి. బండి సంజయ్ ఇక్కడికి వచ్చిర్రు. మండలానికి రూ.30లక్షలకుపైగానే పంచిర్రు. సంజయ్ రూ.4.5కోట్లు పంచినా రైతాంగం, ప్రజల్లో బీఆర్‌ఎస్‌పై నమ్మకం ఉందని, మన పాలన పట్ల ఆదరణ చూపిస్తారని మా వాళ్లకు చెప్పిన' అన్నారు. బీఆర్‌ఎస్ పట్ల ప్రజల ఆదరణ ఫలితాల్లో తేలిందన్నారు. ఇన్ని కోట్లు పంచినా బీజేపీ కనీసం ఒక్క డైరెక్టర్ స్థానం కూడా గెలుచుకోలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఈ సెస్ ఎన్నికలు బీజేపీకి తమ పార్టీ ట్రైలర్ మాత్రమేనని, 2023 ఎన్నికల్లో అసలు సినిమా చూపిస్తామని స్పష్టం చేశారు. బీజేపీకి దమ్ముంటే అనవసర విమర్శలు ఆపి.. కనీసం కొన్ని మంచి పనులైనా చేసి చూపించాలని హితవు పలికారు.

బీజేపీ ఆశలను వమ్ము చేస్తాం
ఆ దమ్ము కమ్యూనిస్టులది..

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా కేంద్రంలోని మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ కలలను కల్లలు చేసే సత్తా కమ్యూనిస్టులకే ఉందని చెప్పారు. అది ఇటీవల జరిగిన మునుగోడు ఉపఎన్నికల్లో స్పష్టమైందన్నారు. అదే పద్ధతిలో రాష్ట్రం మొత్తంగా బీజేపీని అడ్డుకుంటామన్నారు. ఈనెల 18న ఖమ్మంలో బీఆర్‌ఎస్ తలపెట్టిన బహిరంగసభకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ హాజరవుతున్నారని తెలిపారు. బీజేపీ మతోన్మాద విధానాలకు అడ్డుకట్ట వేసేందుకు భవిష్యత్‌లోనూ బీఆర్‌ఎస్‌తో కలిసి పని చేస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి ఎలాంటి నిధులూ కేటాయించకుండా వివక్ష చూపిస్తోందని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి నిధులు కేటాయించని బీజేపీ నాయకులకు ఇక్కడి ప్రజల ఓట్లు అడిగే నైతిక అర్హత లేదన్నారు. రాష్ట్రంలో వామపక్షాలు బలంగా ఉన్న జిల్లాల్లో బీజేపీ పాగా వేయాలని చూస్తుందని, అందుకోసం ఇతర పార్టీలో ఉన్న బలమైన నేతలను లాక్కునేందుకు ప్రలోభాలకు గురిచేస్తుందని విమర్శించారు. బీజేపీ మతోన్మాద విధానాలను తిప్పికొట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సెమినార్‌లు, సదస్సులు, బహిరంగ సభలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే పొత్తుల గురించి ఆలోచిస్తామని స్పష్టం చేశారు. బీజేపీని ఎదుర్కొనేందుకు సీపీఐ, సీపీఐ(ఎం) కలిసి ఐక్యంగా ప్రజా సమస్యలపై పోరాడుతాయన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గెటౌట్ రవి పోస్టర్లు

(మొదటిపేజీ తరువాయి)

లేకపోవడం, భారత ప్రభుత్వ చిహ్నం మాత్రమే ఉండటం వీరి ఆగ్రహానికి కారణమైంది. సోమవారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రసంగపాఠం చదివే సమయంలో తమిళనాడు అనే పదంతోపాటు, ద్రవిడ నేతల పేర్లున్న పేరాలను గవర్నర్ చదవకుండా దాటవేయడం, ఇందుకు ప్రతిగా గవర్నర్ రవి ప్రసంగాన్ని రికార్డుల్లో చేర్చవద్దని తమిళనాడు అసెంబ్లీ తీర్మానించటం, గవర్నర్ వాకౌట్ చేయడం వంటి పరిణామాల నేపథ్యంలో చెన్నైలోని వల్లువర్ కొట్టం, అన్నాశాలై ప్రాంతాల్లో "గెట్టెట్ రవి" పోస్టర్లు వెలిశాయి. ఇందుకు సంబంధించిన హ్యాష్‌ట్యాగ్ మంగళవారం ట్విట్టర్‌లో ట్రెండింగ్ అయ్యింది. ఇదిలా ఉండగా గవర్నర్ చర్యలను వ్యతిరేకిస్తూ తంద్తై పెరియార్ ద్రవిడ కళగం కార్యకర్తలు కోయంబత్తూరులో నిరసనలకు దిగారు. గవర్నర్ దిష్టిబొమ్మలను తగలబెట్టేందుకు ప్రయత్నించారు. గవర్నర్ వ్యతిరేక నిరసనలకు ప్రతిగా స్థానిక బీజేపీ కార్యకర్తలు ప్రదర్శనలకు దిగారు. దీంతో పలుచోట్ల కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అసెంబ్లీలో జరిగిన పరిణామాలపై స్టాలిన్ కుమారుడు, రాష్ట్ర మంత్రి ఉదయనిధి మాట్లాడుతూ, గవర్నర్ తీరు, దీనిపై అసెంబ్లీ తీర్మానం చేయడం రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలోనే అసాధారణ ఘట్టమని అన్నారు. హక్కులకు భంగం కలిగినప్పుడు ఆందోళన వ్యక్తం చేసిన తొలి ముఖ్యమంత్రి స్టాలిన్ అని చెప్పారు. కాగా, అధికార డీఎంకే ఎమ్మెల్యేలపై తమిళనాడు బీజేపీ సీనియర్ నేత ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మే 17న పాలిసెట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాలిటెక్నిక్, వివిధ డిప్లొమా కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పాలిసెట్) రాతపరీక్ష మే 17న నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణా మండలి (ఎస్‌బీటీఈటీ) కార్యదర్శి డాక్టర్ సి శ్రీనాథ్ మంగళవారం నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈనెల 16వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవడానికి తుదిగడువు ఏప్రిల్ 24వ తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. ఆలస్య రుసుం రూ.100తో అదేనెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసేందుకు గడువుందని తెలిపారు. పరీక్ష నిర్వహించిన పది రోజుల్లో ఫలితాలు విడుదల చేస్తామని వివరించారు. అభ్యర్థులు వివరాల కోసం polycet.sbtet.telangana.gov.in వెబ్‌సైట్‌ను, 040-23222192 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

పేదోళ్లపై ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి)

80 ఏండ్ల కిందట ఇటుక బట్టీల్లో పనిచేయడానికి వచ్చారు. ప్రస్తుతం 25 ఎకరాల్లో ఓంకార్‌కాలనీ, సుభాష్‌చంద్రబోస్, నడిగడ్డతాండ, న్యూ కాలనీలుగా ఏర్పడి సుమారు 3000 కుటుంబాలు ఉన్నాయి. వీరు ఈ భూములకు పట్టాలు ఇవ్వాలని ఎన్నో పోరాటాలు చేశారు. కానీ ఈ భూములు ఎనిమీ ప్రాపర్టీ అని, కేంద్ర ప్రభుత్వం తేల్చాల్సి ఉందని.. రాష్ట్ర ప్రభుత్వం చెబుతూ వస్తోంది. అయితే హెచ్‌ఎమ్‌డీఏకు 132 ఎకరాలు, మెట్రోస్టేషన్‌కు మరో 104 ఎకరాలు ప్రభుత్వం ఎలా కేటాయించిందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇదే 28 సర్వే నెంబర్‌లో 25 ఎకరాల్లో పెద్ద నాయకులు భవనాలు నిర్మిస్తే హెచ్‌ఎమ్‌డీఏ, జీహెచ్‌ఎమ్‌సీ అధికారులు పర్మిషన్లు ఇచ్చారని చెబుతున్నారు. పేదలు గుడిసెలు వేసుకున్న భూములు మాత్రమే సెంట్రల్ గవర్నమెంట్ అధీనంలో ఉన్నాయా? బడాబాబులకు ఇచ్చే భూములకు ఎలాంటి ఆంక్షలు లేవా? అని వారు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.


నడిగడ్డపై సీఆర్‌పీఎఫ్ డేగ

ఇదిలా ఉంటే పేదల గుడిసెలపై సీఆర్‌పీఎఫ్ బలగాల కన్నుపడింది. పేదలను గుడిసెల నుంచి ఖాళీ చేసేందుకు కుట్రలు చేస్తున్నారు. ఈ భూములు ప్రభుత్వం తమకు అప్పగించిందని సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారులు పత్రాలు చూపుతూ పేదలను బెదిరింపులకు గురిచేస్తున్న పరిస్థితి. కాలనీ ప్రారంభంలో చెక్‌పోస్టు పెట్టి.. కాలనీలోకి కనీసం ఇటుక పెళ్ల కూడా తీసుకెళ్లకుండా అడ్డుకట్ట వేస్తున్నారు. అర్ధరాత్రి కాలనీ వీధుల్లో కవాత్ చేస్తూ స్థానికులను భయభ్రంతులకు గురిచేస్తున్నారు. పేదల గుడిసెల్లోకి చొరబడి సామాగ్రిని బయటకు పడేసిన ఉదంతాలు ఉన్నాయి. సీఆర్‌పీఎఫ్ బలగాల దాడులు, బెదిరింపులతో పేదల బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు.

వినతులకు.. విచారణలకు విలువేది.. ?


తమ జాగాలకు పట్టాలు ఇప్పించండని నెత్తినోరు మెత్తుకున్నా, ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్ని దరఖాస్తులు చేసుకున్నా.. ఎవరు పట్టించుకోవడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ బీసీ కమిషన్ విచారణ జరిపి, హోం శాఖకు నివేదిక ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందని చెబుతున్నారు. కేంద్ర మంత్రులకు, స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్లకు తమ గోడును వెల్లబోసుకున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా తమ భూములకు పట్టాలు ఇప్పించి, సీఆర్‌పీఎఫ్ బలగాల నుంచి తమను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

నాది మూడో తరం
- పాండు నాయక్, గుడిసె వాసి, నడిగడ్డతాండ



నాకు ఊహ తెలిసే నాటికి ఇదంతా అడవి. ఇక్కడ మేము తప్పా ఎవరూ ఉండేవారు కాదు. మా తాతలు, తండ్రులు ఇటుక బట్టీల్లో పనిచేస్తూ జీవనం సాగించేది. గిప్పుడు సీఆర్‌పీఎఫ్ పోలీసులు మమ్మల్ని నానా తిప్పలు పెడుతున్నారు. ఇండ్లు కూలుతున్నా మరమ్మతులు చేసుకుందామంటే ఏమీ చేయనిస్తలేరు. చిన్న మూట వెంట తెచ్చుకున్నా తనిఖీ చేస్తున్నారు.

మా బతుకులపై ఎవరికీ కనికరం లేదు
- రత్నం, నడిగడ్డతాండ కాలనీ అధ్యక్షులు



ఎన్ని వినతులు ఇచ్చినా ఫలితం లేకుండాపోతోంది. బీసీ కమిషన్ నేతృత్వంలో విచారణ జరిపి పేదల భూములకు క్లియర్ చేయాలని ఆదేశాలు ఇచ్చినా వాటిని బేఖాతార్ చేశారు.

ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నాం
- దశరథ, నడిగడ్డతాండ



ఇండ్లు కూలిపోతున్నవి, బాగు చేయించుకుందామంటే పోలీసోళ్లు చెక్‌పోస్టు పెట్టుకుని చిన్న రాయి కూడా తేనివ్వడం లేదు. బాత్‌రూమ్‌లు లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో పోలీసుల అరాచకాలతో కాలనీవాసులు భయందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వాలు చొరవ తీసుకుని సీఆర్‌పీఎఫ్ చెక్‌పోస్టులు తొలగించి, పేదల ఇంటి జాగాలకు పట్టాలు ఇవ్వాలి.

కేంద్ర ప్రభుత్వం తేల్చాల్సి ఉంది
- అరికపూడి గాంధీ, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే

ఎన్నో ఏండ్లుగా అక్కడ పేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఆ కాలనీలో మౌలిక వసతుల కోసం కోట్లు కేటాయించి నిర్మాణాలు చేపట్టాం. సీఆర్‌పీఎఫ్ బలగాలు అక్కడ నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకోవడంతో ఏమీ చేయలేకపోతున్నాం. కేంద్ర ప్రభుత్వం పేదల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి.

అన్ రిజిస్టర్డ్ ఆస్తులను కొనుగోలు చేయొద్దు

- రెరా వెబ్‌సైట్‌లో తనిఖీ చేసుకోవాలి :టీఎస్ రెరా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అన్ రిజిస్టర్డ్ ప్లాట్లు, ఫ్లాట్లు, విల్లాలు, షాపులను కొనుగోలు చేయవద్దని టీఎస్ రెరా హెచ్చరించింది. ఈ మేరకు మంగళవారం టీఎస్ రెరా చైర్మెన్ సోమేశ్ కుమార్ ఒక ప్రటన విడుదల చేశారు. కొనుగోలు చేసే ముందు ఒక సారి రెరా వెబ్ సైట్ https://rerait.telangana.gov.in/SearchList/Searchలో తనిఖీ చేసుకోవాలని సూచించారు. స్క్వేర్ యార్డ్ ఫ్యాక్టరీ పేరుతో చేవెళ్ల వద్ద గోల్డెన్ పామ్స్ ఎన్ క్లేవ్ (12 ఎకరాలు), కిస్టాపూర్ వద్ద గ్రీన్ స్క్వేర్, ప్రైమ్ ఎవెన్యూ (10.5 ఎకరాలు), రాకంచర్ల వద్ద మ్యాజెస్టిక్ విల్లాస్ (11.5 ఎకరాలు), రాకంచర్ల వద్ద స్టార్ కాలనీ (3.5 ఎకరాల)కు ఎకరాల్లో పెట్టుబడి పెట్టండి... స్క్వేర్ యార్డ్స్‌లో లాభం పొందండి అంటూ ఆ సంస్థ ఫోన్ నెంబర్లు, వెబ్‌సైట్‌తో ప్రచారం చేసుకుంటుందని తెలిపారు.



మైసమ్మ గుడి పునర్ ప్రతిష్టాపనలో మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో మైసమ్మ గుడి పునర్ ప్రతిష్టాపన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలతో నియోజకవర్గం ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



నవతెలంగాణ-బషీరాబాద్

మండలంలోని ఎక్మాయి పదునెట్టంబడి ఆశ్రమంలో మంగళవారం అయ్యప్ప స్వాములు 41 రోజులపాటు నియమ నిష్టలతో అయ్యప్ప దీక్షను పూర్తి చేసుకున్న సందర్భంలో అయ్యప్ప స్వాములు మాలధారనతో మంగళవారం శబరిమలకు బస్సుయాత్రగా బయలుదేరారు. నారాయణ గురుస్వామి, అంబా ప్రసాద్ గురుస్వామి, మున్ని గురుస్వాముల ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ఇరుముడులు కట్టి శబరిమలకు బయలుదేరారు. యాత్రలో కన్నెస్వాములు స్వాతి, పులగరి రవి, శివ, దానం శ్రీధర్, శ్రీకాంత్, సిద్దు, నరేష్, కిరణ్ స్వాములు ఉన్నారు.

నేడు మర్పల్లి మండల సర్వసభ్య సమావేశం

- ఎంపీపీ బట్టు లలిత రమేష్

నవతెలంగాణ-మర్పల్లి

బుధవారం 11 గంటలకు మర్పల్లి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీపీ బట్టు లలిత రమేష్ మంగళవారం తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయం హాల్లో జరిగే సర్వసభ్య సమావేశానికి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరు కానున్నారని గౌరవ సభ్యులు మండల ప్రజా ప్రతినిధులు అధికారులు పూర్తి సమాచారంతో సమయానికి హాజరుకావాలని ఆమె కోరారు.

ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటా



- డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని ఊటుపల్లి తండాకు చెందిన నేనవత్ దేవుజానాయక్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి, తన అనుచరులు గ్రామానికి చెందిన గుగ్గిల శ్రీనివాస్‌తో మృతుని భార్యకు తనవంతుగా రూ.5 ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు నేనవత్ రాజేందర్, రాజు, బందెయ్య, రాజేందర్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో బాలికలను ప్రోత్సహించాలి



- కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేకాధికారిణి దేవి

నవతెలంగాణ-కుల్కచర్ల

బడి బయట ఉన్న బాలికలను ప్రతి ఒక్కరూ బడిలో చేర్చి వారి విద్యను ప్రోత్సహించాలని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేకాధికారిణి దేవికిషన్ నాయక్ అన్నారు. కుల్కచర్ల మండలంలో నిర్వహిస్తున్న ఓఎస్సీ సర్వేలో భాగంగా మంగళవారం సీఆర్పీలు రమేష్, మహిపాల్ అనంతసాగర్ గ్రామానికి చెందిన బడి మానిన బాలిక అఖిలను కేజీబీవీలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అర్హతన్న బాలికలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చదివించాలన్నారు. అనాథలు, తల్లిదండ్రులు లేని బాలికలను పాఠశాలల్లో చేర్చుకుంటామన్నారు. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి ఎల్ల వేళలా సాయం

- డీసీసీబీ చైర్మన్ బుయ్యాని మనోహర్‌రెడ్డి



నవతెలంగాణ-చౌడపూర్

ఆపదలో ఉన్న వారిని అదుకోవడంలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ బుయ్యాని మనోహరరెడ్డి అన్నారు. చౌడపూర్ మండలం హన్మయపల్లి గ్రామానికి కటారి రాములు చెట్టు పైనుండి పడి కాలు విరిగింది. విషయం తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్ బుయ్యాని మనోహర్ రెడ్డి తన అనుచరులతో సోమవారం రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు.

కలపను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

- ఎస్ఐ భరత్ రెడ్డి



నవతెలంగాణ-నవాబుపేట్

అనుమతులు లేకుండా అక్రమ కలపను తరలిస్తున్న లారీని పట్టుకుని కేసు నమోదు చేసినట్టు నవాబ్‌పేట్ ఎస్సై భరత్ రెడ్డి అన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గంగ్యాడ గ్రామ సమీపంలో (ఏపీ28వి2374) లారీలో అక్రమ కలపను తరలిస్తుండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న నవాబుపేట హెడ్ కానిస్టేబుల్ రవీంద ర్‌చారి తన సిబ్బందితో పట్టుకున్నారు. అనంతరం లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనుమతులు లేకుండా అక్రమ కలపను గంగ్యాడ నుండి హైద రాబాద్‌కి తరలిస్తున్న లారీ డ్రైవర్ హరినాయక్, అక్రమ కలప దందా చేస్తున్న లచ్చిరాంనాయక్‌పై కేసు నమోదు చేశారు. అనుమతులు లేకుండా కలప రవాణా చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

నర్సింలుకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ పరిధిలోని మల్లేమోనిగూడకు చెందిన ఎం.నర్సింలు బ్రెయిన్ ఆపరేషన్ చేయించుకున్నాడు. విషయం తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి తన అనుచరులతో రూ.15 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దళితులపై దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి



- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ

నవతెలంగాణ-కొడంగల్

బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగాన్నికి ప్రమాదం ఏర్పడిందని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ అన్నారు. కొడంగల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన వ్యక్తం చేశారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.మహిపాల్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం పెరగడంతోపాటు కులాల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. భావప్రకటన స్వేచ్ఛ హరించి వేస్తున్నారన్నారు. కవులు, రచయితలు, మేధావులపై దాడులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. కొడంగల్ మండలం రావులపల్లిలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణలో బైరి నరేష్ మాట్లాడిన మాటలు సాకుగా తీసుకుని బీజేపీ దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గ్రామాలలో దళితులపై దాడులు చేస్తున్నారని దీనిని కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దాడులకు పాల్పడిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. అయ్యప్ప స్వాముల ముసుగులో బీజేపీ, ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాలు దాడులు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేటుపరం చేయడంతో రిజర్వేషన్లు కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రభుత్వాలు కుదిస్తున్నాయన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించడంలో లోపం జరుగుతుందన్నారు. దేశంలో ఒకే భాష ఒకే మతం ఉండాలని రాజ్యాంగాన్ని మార్చాలని మనువాదాన్ని ముందుకు తీసుకురావాలనే దోరని పెరుగుతుందన్నారు. మనువాదాన్ని ఎదుర్కొనేందుకు అందరం ఐక్యంగా పోరాడాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమరపు రవి, జిల్లా నాయకులు లాలయ్య, గోపాల్, శ్రీనివాస్, గౌస్, ప్రకాష్, లక్ష్మయ్య, దిలీప్, నరసింహులు, బుస చంద్రయ్య, కోస్గి గణేష్, వెంకట్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరిచాలి



- 14 రకాల సబ్సిడి సరుకులను పంపిణీ చేయాలని కోరుతూ తాహసీల్దార్‌కు వినతి
- వ్యసాకా సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప

నవతెలంగాణ-యాలాల

ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరిచి సబ్సిడి ద్వారా 14 రకాల సరుకులను ప్రభుత్వం పంపిణీ చేయాలని, కిలో బియ్యం తగ్గింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ మంగళవారం యాలాల తాహసీల్దార్ గోవిందమ్మకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిరు పేద మధ్యతరగతి ప్రజలకు అత్యంత దగ్గరగా ఉన్న ప్రజా పంపిణీ వ్యవస్థను కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు నిర్వీర్యం చేయాలనే ఆలోచన గమనిస్తే కిలో బియ్యం తగ్గింపు నిర్ణయమే అన్నారు. వెంటనే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీ సేవలో కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా నిరంతరం ఆన్‌లైన్‌లో అవకాశం కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కొత్త రేషన్ కార్డులను కూడా వెంటనే పంపిణీ చేసే విధంగా తగుచర్యలు తీసుకోవాలని కోరారు. 2015 నుంచి ప్రతి లబ్ధిదారునికి 6 కిలోల బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. కానీ ఆ వ్యవస్థను రద్దుచేసి కిలో బియ్యం తగ్గించాలని నిర్ణయం సరైంది కాదన్నారు. సబ్సిడీ బియ్యంలో కూడా కోత విధించడం చూస్తుంటే పేదవాడి కడుపు కొట్టడమే అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ బియ్యంతో పాటు 14 రకాల సబ్సిడీ సరుకులను ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో రమేష్, రాజు, రవికుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు ఆపాలి



- మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-కొడంగల్

దళితులపై జరుగుతున్న దాడులను నివారించి, దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బహదూర్ శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ నాయకులు దస్తప్ప, డప్పు శ్రీనివాస్, బోడ వెంకటేష్, బ్యాగరీ రాములు, ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు వెంకటేష్, గుండుమాల బాలరాజ్, శ్రీనివాస్‌లు హైదరాబాద్‌లోని మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌కు మెమోరండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ దాని అనుబంధ సంఘాలు రావులపల్లి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణసభ సందర్భంగా బైరి నరేష్ మాట్లాడిన మాటలను అవకాశంగా తీసుకుని వికారాబాద్, నారాయణపేట జిల్లాలలో వివిధ గ్రామాల్లో దళితులపై దాడులు కొనసాగిస్తున్నారన్నారు. చైతన్యవంతమవుతున్న దళితులను అణచడానికి ఈ దాడులు జరుగుతున్నాయన్నారు. అయ్యప్ప భక్తుల చాటున బీజేపీ దాని అనుబంధ సంఘాలు దళితులపై దాడులు చేసి రాజకీయ లబ్దిపొందాలనే ఎత్తుగడలో భాగంగానే ఈ దాడులు జరుగుతున్నాయి అన్నారు. దళితులపై దాడులు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

'ప్రజా పంపిణీ వ్యవస్థలో కోత వద్దు'

- వ్యకాస ఆధ్వర్యంలో తాహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-తాండూరు రూరల్

ప్రజా పంపిణీ వ్యవస్థలో కోత వద్దు అంటూ దానిని పటిష్టపరచి రేషన్ షాప్ ద్వారా 14 రాకుల సరుకులను సబ్సిడీ ద్వారా అందించాలని కొత్త రేషన్ కార్డులు సప్లై చేయాలని, రేషన్ కార్డులకు దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ వ్యకాస ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం తాండూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చిన్న అప్పలనాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్ మాట్లాడుతూ... నిరుపేద మధ్యతరగతి ప్రజలకు అత్యంత దగ్గరగా ఉన్న ప్రజా పంపిణీ వ్యవస్థను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేయాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బియ్యంలో కోత విధించడమంటే పేద ప్రజల కడుపు కొట్టడమే అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్టపరిచి రేషన్ ద్వారా బియ్యంతో పాటు 14 రకాల సరుకులను పంపిణీ చేయాలని అదేవిధంగా ఆహారభద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునేందుకు నిరంతరం మీ సేవలో దరఖాస్తులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జైపాల్, రాములు, కాశప్ప, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం పోరాటం



- ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి
- టీఎస్‌యూటీఎఫ్ 2023 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-దోమ

ఉపాధ్యాయ, ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం టీఎస్‌యూటీఎఫ్ అని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో కొప్పుల మహేష్ రెడ్డి టీఎస్‌యూటీఎఫ్ 2023 క్యాలెండర్‌ను, రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటలు చేస్తున్న సంఘం టీఎస్‌యూటీఎఫ్ సంఘం అన్నారు. ఉపాధ్యాయులకు ఏమైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని వాటిని సాధ్యమైనంత వరకు త్వరలో పరిష్కారం చేస్తామన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు, సభ్యులకు ఐడీ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగిరెడ్డి, ఎంపీపీ అనసూయ, వైస్ ఎంపీపీ మల్లేషం, ఎంపీటీసీ అనిత యాదయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ రాజీ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, మండల అధ్యక్షులు రమేష్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు, మండల ప్రధాన కార్యదర్శి సక్రియానాయక్, వెంకటయ్య, వసూరం, తిరుపతి, పాండురంగచారి, మల్లేశం, జంగయ్య, అనంతయ్య, రవికుమార్, రాములు, యూసుఫ్, గోపాల్, సోంల, వెంకట్ రాములు, రవి, మల్లేశం, బలవర్ధన్, ప్రసాద్, క్రిష్ణయ్య, శేఖర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చౌదాపూర్

తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ 2023 సంవత్సరం క్యాలెండర్,రాష్ట్ర మహాసభల పోస్టర్‌ల ఆవిష్కరణ కార్యక్రమం మండలాధ్యక్షులు రాజు, జడ్పీటీసీ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో చౌడాపూర్ మండలం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్యాలెండరు వ్యక్తుల పనులను సమయానుకూలంగా చేసుకునుటకు క్రమశిక్షణను అలవాటు చేస్తుందన్నారు. ఈ సంవత్సరం అందరు ఒక క్రమమైన జీవితాన్ని అలవాటు చేసుకుని సుఖసంతోషాలతో జీవించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాములు మండల ప్రధాన కార్యదర్శి పి.శ్రీశైలం, మండల గౌరవ అధ్యక్షులు బి. రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే.రాములు, మహిళ ఉపాధ్యక్షురాలు రాష్ట్విస, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ తిమ్మ, ఎంపీటీసీ శంకర్, శంకర్, కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి రమేష్, సీఆర్పీ రఘు, మండల కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, సత్యనారాయణ, చంద్రశేకర్, వినయ్, శ్రీను, రమేష్, ఆంజనేయులు, అమృత, శంకర్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం తగ్గించడాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి



- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య

నవతెలంగాణ-పరిగి

పేదలకిచ్చే రేషన్ బియ్యం 6 కేజీల నుంచి 5 కేజీలకు తగ్గించడాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటయ్య అన్నారు. రేషన్ కార్డు ద్వారా ప్రతి నిరుపేద వ్యక్తికి ఇచ్చే 6 కేజీలు ఇస్తున్న బియ్యాన్ని 5 కేజీలు చేయడం కేంద్ర ప్రభుత్వం పేదల కడుపుకొట్టే విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రతి వ్యక్తికీ 10 కేజీలు బియ్యం ఇవ్వాలని, రేషన్ షాపుల్లో 14 రకాల నిత్యావసరాల వస్తువులు ఇవ్వాలని వ్యకాస ఆధ్వర్యంలో మంగళవారం పరిగి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డు లేని పేదలందరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, మీ సేవలో నిరంతరం దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. 6 కేజీల నుండి 5 కేజీలకు తగ్గించడం వల్ల ప్రభుత్వానికి సంవత్సరానికి ఒక్క వెయ్యి 32 కోట్లు మిగులుతున్నాయని పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రకటన చేయటం దురదృష్టకరమన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకదృష్టి పెట్టి ఎక్కువ నిధులను కేటాయించి పేదల జీవన విధానాన్ని మెరుగుపరచాలన్నారు. లేకపోతే సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు హబీబ్, సత్యయ్య, శేఖర్, లాలయ్య, శ్రీను, చరణ్, గోరెమియ్, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

మారని సబ్ రిజిస్టర్ కార్యాలయం తీరు

- సమయపాలన పాటించని సబ్ రిజిస్టర్
- పట్టించుకోని ఉన్నతాధికారులు





నవతెలంగాణ-తాండూరు

తాండూర్ పట్టణ కేంద్రంలో ఉన్న సబ్‌రిజిస్టర్ కార్యాలయం తీరు మారడం లేదు. నేల క్రితం కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు చేసి రూ.50 వేలు లంచం తీసుకుంటూ సబ్ రిజిస్టర్ ఏసీబీకి చిక్కినా సిబ్బం దిలో మాత్రం మార్పు రాలేదు. దీనికి తోడు సబ్ రిజిస్టర్ తాండూరుకు కొత్తగా వచ్చిన సబ్ రిజిస్టర్ సమయపాలన పాటించడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సబ్ రిజిస్టర్ మున్నీరు సిద్ధిక్ కార్యాలయానికి ఆలస్యంగా రావడమే కాకుండా సాయంత్రం 4 గంటలకే తిరుగు ప్రయాణం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు సమయపాలన పాటించక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొక తప్పడం లేదు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యు మెంట్‌లకు సంబంధించిన అన్ని పత్రాలూ ఉన్నప్పటికీ ప్రతి డాక్యుమెంటుకూ వెయ్యి, రెండు వేలు అదనంగా వసూలు చేస్తున్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయంలో లంచం తీసుకోకుండా పనిచేయాల్సిన ప్రభుత్వ అధికారులు లంచాలకు ఎగబడుతూ ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు న్యాయం జరిగేందుకు అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఫోన్ లిఫ్ట్ చేయని సబ్ రిజిస్టర్

కార్యాలయం తీరుపై సబ్ రిజిస్టర్ మునీర్ సిద్ధిక్‌ను వివరణ కోరేందుకు ఫోన్లో ప్రయత్నించగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు.









ఎంజీఐటీలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ- గండిపేట్

విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎంజీఐటీ ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఎంజీఐటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. ఆరాధ్య బ్లడ్ బ్యాంక్ జుబ్లీహిల్స్ లయన్స్ క్లబ్ వారి సహకారంతో ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన విద్యార్థులు, సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ బాల్‌రెడ్డి, సుధా కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-తుర్కయాంజల్

సీఐటీయూ అఖిల భారత 17వ మహాసభలు బెంగుళూర్‌లో జనవరి 18 నుంచి 22 వరకు జరగనున్న నేపథ్యంలో మహాసభలను విజయవం తం చేయాలని కోరుతూ సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. సీఐటీయూ అఖిల భారత కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళ వారం రాగన్నగూ డలోని సీఐటీయూ తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాడిగళ్ల భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కారిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీ లేకుండా సీఐటీయూ పోరాడు తుందన్నారు. సీఐటీయూ అఖిల భారత 17వ మహాసభలు బెంగళూరులో ఈనెల 18 నుండి 22 వరకు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ మహాస భలను విజయవంతం చేయాలని కార్మిక వర్గాన్ని సంసిద్ధులను చేయడం కోసమే జెండా ఆవిష్కరణలు చేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులతో శ్రమ దోపిడీ చేయించుకుంటూ దేశ సంపదను కార్పొరేట్, పెట్టుబడు దారులకు అప్పనంగా కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు రైతు వ్యతిరేక చట్టాలను, ప్రజా వ్యతిరేక విధానాల ను అవలంభిస్తూ ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యం లో బెంగళూరులో జరగనున్న సీఐటీయూ అఖిలభారత మహాసభలు అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నవని అన్నారు. భవిష్యత్తులో నరేంద్ర మోడీ విధా నాలపై పోరాడేందుకు మహాసభల్లో అనేక అంశాలను చర్చిస్తామని, తద్వారా పోరాటాలకు కార్మిక వర్గాన్ని సిద్ధం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి. జగదీష్, సీఐటీయూ నాయ కులు గుర్రం జంగయ్య, ఎన్.యాదయ్య, భిక్షపతి మురళి, మేతరి నవీన్ కుమార్, మంకాల రవి, వెంకటయ్య, మున్సి పల్ కార్మికులు జంగమ్మ, అండాలు, యాదమ్మ నర్సమ్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటును ప్రయివేటీకరణ, కేంద్రీకరణను వ్యతిరేకించండి

- సీఐటీయూ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరరావు



నవతెలంగాణ-మియాపూర్

కరెంట్ ప్రయివేటీకరణ, కేంద్రీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ రావు అన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో సైబరాబాద్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థను ప్రయివేటీకరించడం విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ఆర్టిజన్ కార్మికులని వెంటనే కన్వర్షన్ ఇవ్వాలని అన్నారు. అలాగే పీఆర్సీ ప్రకటించాలని, విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పీఎంఆర్ కార్మికులు పీస్ రేట్ బిల్ కలెక్టర్ వాళ్ళందరికీ మినిమం వేసి ఇవ్వాలని అన్నారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేసి హక్కుల కోసం పోరాటం చేయడానికి సైతం వెనుకడమని హెచ్చరించారు.

సైబర్ సిటీ నూతన కమిటీ ఎన్నిక

సైబర్ సిటీ అధ్యక్షులుగా వేణుగోపాల్, ఉపాధ్యక్షుడిగా అబిద్ హుసైన్, సెక్రటరీగా లెనిన్ ట్రెజరర్‌గా నగేష్‌ను ఆర్గనైజింగ్ సెక్రెటరీగా రమణ, కమిటీ మెంబర్లుగా విజయ్ రాజు లైన్స్ ఎన్నుకున్నారు.

రషీద్‌గుడలో వైద్య శిబిరం

- ప్రజల నుంచి అనూహ్య స్పందన



నవతెలంగాణ-శంషాబాద్

మండల పరిధిలోని రషీద్‌గూడ గ్రామంలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. నగరంలోని మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి సౌజన్యంతో శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంచాల రాణీరవి, ఉప సర్పంచ్ జగన్మోహన్‌రెడ్డి, చిన్న గోల్కొండ పీఏసీఎస్ చైర్మన్ బొమ్మ దవణాకర్‌గౌడ్ పాల్గొన్నారు. శిబిరంలో 150 మం దికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్న వారికి మందులు అందజేశా రు. ఈ సందర్భంగా సర్పంచ్ మంచాల రాణిరవి మాట్లాడుతూ వైద్య శిబిరం నిర్వహించిన ఆస్పత్రి యాజమాన్యా నికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైద్య శిబిరాల వలన ఎలాంటి ఖర్చు లేకుండా మనకు ఉండే శారీరక మానసిక రుగ్మతలను గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా భవిష్యత్తులో పెద్ద ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు అవసరమైన చికిత్స చేసుకోవడానికి ఉపయోగపడ తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మల్లారెడ్డి, జహంగీర్ బీ షరీఫా బేగం, అనిత, ఎంపీఓ ఉషాకిరణ్, కార్యదర్శి వినయ్ కుమార్, నాయకులు ఎం.మోహన్‌రావు, ధన్‌పాల్‌రెడ్డి లక్ష్మారెడ్డి, రాజు, సాయిలు, అంజయ్య, కృష్ణ, శివ వైద్య శిబిరం నిర్వాహకులు డాక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుపై సమీక్ష

నవతెలంగాణ-గండిపేట్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్ అన్నారు. మంగళ వారం గండిపేట్, శంషాబాద్ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వైద్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధికా రులు, ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేసి కంటి వెలుగు కార్య క్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. డీఎంహెచ్ఓ స్వజన, మున్సి పల్ ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

నిరుపేద దళిత మహిళ ప్లాటు ఆక్రమించిన విలేకరి

- న్యాయం చేయాలంటూ వేడుకుంటున్న బాధితురాలు
- విచారించి చర్యలు తీసుకుంటాం
- తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-శంషాబాద్

నిరుపేద దళిత మహిళకు కేటాయించిన ఇందిరమ్మ ఇంటి స్థలాన్ని ఓ విలేఖరి దౌర్జన్యంగా ఆక్రమించి ఫ్రీ కాస్ట్‌తో ఇల్లు నిర్మించుకున్నాడు. సర్వే నెంబర్ ఒకటి అయితే నిర్మాణం మరోచోట ఆక్రమించి దౌర్జన్యానికి దిగిన విలేఖరి తీరుపై సర్వత్ర చర్చనీయాంశం అవుతున్నది. పైగా తన వద్ద అన్ని అనుమతులు ఉన్నాయంటూ బుకాయించే ప్రయత్నం కూడా జరుగుతున్నది. ఈ సంఘటన శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని ఇంద్రారెడ్డి కాలనీలో తాజాగా వెలుగు చూసింది. తనకు న్యాయం చేయాలనీ కోరు తూ బాధిత దళిత మహిళ నిర్మల మంగళవా రం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద తనకు జరిగిన అన్యాయాన్ని గురించి మీడియాకు వివరించింది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ నివసిస్తున్న నిర్మల అనే దళిత మహిళ శంషాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో స్వీపర్‌గా పనిచేస్తున్న ది. ఆమె తల్లి ఎన్. నర్సమ్మను నిరుపేదగా పరిగణించి 1986 ఆగస్టులో శంషాబాద్‌లోని ఇంద్రారెడ్డి నగర్ కాలనీలో 121 చదరపు గజాల ఇంటి స్థలాన్ని సర్వేనెంబర్ 351 - 352 లలో కేటాయించింది. నిరుపేదగా ఉన్న నర్సమ్మ మండల తహసీల్దార్ కార్యాలయంలో స్వీపర్‌గా పనిచేస్తూ తదనంతరం మరణించింది. ఆమెకున్న ఇద్దరు కూతుళ్లకు భర్తలు చనిపోయారు. వారికి ఇద్దరు పిల్లలు చొప్పున ఉన్నారు. ఆమె కూతురు నిర్మల తహసీల్దార్ కార్యాలయంలో స్వీపర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నది. ఈ స్థలం తనదని విలేకరి డి.కృష్ణగౌడ్ ఆ స్థలాన్ని ఆక్ర మించాడు. అధికారులు రెండేండ్ల క్రితం నిర్మా ణాన్ని కూల్చే శారు. అయితే ఆమె నిరుపేద మహిళ కావడంతో ఆ ఇంటి స్థలం రక్షణ కో సం తహసీల్దార్ కార్యాలయం అధికారులు స్వతహాగా కొన్ని డబ్బులు వెచ్చించి, ఇంటి స్థ లం చుట్టూ ఫ్రీ కాస్ట్ ప్రహరీ నిర్మాణం చేయిం చారు. అయితే సదరు విలేఖరి నిర్మలకు చెంది న ఇంటి స్థలం ఫ్రీ కాస్ట్ నిర్మాణం ఉండగానే ఆక్రమించి దానిపైనే రేకులతో ఇంటి నిర్మాణం చేశాడు. విషయం తెలుసుకున్న ఆమె ప్లాట్ దగ్గరికి వెళ్తే రెవెన్యూ అధికారులు తనకు కేటా యించారని సహచర విలేకరి సహాయంతో వేరే దగ్గర ప్లాటు చూసుకోవాలని బెదిరించాడు. నిరుపేదనైన తనకు ఉన్న ఏకైక ఆధారం ఆయన ఇంటి జాగా గుంజుకున్నారని ఆవేదనతో విలపిస్తూ రెవెన్యూ అధికారులకు తెలియజేసింది. తన ప్లాటు తనకు ఇప్పించాల ని కోరింది. ఆమెకు సంబంధించిన ఇంటి స్థలం ఆక్రమించిన విలేకరి చెప్తున్నా సర్వేనెంబర్ ఇది కాదని ఉద్దేశపూర్వకంగానే దౌర్జన్యంతో ఇక్కడ ఆక్రమించాడని అంటున్నారు. విలేకరి కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం తన పేరు మీద 1986లో ఇంటి స్థలం ఇచ్చింది. దానికి సంబంధించిన గ్రామపంచాయతీ అనుమతు లు ఉన్నాయి. ఇదే కారణంతో అక్కడ గుడిసె వేసుకుంటే రెవెన్యూ అధికారులు కూల్చివే శారు. తర్వాత కోర్టుకెళ్లి తనకు అనుకూలమైన తీర్పు వచ్చే లోపల నిర్మల అనే మహిళ కబ్జా చేసింది. ఈ విషయంలో రెవెన్యూ అధికారు లకు సంప్రదించడం జరిగింది. మున్సిపల్ అధికారులకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. శంషాబాద్ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జరిగిన సంఘటనపై విచారణ చేస్తాం. ఒకవేళ నకిలీ డాక్యుమెంట్ తేలితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.



బీజేపీ కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట వేస్తుంది

- సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్



నవతెలంగాణ-రాజేంద్రనగర్

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ సంస్థ లకు పెద్దపీట వేసి, పేద ప్రజలను పూర్తిగా విస్మరించిందని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ అన్నారు. బెంగళూరులో జరుగుతున్న అఖిలభారత సీఐటీయూ మహాసభలకు మద్దతుగా కాటేదాన్‌లోని రంగారెడ్డి జిల్లా సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ జెండాను చంద్రమోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై అఖిల భారత కమిట చర్చించబోతుందని అన్నారు. పబ్లిక్ రంగ సంస్థలను పూర్తిగా కారు చౌకగా ప్రయివేటు సంస్థలకు అమ్ముతు న్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో పోరాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను పూర్తిగా కాల రాసిందని అన్నారు. ప్రజల మధ్య మత విద్వేశాలను రెచ్చగొడుతున్న ఈ బీజేపీ ప్రభుత్వానికి రాబోయే రోజులలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జీఎం కురుమయ్య, డి. ప్రేమాజీ, సీఐటీయూ మండల కన్వీనర్ జీఎం గట్టయ్య, మండల నాయకులు జంగయ్య, గాలయ్య, రాజు, రాజేష్, నాగేష్ పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT : AT IBRAHIMPATAN
O.S. No. 480 of 2022

BETWEEN:-
Dayyala Komaraiah & others ...Plaintiff
AND
Smt. Chitte Andalu & others ... Defendants

To,
1) Smt. Chitte Andalu W/o Jangaiah, Age: 51 years, Occ: Agriculture R/o H.no. 2-10, Rachuloor Vg, Kandukur Mandal, R.R Dist-501359
2) Smt Aava Anjamma, W/o Narasimha, Age: 48 years, Occ: Agriculture, R/o H.no.1-100, Sigiripuram Vg, Maheshwaram Mdl, R.R. Dist- 501359
3) The Tahsildhar-cum-Jt. Sub Registrar, Kandukur Vg, Kandukur Mdl, R.R. Dist
4) All concerned ... Defendants No 1 to 4

The above named Plaintiffs have filed the above suit for Declaration to declare them as the legal heirs of the deceased Dayyala Jangaiah, S/o Ramaswamy in respect of agricultural land bearing Sy No 146/2 admeasuring Ac 3-09 gts, situated at Rachaloor Village, Kandukur Mandal, RR Dist and the same has been posted on 07-02-2023. If anybody is having any objection in declaring the above named Plaintiffs as legal heirs of the deceased Dayyala Jangaiah, may file their objections on the above said date and in the above said court.

By the orders of the Court.
G Chandra Shekhar Reddy
Advocate
Plot No 66, RTC Colony, Champapet, Hyderabad-79.
Mob: 9391118889

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE, CHEVELLA AT : CHEVELLA
I.A.NO.612 OF 2015
IN
O.S.No.110 OF 2005

Between;
Ravula Hanmanthu @ Hanmaiah (Died per LR'S) & others ...PETITIONERS/PLAINTIFFS
Vs.
Ravula Chandraiah (Died per LR'S) and others ...RESPONDENTS/DEFENDANTS

To,
1.Smt. Dandu Paavani W/o D. Balraj, aged about 27 years, Occ: House wife, R/o H.No 3-34/A, Gachibowli Siddiq Nagar. Sherilingampally Mandal, R.R.Dist
2.Smt. Bavikadi Vanaja W/o Srisailam, aged about 30 years, Occ House wife, R/o Polkampally village, Pargi Mandal, R.R.Dist.
...RESPONDENTS 23 & 24 / PROPSED DEFENDANTS 23 & 24

Madam,

Please take notice that the above named Petitioners/Plaintiffs have filed the above suit for declaration, possession and rectification of entries against Respondents /Defendants in respect of plaint schedule described agricultural land in an extent of Ac 2.06 gts in Sy.No.281 (281/AA1 adm. Ac. 1.03 gts and 281/AA2adm. Ac. 1.03 gts) of Tadlapally village, Shabad Mandal, Ranga Reddy District. The Petitioners have filed an application under Order 1 Rule 10 of CPC to implead you as Defendants 23 & 24 in the above suit. The said application is posted to 18.01.2023 for your appearance.

Therefore, make it convenient to be present yourself either in person or through authorized agent before the above mentioned Court at 10.30 A.M. on 18.01.2023. Otherwise, the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)
P. RAM REDDY
Advocate
Plot No.5, M.L.A. & M.P.s Colony, Road No. 10-C, Jubilee Hills, Hyderabad.Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE VIII ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT, AT L.B. NAGAR.
I.A.No. 471 OF 2022
IN
OS.No. 859 of 2017

Between:-
Md. Ali Khan and other's, ...Petitioners/ Plaintiffs
AND
Hameeda Begum and Other's. ... Respondents/Defendants

To,
1. M/s. Verdant Builders and Developers Pvt Ltd. Its represented by its Director Sri. J. P. Santharam S/o. Late J. Audiseshaiah, Aged about: 54 Yrs, Occ: Business, office at Flat No 302, Chakkilam residency 1-11-220 Begumpet, Hyderabad -500016.
2. Sri. Naveen Sanghi, S/o. Naresh Kumar sanghi, Aged about: 44 Yrs, Occ: Business, R/o. H.No. 8-2-331/4,Road No 3, Banjara Hills, Hyderabad-500034.
3. Mrs. Tripuram Sreedevi, W/o. T. Chinna Venkat Reddy, Aged about: 35 Yrs, Occ: Pvt service, R/o. Villa # 24 Bhavya & # 39 Alluri Meadows, White fields, Kondapur, Hyderabad-500084.
4. Sakthivel S/o. R.V. Chinnaiyan,Aged about: 45 Yrs, Occ: Employee, R/o. Plot No 70/ Flat G2, Pooja Homes,Near festival park, Kalyan Nagar-3, Hyderabad-500018.
5. Mrs. K. Mahadevi Sudha, D/o. Mr. Dantu Rama Rao,Aged about: 49 Yrs, Occ: Housewife, R/o. 9-18 Street No-1, HMTNagar, Nacharam, Hyderabad-500076.
6. Mrs. G Lakshmi Ramayasree W/o. P. Praveen Chandran,Aged about: 30 Yrs, Occ: Business, R/o. 101 Harmony heights,Road No 9 Park view Enclave, Jubilee Hills, Hyderabad-500045.
7. M/s. Tanvi Entrerprises. Rep by its Partner,Sri. K. Vishnu Vardhan Reddy, S/o. Sri. K. Janardhan Reddy,Aged about: 36 Yrs, Occ: Business, R/o. H.No. 3-86, Manchirevula Village, Ranga Reddy District-500075.
8.Mohd Gulam Habeeb S/o. Late Hameeda Begum @ Hameeda Bee,Wife of Late Mohd Gulam Nabi,,Aged about: 50 Yrs, Occ: HMWSSB Govt Servant,R/o. H.No. 16-10-122, Beside Muslim Grave yard, Old Malakpet,Hyderabad-500036.
9.Smt. Shireesha Naragoni, W/o. Sri. Jaiprakash Naragoni,Aged about: 40 Yrs, Occ: Business,R/o. Villa No 137 Legend chimes, Kokapet Village,Gandipet Mandal, Ranga Reddy District-500075.
10. Sri. Kattipally Jagadeshwar reddy S/o. Sri. Katipally deva Mallaiah,Aged about: 54 Yrs, Occ: Business, R/o. Flat No G1, H.No. 11-13-624/3/G1 ,of Bhavana Towers, Road No 3, Haripuri Colony, Saroornagar,Ranga Reddy District 500035.
11. Sri. Adavelly Venkat ramareddy, S/o. Sri. Adavelly Sudhakar Reddy,Aged about: 54 Yrs, Occ: Business, R/o. Flat No.303, Itikyal,Residency 1-2-235/241 Street No 8 Gagan Mahal Domalguda,Hyderabad.
12.Andhra Pradesh Mahesh Co-operative Urban bank Ltd,Rep byits Manager, Head office at 8-2-680/1, Road No 12,Banjara Hills, Hyderabad-500034.
13.Smt. M. Pavani, W/o. Sri. M. Vinay Kumar,Aged about: 35 Yrs, Occ: Housewife, R/o. H.No. 13-1-74/A,Rama Shankar Nagar, Ramanthapur, Hyderabad-500013.
14. Sri. Venkatesh Adicherla, S/o. Sri. Odelu Adicherla,Aged about: 30 Yrs, Occ: Employee, R/o. H.No. 8-73,Narlapur, Kalyani Khani Mandamarri, Mancherial District-504231.
15. Sri B. Surat Kumar Subudh, S/o. Sri. B. Bhaskar Rao Subudhi,Aged about: 52 Yrs, Occ: Govt Service, R/o. Flat No 2D, Divya,Mension, Kalyan Nagar, Phase - III, Moti Nagar Hyderabad-500018.
16. Sri. Kothakapu venkat reddy, S/o. Sri. K. Shiva Reddy,Aged about: 46 Yrs, Occ: Business, R/o. H.No. 1-2, Balanagar,Kethireddipalle, Mahabubnagar District -509202.
17. Sri. Chintala Venkat Pratap reddy, S/o. Late C. Konda Reddy,Aged about: 65 Yrs, Occ: Agriculture, R/o. H.No. 12-13-414/13,Street No 1, Tarnaka, Hyderabad-500017.
18.Sri. Brahmananda Reddy Baram, S/o. Sri. Baram Venkata Reddy,Aged about: 36 Yrs, Occ: Employee, R/o. 4-77 Patha Ambapuram,Village, Gurazala Mandal, Guntur District-522415.
19.Sri. Bandi Suresh, S/o. Sri. Bandipoorna Chander Rao,Aged about: 42 Yrs, Occ: Business.R/o Flat No. S/3 Maruthi Enclave,Maruthi nagar ,Panchayath Office, Pupalguda,Village,Gandipet Mandal,RR District.
20. Sri. Thondapu Sudheer, S/o. Sri. Thondapur Jagan Mohan Rao,Aged about: 50 Yrs, Occ: Business, R/o. Flat No 112, Jayabhari,Orange country, Kapil Tower, Gachibowli, Hyderabad-500032.
21. Sri. D.V.D.J. Kumar, S/o. Datla Mangapathiraju,Aged about: 38 Yrs, Occ: Business, R/o. Plot No 124, 5th phase, KPHB Colony,,Opposite HIG 11, Kukatpally, KPHB Colony, Tirumalagiri,Hyderabad-500072.
22.D.V.S. Padmakanth, S/o. Datla Mangapathiraju,Aged about: 33 Yrs, Occ: Business, R/o. Plot No. 124,5th phase, KPHB Colony,Opposite HIG 11, Kukatpally, KPHB Colony, Tirumalagiri, Hyderabad-500072.
23.Mr. Dantuluri Surya Phanivarma, S/o. Mr. Dantuluri Ranga Raju,Aged about: 52 Yrs, Occ: Business, R/o. 3-4-10/72, Brindavan,Enclave, near Bolaram Railway Station, Bolaram, Hyderabad-500010.
24.Mr. Hassanuddin, S/o. Late Ameeruddin,Aged about: 70 Yrs, Occ: Business, R/o. H.No. 17-3-325/6/2, Murtuza Nagar,Yakutpura, Hyderabad-500023.
25.Smt. Kanuganti Jyothi, W/o. Sri. Kanuganti Kishan,Aged about: 59 Yrs, Occ: Business,R/o. of Plot No 690, Naveen Nagar Colony,Hyderabad-500004.
26.M/s. V.R. Enterprises, Rep by(i) Sri. Guddantiuma Maheswara Rao S/o. late G. Nagabhushanam,Aged about: 79 Yrs, Occ: Business,R/o. of Flat No. 405 Dhruva -1, Srinivasa Village,Opposite Mahboob House Grand Garden, Yousufguda, Hyderabad-500045.
27.Smt. Guddanti Anasuya W/o. Sri. Guddanti Uma Maheswara Rao,Aged about: 65 Yrs, occ: Business,R/o. of Flat No 405, Dhruva - 1, Srinivasa Village,Opposite Mahboob House Grand Garden, Yousufguda, Hyderabad-500045.
28.Sri. Venkata Ramana Guddanti S/o. Sri. Guddantiuma Maheswara Rao,Aged about: 52 Yrs, Occ: Service,R/o. of Flat No 405, Dhruva - I, Srinivasa Village,Opposite Mahboob House Grand Garden, Yousufguda, Hyderabad-500045.
29.Dr. Guddanti Srinivas S/o. Sri. Guddanti Uma Maheswara Rao,Aged about: 53 Yrs, Occ: Doctor,R/o. H.No. 78-16-7, Dhanalaxmi Textiles Street,Ramalayam Junction, Syamala Nagar, Rajamahendravaram(Urban) East Godavari District -533103, Andhra Pradesh.
30.Smt. Vangara Bhanumati, D/o. Sri. Guddanti Uma Maheswara Rao,Aged about: 48 Yrs, Occ: Service,R/o. 150, Wellington Dr. Bloomingdale, IL-60108.
31.Sri. C.S.S. Prasada Rao, S/o. Sri. C. Subramanyam, Aged about: 65 Yrs, Occ: Authorized Officer,Indian Bank, Zonal office, 3-6-365, 4th Floor, Liberty Plaza Himayathnagar, Hyderabad-500029.
32.Sri, L. Papi Reddy, S/o. Sri. L. Narayan Reddy,Aged about: 46 Yrs, Occ: Business, R/o. H.No. 4-15, Manchirevula Village, Gandipet Mandal,Ranga Reddy District -500075.

It is intimated that the above IA. No. 471/2022 in OS.NO. 859/2017 on the file of Hon'ble VIII Addl. District Judge, R.R. District against the respondents/defendants herein for Under Order 1 Rule 10 R/W Rule 28 Section 151 of CPC.

Please take notice that the petitioners/plaintiffs has filed the IA.No 471/2022 in OS.No.859/2017. The said application is posted on 19-01-2023 for your appearance and reply if any, please make it convenient to appear before the Court of Hon'ble VIII Addl. District & Sessions Judge, R.R.District either personally or through advocate at 10:30 AM 19-01-2023 or else the matter will be decided in your absence in accordance with law

(BY ORDER OF THE HON'BLE COURT)
P. Chandrasekhar,J. Srinivas Yadav
Advocates
Having office at Flat No. G-1,Laxmi Residency, Barkatpura Hyderabad (M) 7997242905,9848933667

IN THE COURT OF THE HON'BLE VIII ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT, AT LB. NAGAR.
I.A.No. 472 OF 2022
IN
OS.No. 859 of 2017

Between:-
Md. Ali Khan and other's ....Petitioners/ Plaintiffs
AND
Hameeda Begum and Other's. ....Respondents/ Defendants.

To,
1.Ameer Shareef S/o. Late Khaja Shareef,Aged about 55 years, Occ: Business, H. No. 4-118, Manchirevula Village,Gandipet Mandal, Ranga Reddy District.
2.Smt. Shareefa Bee W/o. Late Md. Ali,Aged about 60 years, D/o. Late Khaja Shareef H. No. 4-118, Manchirevula Village Gandipet Mandal,Ranga Reddy District.
3.Smt. Ahmedi Begum W/o. Syed Shareef,Aged about 58 years D/o. Late Khaja Shareef,H. No. 4-118, Manchirevula Village,Gandipet Mandal, Ranga Reddy District.
4.Smt. Shanaz Begum W/o. Md. Babumiya,D/o. Late KhajaShareef aged about 56 years,H. No. 4-118, Manchirevula Village,Gandipet Mandal, Ranga Reddy District.
5.Smt. Munee Begum W/o. MA Nayeem,Aged about 50 years, D/o. Late Khaja Shareef H. No. 4-118, Manchirevula Village Gandipet Mandal,
6.Smt. Najma Begum W/o. Late Hussain Shareef,Aged about 57 years, H. No. 4-118, R/o.Manchirevula Village Gandipet Mandal, Ranga Reddy District.
7.Ghouse Shareef S/o. Late Hussain Shareef,Aged about 36 years, H. No. 4-118, Manchirevula,Village, Gandipet Mandal, Ranga Reddy District.
8.Md. Naseer Shareef S/o. Late Hussain Shareef,Aged about 28 years, H. No. 4-118 Manchirevula,Village Gandipet Mandal, Ranga Reddy.
9.Smt. Naseema Begum D/o late Hussain Shareef,Aged about 25 years, H. No. 4-118 Manchirevula,Village Gandipet Mandal, Ranga Reddy.
10.Smt. Habeeba Begum W/o. Late Osman Shareef,Aged about 55 years, H. No. 4-118, Manchirevula Village, Gandipet Mandal, Ranga Reddy District.
11.Nazima Begum D/o late Osman Shareef,Aged about 24 years, H. No. 4-118, Manchirevula Village, Gandipet Mandal, Ranga Reddy District.
12.Rabia Begum D/o late Osman Shareef,Aged about 23 years, H. No. 4-118, Manchirevula,Village, Gandipet Mandal, Ranga Reddy District.
13.Smt. Qamar Begum W/o. Md. Shareef,D/o. Late Jahangir Shareef aged about 58 years,H. No. 1-60 Near Hanuman Temple, Grama Panchayat Office Himayath Sagar Village Gandipet Mandal, Ranga Reddy District.
14.Smt. Anees Begum W/o. Atiq Ali Khan,D/o. Late Jahangir Shareef aged about 55 years,H. No. 2-8, Near Hanuman Temple, Grama Panchayat Office Himayath Sagar Village Gandipet Mandal, Ranga Reddy District.
15.Md. Khalid H/o. Late Kanees Fatima,D/o. Late Jahangir Shareef aged about 57 Years H. No. 2-7, Near Hanuman Temple,Grama Panchayat Office Himayath Sagar Village Gandipet Mandal, Ranga Reddy District.
16. Yasmeen Sana D/o Md Khalid,Aged about 25 years, H. No. 2-7,Near Hanuman Temple, Grama Panchayat Office HimayathSagar,Village Gandipet Mandal, Ranga Reddy District.
17.Mohd Mateeen S/o Md Khalid,Aged about 22 years, H. No. 2-7, Near Hanuman Temple,Grama Panchayat Office Himayath Sagar Village Gandipet Mandal, Ranga Reddy District.
18. Fatima Begum W/o. Late Ahmed Shareef,Aged about 62 years Occ: household, H. No. 4-117 Manchirevula Village, Gandipet Mandal, Ranga Reddy District.
19. Akram Shareef S/o. Late Ahmed Shareef,Aged about 49 years Occ: Business, H. No. 4-117 Manchirevula Village,Gandipet Mandal, Ranga Reddy Distr
20. Akber Shareef S/o. Late Ahmed Shareef,Aged about 40 years Occ: Business, H. No. 4-117 Manchirevula Village,Gandipet Mandal, Ranga Reddy District.
21. Afzal Shareef S/o. late Ahmed Shareef,Aged about 38 years Occ: Business, H. No. 4-117 Manchirevula,Gandipet Mandal, Village Ranga Reddy District.
22. Azam Shareef S/o. Late Ahmed Shareef,Aged about 35 years Occ: Business, H. No. 4-117 Manchirevula Village,Gandipet Mandal, Ranga Reddy District,
23.Md. Afsar Shareef S/o. Late Ahmed Shareef,Aged about 25 years Occ: Business, H. No. 4-117 Manchirevula Village,Gandipet Mandal, Ranga Reddy District.
24.Rasheeda Begum W/o. Mohd. Zakiuddin,D/o. Late Ahmed Shareef Aged about 50 Years, H. No. 4-108/2 Beside AS Function Hall Manchirevula Village, Gandipet Mandal, Ranga Reddy District.
25. Rehana Begum @ Rehana Fatima W/o. Shaik Farooq,D/o. Late Ahmed Shareef Aged about 35 years,H. No. 12-2-361 Syed Ali Guda, Murad Nagar Mandal Asifnagar, Pin Code 5000 28.
26.Rizwana Begum D/o. Late Ahmed Shareef,Aged about 30 years H. No. 4-117 Manchirevula Village Gandipet Mandal, Ranga Reddy District.
27.Md. Zikariya @ Md.Mahboob S/o. Late Md. Ismail,Aged about 58 years, H. No. 22-6-997/1 Irani Galli Charminar,Hyderabad.
28. Smt. Sayeeda Begum W/o. Late Md. Abdul Wahab,D/o. Late Md. Ismail aged about 65 years,Irani Galli Charminar, Hyderabad.
29 Smt. Wajeeda Begum D/o Late Md. Ismail,Aged about 60 years, H. No. 22-6-997/1 Irani Galli, Charminar,Hyderabad.
30.Sajida Sultana @ Anjum Begum W/o. Akram Shareef,Aged about 46 years H. No. 4-117 Manchirevula,Village Gandipet Mandal, Ranga Reddy District.
31.Sri. N. Ravindranath. Reddy S/o. N. Raghava Reddy,Aged about 42 years, Occ: Business R/o. Bungalow No.34. Villa Green layout Gandipet Village Gandipet MandalR.R. District.
32. Sri Venkateshwar Reddy S/o. S.L.Narayana Reddy,Aged: 46 years, Occ: Business, R/o. H.No. 150/1, Satsang Colony, West Maredpally,Secunderabad.
33. Smt.G.Pushpalatha W/o. Sri.G.Mallikarjun,Aged: 47 years, Occ: Housewife, R/o.H.No.381, Jawahar Nagar, Chikkadpally, Hyderabad.
34.Smt. S.Mallika Rani W/o. Lt. Col.S.Raja Gopal,Aged: 50 years, Occ: Business, R/o. H.No. 157/1/P Gunrock Enclave, Phase II, Secunderabad.
35. Sri. Borra Madhu Sudhan S/o. B.Chandrashekar Rao,Aged: 46 years, Occ: Service, R/o. H.No.649, Sri Madhura Naveen Nagar,Khairtabad, Hyderabad.
36. Sri.Palla Surya Babu S/o. Venkata Subbaiah,Aged: 52 years, Occ: Business, R/o.H.No.4/930-UP, Sree Ram Nagar, Poddutur, Kadapa District. A.P
37.Sri.Puvvadi Chandrashekar S/o. P.Srinivasulu,Aged: 57 years, Occ: Business, R/o. H.No. 15/122, R.T. Street, Guntakal, Ananthapur District, A.P.
38.Mr.SharathP.Reddy S/o. P.Srinivasa Reddy,Aged: 49 years, Occ: Software Engineer, R/o.H.No.8-3-833/122, Kamalapuri Colony, Hyderabad.
39. Ravi Raja Pinisetty S/o. late P.Srirama Murthy,Aged: 67 years, Occ: Business, R/o. Flat No.29, BBC, West End Apartments,Saligramam, Chennai-600093
40. Teegala Narsi Reddy S/o. T. Shamba Reddy,Aged: 63 years, Occ: Business,R/o. Flat No.301, Meghana Residency,At H.NO.6-3-345/1, Banjarahills, Road No. 1, Hyderabad.
41.Palla Surya Babu S/o. late Palla Venkata Subbaiah,Aged: 50 years, Occ: Business, R/o.H.No.4/930, Geethashram Street, Sree Ram nagar, Proddutur, Kadapa District, A.P.
42.Dr.Bandaru Vijaya Gowri D/o. Dr.Bandaru Shiva Ramulu,Aged about: 45 years, Occ: Doctor,R/o. D-02, Golden Enclave, Old Airport Road, Banglore North, Bangalore, Karnataka State-560017.
43.M.Moses S/o. Sri.Pochappa Aged: 63 years, Occ :Retd,R/o.H.No.Ms-57, Malakpet, Hyderabad
44. K.Karunakar Reddy S/o.late k.Janardhan Reddy,Aged: 59 years, Occ: Business, R/o.H.No.17-1-382/N/19, Nagarjuna Colony,Champapet, Hyderabad-500079
45. Sri.Gotke Rajashekar S/o. Sri.G.Siddiramappa,Aged: 45 years, Occ: Agriculture, R/o.H.No.SRT-382, Jawahar Nagar, Chikkadpally. Hyderabad.

It is intimated that the above IA. No. 472/2022 in OS.NO 859/2017 on the file of Hon'ble VIII Addl. District Judge, R.R. District against the respondents/defendants herein for Under Order 1 Rule 10 R/W Rule 28 Section 151 of CPC.

Please take notice that the petitioners/plaintiffs has filed the IA No 472/2022 in OS.No. 859/2017. The said application is posted on 19-01-2023 for your appearance and reply if any, please make it convenient to appear before the Court of Hon'ble VIII Addl. District & Sessions Judge, R.R. District either personally or through advocate at 10:30 AM 19-01-2023 or else the matter will be decided in your absence in accordance with law

(BY ORDER OF THE HON'BLE COURT)
P. Chandrasekhar,J. Srinivas Yadav
Advocates
Having office at Flat No. G-1,Laxmi Residency, Barkatpura Hyderabad (M) 7997242905,9848933667.

మహాసభలకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు



నవతెలంగాణ-షాద్ నగర్

నేడు బెంగుళూరులో జరిగే ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభకు షాద్ నగర్ నాయకులు మంగళవారం తరలివెళ్లారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పెంటనోళ్ల నరసింహ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన నాయకులతో కలిసి చలో ఢిల్లీ జాతీయ మహాసభకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో కల్లెపల్లి బాలరాజ్ మాదిగ, రమేశ్, శ్రీకాంత్, పాండు, నాగభూషన్, మల్లేష్, రెన్నయ్య, రమేష్, శ్రీను, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడ వీరేశం



నవతెలంగాణ-కేశంపేట

నేడు కేశంపేట మండల కేంద్రంలో ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ కార్యాలయాని కాంగ్రెస్ షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వీరపల్లి శంకర్ ప్రారంభించనున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడ వీరేశం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

వికలాంగులకు రూ.వెయ్యికోట్ల బడ్జెట్ ప్రకటించాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కొనీరాజు



నవతెలంగాణ-మంచాల

వికలాంగులకు ప్రతి ఏడాది రూ.వెయ్యికోట్ల బడ్జెట్ ప్రకటించాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి జర్కొని రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన గ్యార యాదమ్మకు రూ.50 వేల వికలాంగుల రుణాల చెక్కును అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021-2022 సంవత్స రానికి గాను ప్రతీ మండలానికి ప్రభుత్వం నుంచి వికలాంగులకు రుణాలు మంజూరు చేయడం జరిగిందనీ, అందులో భాగంగానే ఆరుట్ల గ్రామానికి చెందిన గ్యార యాదమ్మకు ఇవ్వడం జరిగిందన్నారు. వికలాంగులు దుర్భ రమైన జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో రుణాల సంఖ్యను పెంచాలంటే ప్రభుత్వం ఇచ్చే వికలాంగుల బడ్జెట్‌ను పెంచాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గాయకవాడ శివాజీ, పిల్లల మర్రి ప్రభాకర్ తదితరులున్నారు.

ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా

- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-తలకొండపల్లి

తలకొండపల్లి మండలం పేద ప్రజల ఆరోగ్యానికి బీఆర్ఎస్ ప్రభుత్వం భరోసానిస్తుందనిఆ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం వెల్జాల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ నివాసంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు మాదాయిపల్లి గ్రామానికి చెందిన బుషమోని మహేశ్వరి, నీరంజన్‌కు సీఎం సహాయనిధి నుంచి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన రూ.11వేల చెక్కును అంద జేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ మూజీబుర్ రహేమాన్, రాములు, దస్తగిరి, వెంకటయ్య, సత్యం గౌడ్, శ్రీశైలం, శ్రీను, పరంజ్యోతి, చెన్నకేశవులు, సుల్తాన్, బాల్ చెన్నయ్య, సాయి పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

- నెహ్రూ యువ కేంద్ర మండల కోఆర్డినేటర్ దాదె మహేష్



నవతెలంగాణ-షాబాద్

యువత క్రీడల్లో రాణించి గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని నెహ్రూ యువ కేంద్ర మండల కోఆర్డినేటర్ దాదె మహేష్ అన్నారు. మంగళవారం కక్కులూర్ గ్రామంలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలతోనే మానసి కోల్లాసంతో పాటు, శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ ఉపసర్పంచ్ నర్సింహులు, వార్డు సభ్యులు యాదగిరి, నర్సింహులు, గ్రామస్తులు, క్రీడాకారులు, తదితరులున్నారు.

వెంకట్‌రావుపేట్‌లో ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ప్రారంభం



నవతెలంగాణ-తలకొండపల్లి

తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామపంచాయతీలో మంగళవారం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ సీజన్-2లో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి ప్రారం భించారు. అదేవిధంగా క్రీడాకారులకు టీషర్ట్స్ క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో ముందుకు సాగాలన్నారు. అదేవిధంగా యువత చేసే సేవా కార్యక్రమాలకు ఐక్యత ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి రమేష్, ఉపసర్పంచ్ రవి, వార్డు మెంబర్స్ గ్రామ పెద్దలు తిరుపతిరెడ్డి, వెంకటయ్య దశరథం, విజయ్, గ్రామ యువకులు మహేష్, ప్రకాష్, శివశంకర్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

లింగారెడ్డి సోదరులను పరామర్శించిన మంత్రి



నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండలం ఎల్వర్తి గ్రామానికి చెందిన మాజీ సొసైటీ చైర్మన్ ఏ. లింగారెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మంగళ వారం ఎల్వర్తి గ్రామంలో వారి ఇంటికి చేరుకుని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం లింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలతో మాట్లాడి వివరాలు తెలుసుకుని సానుభూతి తెలిపారు.

అంగన్‌వాడీ ఎన్‌హెచ్‌టీఎస్‌యాఫ్‌ను రద్దు చేయాలి

- అంగన్‌వాడీలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలి
- చిన్నపిల్లలకు,గర్భిణులకు పౌష్టికాహారం అందని వైనం..
- సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



నవతెలంగాణ-చేవెళ్ల

అంగన్‌వాడీ ఎన్‌హెచ్‌టీఎస్‌యాఫ్‌ను రద్దు చేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేం దర్ అన్నారు. మంగళవారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ చేవెళ్ల ప్రాజెక్టు సీడీపీవో శోభారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని 25 రాష్ట్రాల్లో ఎక్కడ కూడా ఎన్‌హెచ్‌టీఎస్‌ఆఫ్ లేదనీ, కేవలం పోషణ్ ట్రాకర్ ఆఫ్ మాత్రమే ఉపయోగి స్తున్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్‌హెచ్‌టీఎస్ యాప్ అమలు చేస్తూ అంగన్‌వాడీ టీచర్లను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ కేంద్రాలలో చిన్న పిల్లలు,గర్భిణులకు పౌష్టికాహారం ఇవ్వాలని స్థాపించారు. కానీ వాటికి నాణ్యమైన సరుకులు మాత్రం సరఫరా చేయడం లేదని దుయ్యబట్టారు. అనేక యాత్ర ద్వారా అంగన్‌వాడీ టీచర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ చెప్పారు. ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌ను తెలంగాణ రాష్ట్ర కమిటీ వ్యతిరేకిస్తూ ఆందోళనకు పిలుపునిచ్చిందని తెలిపారు. అదే విధంగా 60 ఏండ్లకు పైబడిన అంగన్‌వాడీ టీచర్లకు ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ సౌకర్యం ఈ ఎస్ఐ, పిఎఫ్ కల్పించకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయించుకుంటుయని దుయ్యబట్టారు. అంగ న్వాడి టీచర్ల సమస్యలపై జనవరి 27న సీడీపీవో కార్యా లయం ఎదుట ఫిబ్రవరి 13న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి, మార్చి మొదటివారం లో సీఎం క్యాంప్ ఆఫీస్ ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం రాష్ట్ర కమిటీ రూపొందించిందని తెలిపారు. ఈ కార్య క్రమంలో చేవెళ్ల, షాబాద్, శంకర్పల్లి, మొయినాబాద్, మండ లాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ 2023-క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



- కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రేణుక
- టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్షులు ఆంజనేయులు

నవతెలంగాణ-తలకొండపల్లి

తలకొండపల్లి మండల కేంద్రంలో మంగళవారం పాఠశాల ఆవరణంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రేణుక టీఎస్ యూటీఎఫ్ తలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో 2023-క్యాలెండర్,డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రేణుక మాట్లాడుతూ టీఎస్ యూటీఎఫ్ సంఘం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సురేష్, ఉపాధ్యక్షులు మహేష్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకులు బాల నర్సింలు, టీఎస్ యూటీఎఫ్ నాయకులు భక్యానాయక్, బాలకోటి, బిక్షపతి, రవి, వీవోటీటీ కన్వీనర్ ఎస్ఎన్ మూర్తి, యాదయ్య, రమేష్, మల్లేష్, కేజీబీవీ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-షాబాద్

రైతుల సమస్యలు పరిష్కరించాలని భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం సైబరాబాద్ ఎస్ఈ వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. విద్యుత్ అధికారులకు రైతుల సమస్యలపై పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా రైతుల రైతుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి రాజిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవరెడ్డి, జిల్లా కార్య దర్శి నారాయణరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనా రాయణరెడ్డి, రైతులు లక్ష్మణ్‌రావు, సునీతారాణి, అంజ య్య, రాం చంద్రయ్య, తదితరులు ఉన్నారు.



ప్రజలకు తాగు నీటి సమస్యలు తొలగించేందుకు బోరు

- మిర్జాగూడ గ్రామ సర్పంచ్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్‌గౌడ్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

మిర్జాగూడ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డినగర్ కాలనీలో ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా మంగళవారం బోర్ వేయించినట్టు మిర్జాగూడ గ్రామ సర్పంచ్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడమే పాలకుల లక్ష్యమన్నారు. ఈ బోరు వేయడంతో మిర్జాగూడ, ఇంద్రారెడ్డి నగర్, మీయాన్‌కాని గడ్డలోని ప్రజలందరికీ నీటి సమస్యలు లేకుండా కృషి చేశామన్నారు. ఇప్పటికే సీసీరోడ్డు,అండర్ డ్రయినేజీ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులున్నారు.

కంటి జబ్బులను నిర్లక్ష్యం చేయొద్దు

- సర్పంచ్ దర్శన్, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్యలు



నవతెలంగాణ-షాబాద్

కంటి జబ్బులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సంక పల్లిగూడ గ్రామ సర్పంచ్ దర్శన్, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్యలు అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని సంకపల్లి గూడ గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన కంటి వెలుగు పథకాన్ని విజయవంతం చేయాలన్నారు. నిరుపేదలకు కంటి వైద్యం చేయించి, వారికి చూపును కోల్పోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం మంచి పరిణా మమన్నారు. గ్రామా ల్లో చాలా మంది నిరుపేదలు కంటి సమస్యలకు వైద్య పరీక్షలు చేయించుకోరనీ, అలాంటి వారందరికీ ఈ పథకం వరమన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని, కంటి చూపును మెరుగు పరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి అరుణ, గ్రామస్తులు కాల్వ సాయికృష్ణరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కుమ్మరి శ్రీనివాస్, అరుణ, నర్సింలు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని 5 గొర్రెలు మృత్యువాత

- ఎస్ఐ రామన్‌గౌడ్

నవతెలంగాణ-మంచాల

మంచాల మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ సమీపంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వాహనం గొర్రెలను ఢీకొన్నడంతో ఐదు గొర్రెలు మృత్యువాత పడగా, మరో ఆరు గొర్రెలకు గాయాలయ్యాయి. ఎస్ఐ రామన్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కాగజఘాట్ గ్రామానికి చెందిన కసరమోనీ మల్లయ్య రోజూ మాదిరిగానే గొర్రెలకు మేత కోసం పొలాల్లోకి తీసుకెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వాహనం గొర్రెలను ఢీకొట్టడంతో ఆరు గొర్రెలు మృత్యువాత పడటంతో, మరో ఐదు గొర్రెలకు తీవ్ర గాయాల పాలయ్యాయి. దీంతో బాధితులు పోలీ సులకు ఫిర్యాదు చేయగా పంచనామా చేసి, కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రామన్‌గౌడ్ తెలిపారు. అనంతరం



బాధితుడికి న్యాయం చేయాలని ఇన్‌చార్జి పశువైద్యురాలు నాగమణి, సహాయకులు శ్రీశైలం, రాములు తదితరులు ప్రభుత్వాన్ని కోరారు.

క్రీడల్లో యువత రాణించాలి

- మత్స్య కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు పుల గాజుల జంగయ్య

నవతెలంగాణ-కందుకూరు

క్రీడల్లో యువత రాణించాలని మత్స్య కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు పులగాజుల జంగయ్య అన్నారు. కందుకూరు మండల్ మీర్ ఖాన్‌పేట్ గ్రామంలో, ప్రీమియర్ లీగ్ సీజన్-3 ప్రారంభించి, క్రీడలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతోపాటు చదువులో రాణించా



లన్నారు. టీం కాప్టెన్ పాంశం శ్రీకాంత్ యాదవ్, కాకి నర్సింహ్మ ముదిరాజ్, బొమ్మరాజు యాదయ్య, కాకి సంతోష్ కుమార్,కాకి రవిందర్ ముదిరాజ్, గండు శేఖర్, మద్ది శ్యామ్ సుందర్, కాకి నవీన్, చిర్ర మహదర్,ప్రభాకర్ పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకూ పోరాడుతాం

- న్యాయం చేయమని ఆర్డీవోను అడిగితే పోలీసులతో అరెస్టు చేయించడమేమిటీ?
- మాకు వచ్చే పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలి
- అక్రమార్కులకు కొమ్ముకాయొద్దు
- చందన్‌వెల్లి భూ నిర్వాసితులు
- 164 వ రోజులకు చేరుకున్న నిరహార దీక్ష



నవతెలంగాణ-షాబాద్

న్యాయం జరిగే వరకు పోరాడుతామని చందన్వెల్లి భూనిర్వాసితులు అన్నారు. భూపరిహారం కోసం చందన్వెల్లి భూనిర్వాసితులు చేపడుతున్న ఆందోళన మంగళవారం 164వ రోజుకూ చేరుకుంది. తమకు న్యాయం చేయమని ఆర్డీవోని అడుగుతే పోలీసులకు చెప్పి అరెస్టు చేయిం చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం చేయమని అడి గితే పోలీస్ స్టేషన్‌లో పెట్టించిన ఘనత చేవెళ్ల ఆర్డీవోకే దక్కుతుందన్నారు. అక్రమార్కుల కొమ్ముకాస్తూ అర్హులైన రైతులను ఇబ్బందులు పెట్టడం బాధాక రమన్నారు. ఇప్ప టికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అర్హులైన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసు కోవాలని కోరారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరా డుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భూని ర్వాసితుల సంఘం అధ్యక్షులు నీరటి ఆంజనేయులు, సభ్యులు అనంతం, రాంబాబుగౌడ్, భూషన్, నర్సింహులు, ఎల్లేష్, బుగ్గమ్మ, బాలమ్మ, సుగుణమ్మ, చావలి, చంద్రయ్య, శోభ, జంగయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతోనే ఏదైనా సాధ్యం



- క్రీడలతో స్నేహభావం పెంపొందింపు
- ఎంపీపీ వై రవీందర్ యాదవ్

నవతెలంగాణ-కేశంపేట

అంకితభావం, ఓర్పు పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఏది ఉండదని ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ అన్నారు. మంగళవారం కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్‌పీఎల్ (నిర్దవెల్లి ప్రీమియర్ లీగ్) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీతోపాటు జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. లాంచనప్రాయంగా జ్యోతిని వెలిగించి వారు క్రికెట్ పోటీలను ప్రారం భించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎంపీపీ మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. క్రీడలలో గెలుపు ఓటమిలు సహజమేనని, వాటన్నింటినీ అధిగమిస్తూ, సాధన చేస్తూ క్రీడల్లో రాణిస్తే అంతర్జాతీయ ఖ్యాతి లభిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పల్లెల్లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేయించారని వెల్లడించారు. మారుమూల గ్రామాలలోని మట్టిలోని మాణిక్యలాంటి క్రీడాకారులను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలు ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నిర్దవెల్లి గ్రామ సర్పంచ్ పార్వతమ్మ వెంకటయ్య,ఎంపీటీసీ కిష్టమ్మ, ఉప సర్పంచ్ సిలివేరు మల్లయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ పల్లాటి కృష్ణయ్య, కేశంపేట సర్పంచ్ తలసాని వెంకటరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పాము అంజిరెడ్డి, బీఆర్ఎస్ కేశంపేట మండలాధ్యక్షులు మురళీధర్ రెడ్డి, షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మీనారాయణగౌడ్, కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, షాద్ నగర్ గ్రేడ్-1 శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పల్లాటి సురేందర్, నాయకులు పర్వత్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, నారాయణరెడ్డి, సుధాకర్, నిరంజన్, ఫైజల్ ఖాన్, దిద్దెల జంగయ్య, మహేందర్, క్రీడాకారులతోపాటు పాల్గొన్నారు.



రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



- టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.శివారెడ్డి
- సర్దార్‌నగర్‌లో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-షాబాద్

ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు దోహదపడతాయని ఈ సభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి శివారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సర్దార్‌నగర్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీ ఎఫ్ మహాసభల వాల్ పోస్టర్‌ను ప్రధానోపాధ్యాయులు జంగయ్య ఆవిష్క రించారు. అనంతరం సంఘం నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 13,14 తేదీల్లో సాగర్ రోడ్ మన్నె గూడ చౌరస్తాలోని బీఎం ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వ హిస్తున్న టీఎస్ యూటీఎఫ్ మహాసభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సభలకు మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో నాయకులు గోవింద్, సుశీల, రోహినా మోయిన్, సురేఖ, భారతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల ప్రారంభోత్సవాలకు మంత్రికి ఆహ్వాన పత్రిక

నవతెలంగాణ-మహేశ్వరం

ఈనెల 12,13వ తేదీల్లో మహేశ్వరం మండల పరిధిలోని పెండ్యాల హై స్కూల్ రామచంద్ర కూడా చౌరస్తాలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభోత్సవానికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసినట్టు బీఆర్ఎస్ మండలాధ్యక్షులు అంగోతు రాజు నాయక్ కోరారు. మంగళవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మంత్రి నివాసం వెళ్లి, ఆమెకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నవభారతి యూత్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్నట్టు తెలిపారు. మండల, జిల్లా స్థాయి క్రీడాకారులు అభిమానులు పాల్గొనాలని



కోరారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల సర్పంచ్ సంధ్య రాజేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు హనుమగల చంద్రయ్య, హనుమంత్ రెడ్డి ,ఉపసర్పంచ్ గౌస్, కరుణాకర్,ఉపాధ్యక్షులు మానేయ ,ఎండి తండా సర్పంచ్ రాజు నాయక్, ఏకుల రాములు ,మోతిలాల్, షరీఫ్, కుమార్, అనిల్ , తదిదారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామానికి చెందిన మాల ఇస్తారి కొన్ని రోజులు అనారోగ్యంతో బాధ పడుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం ఏ. రాజేందర్‌రెడ్డి ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ స్పందించి తక్షణమే రూ.3 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీనిచ్చారు. అనంతరం వెంకట్రా వుపేట్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన బోదాస్ శ్రీను బొదశు జంగయ్య ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్





ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పీటీసీ వెంకటేష్ ద్వారా సిమెంట్ అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన బొదశు జంగయ్య కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధాకర్, సింగిల్ విండో డైరెక్టర్ బండేలా రఘు వర్ధన్‌రెడ్డి, శ్రీరామ్, కృష్ణయ్య, చెన్నయ్య, పాండు, భక్తి రఘు, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాంలు, ఉపసర్పంచ్ ఎం.రవి,సురేందర్, వెంకటయ్య, వార్డు సభ్యులు పాండు, రాములు, జంగయ్య, శంకర్, టి.రవి పాల్గొన్నారు.

మల్లి వెంకటేశ్‌కు అంబేద్కర్ జాతీయ అవార్డు



నవతెలంగాణ-షాబాద్
అంబేద్కర్, పూలే ఆశయాలకు అణుగుణంగా ముందుకు సాగుతున్న నాగరకుంట గ్రామానికి చెందిన మల్లి వెంకటేశ్‌కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు దక్కింది. మంగళవారం నగరంలో బహుజన సాహితి అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డును అందజేశారు.దీంతో వెంకటేశ్‌ను పలువురు అభినందించారు.

ఘనంగా ఎల్లమ్మ బోనాలు



నవతెలంగాణ-చేవెళ్ల
చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ నగరకాలనీలో ఎల్లమ్మ బోనాలు పండుగ మంగళవారం ఘనంగా జరిగింది. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు యువకుల కేరింతలతో ఘనంగా బోనాల ఊరేగింపు జరిగింది. మహిళా భక్తులు బోనాలతో ఆలయానికి చేరుకుని ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అన్ని వర్గాల వారికి అండగా ఉంటా

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి
- ఎక్వాయిపల్లి గ్రామ యువతకు క్రికెట్ కిట్ పంపిణీ



నవతెలంగాణ-ఆమనగల్
రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి అండగా ఉంటానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కడ్తాల్ మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన యువ క్రీడాకారులకు జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, ఆమనగల్ వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు జోగు వీరయ్య తదితరులతో కలిసి గోలి శ్రీనివాస్ రెడ్డి క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతి,యువకుల్లో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి తనవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ తలకొండపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు నాగిళ్ళ తిరుపతయ్య, చలిచీమల సతీష్, సుమన్ నాయక్, కుమార్, అంజి నాయక్, వినోద్ నాయక్ పాల్గొన్నారు.

మహిళలు వ్యాపార రంగంలో రాణించాలి

- డీఆర్‌డీఏ,డీపీఎం ఫాము శేఖర్



నవతెలంగాణ-కేశంపేట
మహిళలు వ్యాపార రంగంలో రాణించి, భవిష్యత్తు కాలంలో మరింత అభివృద్ధి చెందాలని డీఆర్ డీఏ డీపీఎం ఫాము శేఖర్ అన్నారు.మంగళవారం కేశంపేట మండల మహిళా సమాఖ్య ఆవరణలో ఈసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డీఆర్ డిఏ డీపీఎం హాజరై, మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు వ్యాపారాలలో రాణించాలన్నారు. భూతల్లి మహిళా రైతు ఉత్పత్తి కంపనీ లిమిటెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయడం ద్వారా ఎఫ్‌పీసీకి లాభం రాకున్నా రైతులకు మేలు జరిగిందన్నారు. రబి సీజన్‌లో రైతుల దగ్గర కూరగాయలు కొనడానికి సమాయత్తం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యదర్శి సుగుణమ్మ,ఉపాధ్యక్షురాలు చిట్టి, భూతల్లి ఎఫ్‌పీసీ చైర్మెన్ విజయ, వైస్ చైర్మెన్ చంద్రకళ, మండల ఏపీఎం భగవంతు, సీబీవో ఆడిటర్ యాదగిరి, స్త్రీనిధి మేనేజర్ మహేష్, సీసీలు రామచంద్రయ్య, మల్లేష్ ,జంగయ్య, యాదయ్య, తిరుపతమ్మ, నర్సింహా వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శిలు ఉన్నారు.

రోడ్డు ప్రమాద బాధితునికి ఐక్యత ఫౌండేషన్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఆమనగల్
మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన గండికోట యాదయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికిగురై చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మంగళవారం బాధితునికి సానుభూతిని తెలిపి తన ఫౌండేషన్ ద్వారా అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు స్థానిక నాయకులతో అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, ఫౌండేషన్ సభ్యులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తల్లోజు సత్యం, కృష్ణయ్య యాదయ్య, భాస్కర్, సత్యనారి, సురేష్, తిరుపతయ్య, వెంకటయ్య నవీన్, దశరథం, శివ, మహేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల విద్యార్థులకు వాలీబాల్, టెన్నిస్, క్రికెట్ కిట్లు అందజేత



నవతెలంగాణ-కందుకూరు
కుంచకూరి జనార్దన్ గుప్తా జ్ఞాపకార్థం ఆయన కుమారులు రాఘవేంద్ర మెడికల్ షాప్, హేమ స్టేషనరీ యజమానులు కుంచకూరి వెంకటేశ్వర్లు గుప్తా, సత్యనారాయణ గుప్తా మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు, స్పోర్ట్స్ మెటీరియల్, వాలీబాల్, టెన్నిస్ కిట్లు, క్రికెట్ కిట్లు, వాలీబాల్ నెట్లు వస్తువులు అందజేశారు. ప్రతి ఏడాది, తమ తండ్రి జ్ఞాపకార్థం, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, జనరల్ సెక్రెటరీ జంగారెడ్డి, ఏటీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందటి శ్రీ రాము, ఏపీపీ కందుకూరు టౌన్ కార్యదర్శి సాయి కిరణ్,ప్రకృతి కుటీర్ ఆశ్రమ నిర్వాహకులు చిన్మాయనంద స్వామీజీ, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

2008 డీఎస్సీ బాధితుల కల నెరవేరేనా?

- ఆశతో ఎదురుచూస్తున్న డీఎస్సీ అభ్యర్థులు
- కరుణ చూపని రాష్ట్ర ప్రభుత్వం
- ఉద్యోగం కోల్పోయామని ఆవేదన
- కూలీలుగా మారిన మైనం
- రాష్ట్రవ్యాప్తంగా 1200 మంది ఉద్యోగం కోల్పోయిన పరిస్థితి
- మండల వ్యాప్తంగా 15 మంది పైగా డీఎస్సీ బాధితులు
- హైకోర్టు తీర్పును అమలు చేయాలని: బాధితుల డిమాండ్



నవతెలంగాణ-యాచారం
2008 ఏడాదిలోని ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో సెకండరీ గ్రేడ్ టీచర్ నియామకాల్లో బీఈడీ, డీఈడీ అభ్యర్థులకు కామన్ అర్హతగా అప్పటి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో నోటిఫికేషన్ అనంతరం 58 రోజుల్లో 2009 సంవత్సరంలో జీవో నెంబర్ 28 ద్వారా డీఈడీ వారికి 30 శాతం, 70 శాతం బీఈడీ అభ్యర్థులకు రిజర్వేషన్ కనిపిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం ఈ నోటిఫికేషన్లో ఎస్జిటి పోస్టుకు అర్హత సాధించిన 1200 మంది బీఈడీ అభ్యర్థులు అర్హత కోల్పోయి రోడ్డున పడ్డారు. మండల పరిధిలోని 15 మందికి పైగా ఎస్‌జీటి పోస్టును కోల్పోవడం జరిగింది. మీరంతా కలిసి అనేకసార్లు కోర్టును ఆశ్రయించిన తీర్పు బీఈడీ అభ్యర్థులకే అనుకూలంగా వచ్చింది. అప్పటినుంచి జాబులు కల్పించాలని ప్రభుత్వం పైన ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు. సంబంధిత మంత్రికి, ఎమ్మెల్యేలు రాజకీయ నాయకులకు తమకు న్యాయం చేయాలని అనేకసార్లు మెమొరండాలు అందజేశారు. 2016లో రాష్ట్ర ముఖ్యమంత్రి బాధితులను ఉద్దేశించి అందరికీ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటన కూడా చేశారు. సీఎం హామీ నీటి మూటగా మారిందని బాధితులు ఆవేదన చెందుతున్నారు. ఎవర్ని సంప్రదించగా తమకు న్యాయం జరగడం లేదని గోడును వెల్లబోసుకుంటున్నారు. 2022 సంవత్సరంలో రాష్ట్ర హైకోర్టు డీఎస్సీ బాధితులకు వెంటనే జాబులు కల్పించాలని తీర్పును వెలువరించింది. ఈ హైకోర్టు తీర్పు వచ్చి 100 రోజులు గడుస్తున్న తమకు ఉద్యోగ అవకాశం కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందని బాధితులంతా ఆందోళన చెందుతున్నారు. సీఎం కేసీఆర్ తమ పట్ల కరుణించి ఆధారంగా ఉద్యోగాలు కల్పించాలని వారంతా కోరుతున్నారు.

జాబురాక ఆర్థికంగా ఎంతో నష్టపోయాం



జాబ్ కోసం రాత్రి, పగలు ఎంతో శ్రమించి చదివాం. 2008 డీఎస్సీలో ఉద్యోగం కోసం అర్హత సాధించాం. 2009 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 28తో తనకు జాబు రాలేదు. అన్ని విధాల ఉద్యోగానికి అర్హత సాధించినా జాబు ను కోల్పోయాం. అప్పటినుంచి ఉద్యోగం వస్తదనే ఆశతో ఎదురు చూస్తున్నాం. జీవనం కోసం రోజు కూలిగా మారి పనిచేస్తున్న. ప్రభుత్వం తమకు ఉద్యోగం కల్పిస్తుందనీ ఆశతో ఎదురు చూస్తునం. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించాలి.

హైకోర్టు తీర్పును ప్రభుత్వం అమలు చేయాలి



2008 డీఎస్సీ,ఎస్‌జీటీ ఉద్యోగానికి అర్హత సాధించిన బీఈడీ అభ్యర్థులకు ప్రభుత్వం వెంటనే ఉద్యోగం ఇవ్వాలి. 13 ఏండ్ల తర్వాత హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం అమలు చేసి తమకు ఉద్యోగం ఇవ్వాలి. దీంతో తమ జీవితాలు చిన్నా భిన్నమయ్యాయి. ఉద్యోగం కోసం మంత్రులకు, ఎమ్మెల్యేలకు, రాజకీయ నాయకులకు ఎన్నోసార్లు మెమోరండం అందజేసినా స్పందించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం హైకోర్టు తీర్పును అమలు చేసి,తమకు ఉద్యోగం కల్పించాలి.

గడ్డం రవి డీఎస్సీ బాధితుడు మేడిపల్లి

హామీలు నెరవేర్చాలి



13 ఏండ్లుగా తనకు ఉద్యోగం వస్తదని ఎదురు చూస్నా. 2016 వరంగల్ సభలో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటను అమలు చేస్తారని ఆశతో ఉన్నాం. హైకోర్టు తీర్పు వచ్చి వంద రోజులు గడుస్తున్నా తమ సమస్య పరిష్కరించడం లేదు. ఆ బాధను ఎవరికీ చెప్పాలి. ఉద్యోగం రాక ఎన్నో ఇబ్బందులు పడుతున్నాం. ఆర్థికంగా ఎంతో నష్టపోయాం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీలో ఎస్‌జిటి పోస్టులకు బాధితులందరికీ ప్రభుత్వం వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలి.

దార జంగయ్య డీఎస్సీ బాధితుడు చిన్నతుండ్ల

పాఠాలు శ్రద్ధగా వింటేనే శాశ్వతంగా గుర్తుంటాయి



- సీఐ జాల ఉపేందర్
- జ్ఞానవాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చూచిరాత పరీక్షలు



నవతెలంగాణ-ఆమనగల్
తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను విద్యార్థులు ఏకాగ్రతతో శ్రద్ధగా వింటేనే అవి వారి మనసులో శాశ్వతంగా గుర్తుంటాయని ఆమనగల్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జాల ఉపేందర్ అన్నారు. ఆమనగల్ పట్టణంలో మంగళవారం జ్ఞానవాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చూచిరాత పరీక్ష నిర్వహించారు. స్థానిక కన్యకాపరమేశ్వరి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ జాల ఉపేందర్ హాజరై మాట్లాడారు. జ్ఞానం అనేది నది లాంటిదని అది ఎప్పటికీ ముందుకే ప్రవహిస్తుందన్నారు. ఎంత ధనం సంపాదించినా అది వచ్చి పోయే ప్రమాదం ఉందనీ, కానీ కష్టపడి చదివి, సంపాధించిన జ్ఞానం ఎప్పటికీ మనతో పాటు ఉంటూ మరికొందరికి ఉపకరిస్తుందన్నారు. అందుకోసం ఉపాధ్యాయులు చెప్పే ప్రతీ అంశాన్ని విద్యార్థులు చక్కగా విని తమలో జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సీఐ పేర్కొన్నారు. ఈ పరీక్షకు ఆమనగల్ కడ్తాల్ తలకొండపల్లి మాడ్గుల మండలాలకు చెందిన 6,7,8,9,10 తరగతుల తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 450 మంది హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ బి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శిరందాస్ జగదీశ్వర్, కోశాధికారి జూలూరి రవి, ఉపాధ్యక్షులు పాపిశెట్టి రాము, సభ్యులు డి.రంగారావు, బి.నరసింహ, కాడిగె సత్యం, రామకృష్ణ, యాదగిరి, నరసింహ, ఉపాధ్యాయులు సతీష్, రామనాథం, విడియాల ప్రసాద్, సాయిబాబా, లక్ష్మీనారాయణ, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





తలకొండపల్లి అభివృద్ధికి కృషి చేద్దాం

- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,

ఆమనగల్ మార్కెట్ చైర్మెన్ నల్లపురం శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కుమ్మరి శంకర్

నవతెలంగాణ-తలకొండపల్లి
తలకొండపల్లి మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరూ మండల కేంద్రానికి సహకరించాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం తలకొండపల్లి నుంచి అమనగల్ వరకూ చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఆర్అండ్‌బీ అధికారులతో కలిసి పరిశీలించారు. తలకొండపల్లి చౌరస్తా, వేల్జాల్ చౌరస్తా, రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. అనంతరం తలకొండపల్లి మండల కేంద్రంలో 6,7 సర్వే నెంబర్‌లో పేద ప్రజలకు 90 గజాలు తక్కువకాకుండా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీనితో ప్రభుత్వం నుంచి ఒక్కొక్కరికి రూ.3 లక్షలు లబ్ధిదారులు పొందుతారని తెలిపారు. కస్తూర్బా పాఠశాలను, ప్రభుత్వాస్పత్రిని, పశువుల దవాఖానను ఎమ్మెల్యే పరిశీలించినట్లు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరుణంలో నిధులు నియమాకుల తోటే అభివృద్ధి చెందుతుందన్నారు. తలకొండపల్లిలో రోడ్డు వెడల్పు ఇరువైపులా 25 ,25 వెడల్పు నిర్మాణానికి, సుమారు రూ.37 లక్షలతో పనులు చేపడుతున్నట్టు చెప్పారు.తహసీల్దార్ భవన కార్యాలయానికి నూతనంగా కలర్స్ పెయింటింగ్‌కు సుమారు రూ.5 లక్షలు, కస్తూర్బా పాఠశాల భవనానికి కలర్స్‌కు రూ.5 లక్షలు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రి, పశువుల ఆస్పత్రి, కార్యాలయాలల్లో డాక్టర్లు లేకపోవడం ఆగ్రహం వ్యక్తం చేసి,ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారుపైనే ఉంటుందన్నారు. ఇలాగే కొనసాగితే అధికారులతో మాట్లాడి చట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలను సందర్శించి పిల్లల విద్యాప్రమాణాలు తెలుసుకుని బాగా చదివి ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అదేవిధంగా విద్యార్థులకు పెట్టె మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు వడ్డించడం జరిగింది. రోడ్డుకు ఉన్న ఇండ్లు పూర్తిగా ధ్వంసమైన అర్హులైన లబ్దిదారులకు సుమారు మూడు లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి అందిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అమనగల్ మార్కెట్ చైర్మన్ నల్లపురం శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ తలకొండపల్లి మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్,అధికారులు తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ రఘు, సీఐ ఉపేందర్, ఎస్ఐ వెంకటేష్, ఆర్అండ్‌బీ అధికారులు, మాజీ జడ్పీటీసీ నరసింహ, జిల్లా కోఆప్షన్ మెంబర్ ముజఫర్ రహమాన్, స్థానిక సర్పంచ్ లలిత జ్యోతయ్య, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు చంద్రయ్య, ఈశ్వర్ నాయక్, హైమావతి రమేష్, దశరథ్ నాయక్, ఎంపీటీసీలు సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నరోత్తం రెడ్డి, శేఖర్, బాల కుమార్ గౌడ్,కృష్ణయ్య యాదయ్య, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

పాతమాల్ రోడ్డు నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం వీడాలి

- ధూళి, దుమ్ముతో ప్రజలకు ఇబ్బందులు
- తేలిన కంకరతో తప్పని అవస్థలు
- జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య
- స్థానికులతో కలిసి నిరసన



నవతెలంగాణ-యాచారం
పాత మాల్ రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరిని వీడాలని జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మయాదయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మాల్ కేంద్రంలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్థానికులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ పాత మాలు రోడ్డుకు నిధులు మంజూరై, ఆరు నెలలు గడు స్తున్నా, నిర్మాణ పనుల్లో పూర్తిగా జాప్యం జరుగుతుందన్నారు.ఆ రోడ్డుపై వస్తున్న దుమ్ము, ధూళితో వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తేలిన కంకరతో వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారని, అసంపూర్తిగా ఉన్న రోడ్డుతో ఒక వ్యక్తి టిప్పర్ కింద పడి మృతి చెందాడని గుర్తు చేశారు. కాంట్రాక్టర్‌పైన ప్రభుత్వం చర్యలు తీసుకుని, అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదా త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బెల్లి జంగయ్య, కాగు కృష్ణ, బెల్లి వెంకటయ్య, గాలయ్య, ఎమ్మార్పీఎస్ నాయకుడు చిన్నోళ్ల యాదయ్య పాల్గొన్నారు.



ముమ్మరంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-మాడ్గుల
మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం టీఎస్ పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ సంఘం మండల అధ్యక్షులు వి. వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో అంధుగుల, ఆర్కపల్లి, ఇర్విన్, కలకొండ, అవుర్‌పల్లి, మాడుగుల, నాగిల్ల, కొలుకులపల్లి ఉన్నత పాఠశాలలో, కస్తూర్బా పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఉపాధ్యాయులు తమకు మొదటి ప్రాధాన్యతతో ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామన్నారు. త్వరలోనే ప్రమోషన్స్, ట్రాన్స్‌ఫర్లు, సీపీఎస్‌రద్దు, పిఈటి, భాష పండితుల సమస్యలు,ఈహెచ్ఎస్ కార్డ్స్ తదితరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీఎస్ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్, గౌరవ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సమాల మహేందర్ రెడ్డి, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లాలూ నాయక్, జీహెచ్‌ఎంలు రామానుజన్ రెడ్డి, శ్యామ్ సుందర్, మండల బాధ్యులు కొండల్ రెడ్డి, కరుణ, యాదమ్మ, విజయలక్ష్మి, సుధాకర్, సర్వ మంగళము, లీలీపుష్ప, డయాన, రవీందర్, హరీశ్ రెడ్డి, రామలింగం, పవన్, అశోక్ రెడ్డి, జానకిరాము, విష్ణువర్ధన్‌రెడ్డి, జీలాని, వెంకటయ్య, నవీన్ రెడ్డి, వేణుగోపాల్, వెంకట స్వామి, ఇతర మండల బాధ్యులు రాజేశ్వర్ రెడ్డి, మహేష్, రాఘవేందర్, యాదగిరి, తిరుమలేశ్ పాల్గొన్నారు.



చీపునుంతలలో అమరాయి చెరువును పరిశీలన

నవతెలంగాణ-తలకొండపల్లి
తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో మంగళవారం అమరాయి చెరువు ఇటీవల వర్షాలకు పూర్తిగా ధ్వంసమైంది. చెరువుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ చీపునుంతల గ్రామస్తులు స్థానిక నాయకులు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారం, సూచన మేరకు ఇరిగేషన్ శాఖ అధికారులు అమరాయి చెరువును అధికారులు ఈఈ శ్రీకాంత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి పరిశీలించారు.కార్యక్రమంలో ఇరిగేషన్ డీప్టీ షర్మిల, ఈఈ రమేష్ నాయక్, సర్పంచ్ రఘుపతి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు నారోత్తంరెడ్డి, నాయకులు జనార్ధన్‌రెడ్డి, వెంకటయ్య, బాలకుమార్‌గౌడ్, పర్వతాలు యాదవ్, తిరుపతిరెడ్డి, మల్లేష్ గౌడ్, యాదిలాల్, గుమ్మడి రాజు, కృష్ణ, శ్రీశైలం గౌడ్, పెంటయ్య, రాజు, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నవచిత్రం



ఆస్కార్ బరిలో 10 భారతీయ సినిమాలు

ఈసారి భారతీయ సినిమా అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటేందుకు రెడీ అవుతోంది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డులను అందుకునేందుకు పలు భారతీయ సినిమాలు ఆస్కార్ బరిలో అమీతుమీ తేల్చుకోబోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఏకంగా 10 సినిమాలు ఆస్కార్ కోసం పోటీ పడుతున్నాయి. వీటిల్లో తెలుగు సినిమా 'ఆర్ఆర్ఆర్' ఇప్పటికే రెండు విభాగాల్లో అర్హత సాధించడం విశేషం.
95వ ఆస్కార్ అవార్డుల కోసం మన దేశం నుంచి అధికారికంగా 'ది ఛల్లో షో'ని పంపారు. దీంతోపాటు 'ఆర్ఆర్ఆర్', 'ది కాశ్మీర్ ఫైల్స్', 'కాంతార', 'విక్రాంత్ రోణ', 'గంగూభాయి కతియావాడి', 'మి వసంతరావ్', 'తుజ్యా సాథీ కహీ హై', 'రాకెట్రీ', 'ఇరవిన్ నిళల్' చిత్రాలు ఓపెన్ కేటగిరిలో నిలిచాయి. వీటితోపాటు ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 301 సినిమాలు ఆస్కార్ పురస్కారాల కోసం పోటీ పడుతున్నాయి. 95వ ఆస్కార్ అవార్డ్స్‌కు నామినేట్ అయిన చిత్రాలను ఈనెల 24న ప్రకటిస్తారు. మార్చి 12న ఆస్కార్ వేడుకలు జరుగనున్నాయి. 'ఆర్ఆర్ఆర్' సినిమాతోపాటు రిషబ్‌శెట్టి హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన 'కాంతార' సినిమా ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు విభాగాల్లో ఆస్కార్ నామినేషన్లకు అర్హత సాధించడం మరో విశేషం.

పాన్ వరల్డ్ సినిమా స్థాయిలో జీ2


అడివి శేష్


హీరో అడివి శేష్ నటించిన చిత్రం 'గూఢచారి'. దీనికి సీక్వెల్‌గా 'జీ2' తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి అడవి శేష్ కథ అందించారు. 'మేజర్' ఎడిటర్ వినయ్ కుమార్ సిరిగినీడి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌లపై ఈ చిత్రాన్ని టిజి విశ్వ ప్రసాద్, అభిషేక్ అగర్వాల్ నిర్మించనున్నారు.
మంగళవారం నిర్వహించిన ఈ చిత్ర ప్రెస్‌మీట్‌లో 'ప్రీ విజన్'ని మేకర్స్ లాంచ్ చేశారు.
అడివి శేష్ మాట్లాడుతూ,"జీ2'ని ఒక ఫ్రాంఛైజ్‌గా ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లాలనే తపన వుంది. కొత్త దర్శకుడు వినయ్‌కి చాలా గ్రేట్ విజన్ ఉంది. తనకి గూఢచారి వరల్డ్ పై చాలా మంచి పట్టు ఉంది. మా నిర్మాతలు విశ్వప్రసాద్, అనిల్, అభిషేక్‌కి కృతజ్ఞతలు. 'గూఢచారి' సౌత్ ఇండియా స్పై సినిమాల ట్రెండ్‌ని మళ్ళీ తీసుకొచ్చింది. 'జీ2'తో ఆల్ ఇండియా ఫ్రాంచైజ్‌గా మారబోతుంది. ఇది నెక్స్ట్ లెవల్‌లో ఉంటుంది. ఈ చిత్రాన్ని ఐదు దేశాల్లో షూట్ చేయబోతున్నాం. 2024లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది' అని తెలిపారు.
'ఈ సినిమా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని ఇస్తుంది. ప్రీ విజన్‌కి శ్రీచరణ్ చాలా చక్కని సంగీతం అందించారు. సినిమా అంచనాలకు మించి ఉంటుంది' అని దర్శకుడు వినయ్ కుమార్ అన్నారు. నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ,'నిర్మాణంలోకి వచ్చిన కొత్తలో 'గూఢచారి' చేశాం. కొత్త కంటెంట్‌ని ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్మకాన్ని ఇచ్చిన చిత్రమిది. ఇప్పుడు మా నిర్మాణంలో దాదాపు 20 చిత్రాలు ఉన్నాయి. ఈ సినిమా మాకు ఎంతో ప్రత్యేకం. పాన్ ఇండియాగా లాంచ్ చేసి, పాన్ వరల్డ్ సినిమా స్థాయికి తీసుకువెళ్లాని భావిస్తున్నాం' అని చెప్పారు. మరో నిర్మాత అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ, 'ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలు అందుకునే భాధ్యతని శేష్, మేము తీసుకున్నాం. ఈ సినిమా అద్భుతంగా ఉండబోతుంది' అని అన్నారు.


కశ్మీర పర్దేశీ, కిరణ్ అబ్బవరం

మాటలు గుర్తుండిపోతాయి

అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై తెరకెక్కుతున్న సినిమా 'వినరో భాగ్యము విష్ణు కథ'. మురళి కిషోర్ దర్శకుడు. బన్నీ వాసు నిర్మాత. ఈ చిత్ర టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, 'గీతా ఆర్ట్స్‌లో సినిమా చేయడం వేరు, వినరో భాగ్యము విష్ణు కథ సినిమా కథ చేయడం వేరు. ఇలా ఎందుకు చెప్తున్నానో మీకు ఫిబ్రవరి 17న తెలుస్తుంది. ఈ సినిమాలోని డైలాగ్స్ అలా గుర్తుండిపోతాయి. సినిమా చాలా ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంటుంది' అని తెలిపారు. 'ఇందులో విష్ణు తత్త్వం ఉంది. ఒక మనిషి చిరునవ్వుని, అవతలవాడికి సాయం పడే విధానాన్ని కమర్షియల్‌గా చెప్పాం. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన సాంగ్‌కు ఇండస్ట్రీ పెద్దలనుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది' అని నిర్మాత బన్నీవాసు చెప్పారు.

అందరికీ రిలేట్ అయ్యే కథ


సంతోష్ శోభన్

యువ కథానాయకుడు సంతోష్ శోభన్ నటించిన కొత్త సినిమా 'కళ్యాణం కమనీయం'. ప్రియ భవానీ శంకర్ నాయిక. యూవీ కాన్సెప్ట్స్ నిర్మాణంలో దర్శకుడు అనిల్ కుమార్ ఆళ్ల రూపొందించారు. సంక్రాంతి పండగ కానుకగా ఈ నెల 14న ఈ సినిమా విడుదల కానుంది.
ఈ నేపథ్యంలో హీరో సంతోష్‌శోభన్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, 'సంక్రాంతికి సినిమా రిలీజ్ చేసుకోవాలనేది నా కల. అది ఈ చిత్రంతో తీరుతోంది. దర్శకుడు అనిల్ కుమార్ చెప్పిన కథ బాగా నచ్చింది. ఇది మనందరికీ రిలేట్ అయ్యే కథ. ఇలాంటి కథలు అరుదుగా వస్తుంటాయి. నేను ఇప్పటిదాకా చేసిన సోషల్ కామెడీ మూవీస్‌లో నా పాత్రలు రియాల్టీకి కొంత దూరంగా ఉంటాయి. కానీ ఈ చిత్రంలో నేను చేసిన శివ క్యారెక్టర్ చాలా జెన్యూన్‌గా ఉంటుంది. ఇందులో శృతి జాబ్ చేస్తుంది, శివకు ఉద్యోగం ఉండదు. అయితే ఇదొక్కటే కథలో కీలకం కాదు. ఈ కొత్త జంట తమ వైవాహిక జీవితంలో ఎదురైన పరిస్థితులను తట్టుకుని ఎలా ముందుకు సాగారు అనేది చూపిస్తున్నాం. ఈ సినిమా ఒక ఎక్స్‌పీరియన్స్‌లా ఉంటుంది. కథ కూడా పాటలతో ముందుకు వెళ్తుంది. శ్రావణ్ భరద్వాజ్ మంచి సంగీతాన్ని అందించాడు. అలాగే కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీ ఆకర్షణ అవుతుంది. యూవీ క్రియేషన్స్ సంస్థ నా ఫ్యామిలీ ప్రొడక్షన్ లాంటిది. ఇందులో మూడు చిత్రాలు చేశాను. ప్రస్తుతం నందినీ రెడ్డి దర్శకత్వంలో 'అన్ని మంచి శకునములే'తోపాటు మరో యాక్షన్ ఎంటర్‌టైనర్ కూడా చేస్తున్నాను' అని తెలిపారు.

సంక్రాంతి పండగకి ప్రతిబింబం

ప్రతి ఏటా సంక్రాంతి పండగ కోసం రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రజలు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తారనే విషయం మనందరికీ తెలిసిందే. రెడ్ సెడార్ ఎంటర్టైన్మెంట్ వారు ఈ పండగ వాతావరణం ఉట్టి పడేలా 'సంక్రాంతి తకదై' పాటను సోషల్ మీడియా ద్వారా గ్రాండ్‌గా విడుదల చేశారు.
శరద్ గుమస్తే నిర్మించిన ఈ పాటలో మానస్ నాగులపల్లి, బిగ్ బాస్ ఫేమ్ కీర్తి భట్, నిఖిల్ నర్తించారు. అంతేకాకుండా ఈ పాటలో కన్నడ సూపర్ స్టార్ రమేష్ అరవింద్ స్పెషల్ అప్పీరెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
'తకదై.. తకదై తకదై...తకదై తకదై తకదై తకదై దూరమున్న నింగిలో తార నేలకు జారిందా..' అంటూ ఈ పాటను అవినాష్ రావి నూతల రాయగా, అనీ మాస్టర్ నృత్య దర్శకత్వంలో అనూప్ మీనన్ అద్భుతంగా మ్యూజిక్ కంపోజ్ చేసిన ఈ పాటను అనూప్ మీనన్, లక్ష్మి హేసల్ అద్భుతంగా ఆలపించారు. జై సరికొండ అందించిన ఈ పాటలో గంగిరెద్దు, ముగ్గులు, పచ్చని పొలాలు వంటి కెమెరా విజువల్స్ చూస్తుంటే ప్రేక్షకులకు సంక్రాంతి ముందే వచ్చిన ఫ్రెష్ ఫీల్‌ని కలిగిస్తుంది. యూట్యూబ్‌లో విడుదలైన కొన్ని గంటలలోనే ఈ పాటకు సంగీత ప్రియుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తుండడంతో మేకర్స్ చాలా హ్యాపీగా ఫీల్ అవుతున్నారు.


రమేష్ అరవింద్

పవర్‌స్టార్ బర్త్‌డే కానుకగా రిలీజ్


జి.ఎస్.ఎన్ నాయుడు

శ్రీ లక్ష్మి గణ సుబ్రమణ్య స్వామి ప్రొడక్షన్స్ పతాకంపై నూతన నటుడు జి.ఎస్.ఎన్ నాయుడు ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'యుగల్' (ది మాన్ విత్ డైవర్సన్ అనేది ట్యాగ్ లైన్). ప్రమోద్ కుమార్ కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వంలో ఆర్ బాలాజీ నిర్మిస్తున్నారు. ఈ చిత్ర మొదటి ప్రచార చిత్రాన్ని పాత్రికేయుల సమక్షంలో విడుదల చేశారు.
ఈ సందర్భంగా హీరో జీఎస్ఎన్‌నాయుడు మాట్లాడుతూ, 'ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా చిత్రీకరిస్తున్నాం. హీరో క్యారెక్టరైజేషన్ చాలా కొత్తగా ఉంటుంది. మంచి యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి' అని తెలిపారు. 'మా చిత్ర హీరో జి ఎస్ ఎన్ నాయుడు మెగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కి వీరాభిమాని. అందుకే మా చిత్రాన్ని పవన్ కళ్యాణ్ పుట్టిన రోజైన సెప్టెంబర్ 2న విడుదల చేస్తున్నాం. ఈ సినిమా పవన్ కళ్యాణ్ అభిమానులకి విపరీతంగా నచ్చుతుంది. కథ, స్క్రీన్ ప్లే చాలా బాగా వచ్చింది. ప్రస్తుతం షూటింగ్ జరుగు తోంది. మా నిర్మాతలు ఎక్కడా రాజీపడటం లేదు' అని కథ, స్క్రీన్ ప్లే దర్శకత్వం వహిస్తున్న ప్రమోద్ కుమార్ అన్నారు. ఈ చిత్రానికి మాటలు : ప్రమోద్ కుమార్, రాహుల్ జి గౌలికర్, ఎడిటర్ : అలోషియస్ జేవియర్, కెమెరా మాన్ : ప్రేమ్ జై విన్సన్ట్, సంగీత దర్శకుడు : సన్నీ మాణిక్, నిర్మాత : ఆర్.బాలాజీ.

రూట్స్ ప్రచారకర్తగా హంపీ




రూట్స్ కొలీజియం విద్యాసంస్థల ప్రకటన

హైదరాబాద్ : భారత చెస్ ముఖచిత్రం, 15 ఏండ్ల పిన్న వయసులోనే గ్రాండ్‌మాస్టర్ హోదా దక్కించుకుని చరిత్ర సృష్టించిన కోనేరు హంపీ.. రూట్స్ కొలీజియం విద్యా సంస్థల బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించింది. సమగ్ర విద్యను అందించటంలో 30 ఏండ్ల వారసత్వ వేడుక సందర్భంగా.. కోనేరు హంపీని ప్రచారకర్తగా నియమించారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో రూట్స్ కొలీజియం విద్యా సంస్థల ఛైర్మెన్ బి.పి పడాల ఈ మేరకు ప్రకటించారు. 'రూట్స్ కొలీజియం ప్రచారకర్తగా వ్యవహరించటం ఎంతో సంతోషం. రూట్స్ కొలీజియం, నేను 30 ఏండ్ల క్రితం ప్రయాణం మొదలుపెట్టాం. సుమారుగా మా ఇద్దరికీ ఒకే కథ. ప్రచారకర్తగా కళాశాల స్థాయిని పెంచేందుకు కృషి చేస్తాను. బ్రాండ్ అంబాసిడర్‌గా నన్ను ఎంచుకున్నందుకు ధన్యవాదాలు' అని కోనేరు హంపీ తెలిపింది.

జాతీయ మాస్టర్‌గేమ్స్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఫిబ్రవరి 2-5 వరకు గచ్చిబౌలిలో పోటీలు



హైదరాబాద్ : 5వ జాతీయ మాస్టర్‌గేమ్స్ (2023) టోర్నమెంట్ వాల్‌పోస్టర్‌ను రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఆవిష్కరించారు. రవీంద్ర భారతిలోని కార్యాలయంలో మంత్రిని కలిసిన మాస్టర్‌గేమ్స్ నిర్వాహకులు టోర్నీ వివరాలను వెల్లడించారు. గచ్చిబౌలి స్టేడియంలో ఫిబ్రవరి 2 నుంచి 5 వరకు జాతీయ స్థాయి ఈవెంట్ జరుగనుంది. 27 రాష్ట్రాల నుంచి 15 వేలకు పైగా మాస్టర్ అథ్లెట్లు 18 క్రీడాంశాల్లో పోటీపడనున్నారు. మాస్టర్‌గేమ్స్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను మంత్రి శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ ఛైర్మెన్ కొలన్ జగ్జీవన్ రెడ్డి, కార్యదర్శి రామారావు, ఉపాధ్యక్షులు అనూప్ చక్రవర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓర్సు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మోటార్‌స్పోర్ట్స్‌తో బ్లాక్‌బర్డ్స్ దోస్తీ



హైదరాబాద్ : ఇండియన్ రేసింగ్ లీగ్ (ఐఆర్ఎల్) ఫ్రాంఛైజీ, మోటార్‌స్పోర్ట్స్ టీమ్ హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ 2023 సీజన్‌కు ప్రణాళికబద్ధంగా సిద్ధమవుతోంది. ఇండియన్ రేసింగ్ లీగ్ తొలి సీజన్ ఓవరాల్ రన్నరప్‌గా నిలిచిన హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్.. 2023 సీజన్‌కు టైటిల్ భాగస్వామిగా ఎంపీ మోటార్‌స్పోర్ట్స్‌లో ఒప్పందం చేసుకుంది. 2023 ఫార్ములా మిడిల్‌ఈస్ట్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ నాలుగు కార్లతో బరిలోకి దిగుతుండగా.. మూడు కార్లకు ఎంపీ మోటార్‌స్పోర్ట్స్ మద్దతు అందించనుంది. గ్లోబల్ ఫార్ములా రేసు సర్క్యూట్‌లో హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ ప్రస్థానానికి ఎంపీ మోటార్‌స్పోర్ట్స్ దోహదం చేయగలదని బ్లాక్‌బర్డ్స్ టీమ్ ప్రిన్సిపల్ కార్తీక్ సెల్వరాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

శతకొట్టిన కోహ్లి

- తొలి వన్డేలో భారత్ ఘన విజయం
- రాణించిన రోహిత్, గిల్, సిరాజ్

సిరీస్‌లో భారత్‌కు 1-0 ఆధిక్యం



విరాట్ కోహ్లి (113) శతకంతో చెలరేగాడు. ఓపెనర్లు రోహిత్ శర్మ (83), శుభ్‌మన్ గిల్ (70) అర్థ సెంచరీలతో రాణించారు. టాప్-3 బ్యాటర్లు కదం తొక్కటంతో తొలుత 373 పరుగుల భారీ స్కోరు నమోదు చేసిన టీమ్ ఇండియా.. గువహటి వన్డేలో శ్రీలంకను చిత్తు చేసింది. ఛేదనలో శ్రీలంక 306 పరుగులే చేయగా భారత్ 63 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. వన్డే సిరీస్‌లో 1-0 ఆధిక్యం దక్కించుకుంది.



నవతెలంగాణ-గువహటి

శ్రీలంకపై తొలి వన్డేలో భారత్ 63 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పరుగుల వరద పారిన గువహటి వన్డేలో పర్యాటక జట్టును చిత్తు చేసిన టీమ్ ఇండియా సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. విరాట్ కోహ్లి (113, 87 బంతుల్లో 12 ఫోర్లు, 1 సిక్స్) ధనాధన్ శతకానికి తోడు ఓపెనర్లు రోహిత్ శర్మ (83, 67 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు), శుభ్‌మన్ గిల్ (70, 60 బంతుల్లో 11 ఫోర్లు) అర్థ సెంచరీలతో చెలరేగారు. టాప్ ఆర్డర్ ముగ్గురు బ్యాటర్లు మెరవటంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 373 పరుగుల భారీ స్కోరు సాధించింది. పేసర్లు ఉమ్రాన్ మాలిక్ (3/57), మహ్మద్ సిరాజ్ (2/30) నిప్పులు చెరగటంతో ఛేదనలో శ్రీలంక 306 పరుగులకే పరిమితమైంది. 206/8తో ఓటమి ఖాయం చేసుకున్న శ్రీలంకకు కెప్టెన్ దశున్ శనక (108 నాటౌట్, 88 బంతుల్లో 12 ఫోవర్లు, 3 సిక్స్‌లు) సెంచరీ ఊరట కలిగించింది. కెరీర్ 45వ వన్డే సెంచరీ సాధించిన విరాట్ కోహ్లి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. భారత్, శ్రీలంక రెండో వన్డే కోల్‌కత ఈడెన్‌గార్డెన్స్‌లో గురువారం జరుగనుంది.

టాప్-3 దూకుడు : బ్యాటింగ్ పిచ్‌పై టాస్ నెగ్గిన శ్రీలంక తొలుత బౌలింగ్ ఎంచుకుంది. బంగ్లా చేతిలో వన్డే సిరీస్ నుంచి వచ్చిన రోహిత్‌సేన.. లంకేయులపై బ్యాంగ్ బ్యాంగ్ ఆరంభం చేసింది. ఓపెనర్లు రోహిత్ (83), గిల్ (70) దంచికొట్టారు. తొలి వికెట్‌కు 19.4 ఓవర్లలోనే 143 పరుగులు పిండుకున్నారు. ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 41 బంతుల్లో రోహిత్ అర్ధ సెంచరీ సాధించగా, ఏడు ఫోర్లతో 51 బంతుల్లో గిల్ ఫిఫ్టీ మార్క్ చేరుకున్నాడు. అదిరే ఆరంభాన్ని అందించిన ఓపెనర్లు



అర్ధ సెంచరీల అనంతరం నిష్క్రమించగా.. నం.3 బ్యాటర్ విరాట్ కోహ్లి (113) ఆ తర్వాత కథ చూసుకున్నాడు. కెప్టెన్ రోహిత్‌తో కలిసి సావధానంగా ఇన్నింగ్స్ మొదలెట్టిన విరాట్..మూడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 47 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. అర్ధ సెంచరీ అనంతరం కోహ్లి ఇన్నింగ్స్‌లో అమాంతం వేగం పెరిగింది. మరో 33 బంతుల్లోనే 50 పరుగులు కొట్టిన కోహ్లి.. 80 బంతుల్లో కెరీర్ 45వ వన్డే శతకం అందుకున్నాడు. ఓ ఎండ్‌లో కోహ్లి దంచికొట్టగా.. మరో ఎండ్‌లో శ్రేయస్ అయ్యర్ (28), కెఎల్ రాహుల్ (39), హార్దిక్ పాండ్య (14) చక్కగా సహకరించారు. ఓ దశలో భారత్ 400 మార్క్ తాకుతుందని అనిపించింది. కానీ కోహ్లి నిష్క్రమణ తర్వాత చివర్లో భారత్ ఆశించిన వేగంగా పరుగులు సాధించలేదు. నిర్ణీత ఓవర్లలో భారత్ 7 వికెట్లకు 373 పరుగులు చేసింది.

పేసర్ల ప్రతాపం : తొలుత భారత్ 373 పరుగుల భారీ స్కోరుతో మ్యాచ్‌ను ఏకపక్షం చేయగా.. పేసర్ల విజృంభణతో శ్రీలంక సైతం ఆరంభంలోనే ఆశలు వదులుకుంది. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ వరుస వికెట్లతో శ్రీలంకను దెబ్బకొట్టాడు. ఓపెనర్ ఫెర్నాండో (5), కుశాల్ మెండిస్ (0)లను స్వల్ప స్కోర్లకే సాగనంపాడు. స్పీడ్‌గన్ ఉమ్రాన్ మాలిక్ సైతం జోరందుకోవటంతో శ్రీలంక పతనం వేగవంతమైంది. అసలంక (23), దునిత్ (0), నిశాంక (72) వికెట్లతో మాలిక్ మ్యాచ్‌ను లాంఛనం చేశాడు. ఆరంభంలో ఓపెనర్ నిశాంక అర్ధ సెంచరీతో శ్రీలంక స్కోరు బోర్డును కదిలించగా.. చివర్లో ఆ బాధ్యతను కెప్టెన్ శనక (108 నాటౌట్) తీసుకున్నాడు. 206/8తో ఉన్న శ్రీలంకకు తొమ్మిదో వికెట్‌కు 100 పరుగులు జోడించాడు. 88 బంతుల్లో సెంచరీ సాధించిన శనక శ్రీలంక శిబిరంలో ఊరట కలిగించాడు. భారత బౌలర్లు సమిష్టిగా రాణించటంతో శ్రీలంక 50 ఓవర్లలో 8 వికెట్లకు 306 పరుగులే చేసింది. 63 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది.

స్కోరు వివరాలు :

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ (బి) మధుశంక 83, గిల్ (ఎల్బీ) శనక 70, కోహ్లి (సి) మెండిస్ (బి) రజిత 113, శ్రేయస్ (సి) ఫెర్నాండో (బి) డిసిల్వ 28, రాహుల్ (బి) రజిత 39, పాండ్య (సి) హసరంగ (బి) రజిత 14, అక్షర్ (సి) ఫెర్నాండో (బి) కరుణరత్నె 9, షమి నాటౌట్ 4, సిరాజ్ నాటౌట్ 7, ఎక్స్‌ట్రాలు : 6, **మొత్తం : (50 ఓవర్లలో 7 వికెట్లకు) 373.**

వికెట్ల పతనం : 1-143, 2-173, 3-213, 4-303, 5-330, 6-362, 7-364.

బౌలింగ్ : రజిత 10-0-88-3, మధుశంక 6-0-43-1, హసరంగ 10-0-67-0, కరుణరత్నె 8-0-54-1, దునిత్ 8-0-65-0, శనక 3-0-22-1.

శ్రీలంక ఇన్నింగ్స్ : నిశాంక (సి) అక్షర్ (బి) మాలిక్ 72, ఫెర్నాండో (సి) హార్దిక్ (బి) సిరాజ్ 5, మెండిస్ (బి) సిరాజ్ 0, అసలంక (సి) రాహుల్ (బి) మాలిక్ 23, డిసిల్వ (సి) రాహుల్ (బి) షమి 47, శనక నాటౌట్ 108, హసరంగ (సి) శ్రేయస్ (బి) చాహల్ 16, దునిత్ (సి) గిల్ (బి) మాలిక్ 0, కరుణరత్నె (సి) రోహిత్ (బి) హార్దిక్ 14, రజిత నాటౌట్ 9, ఎక్స్‌ట్రాలు : 12, **మొత్తం : (50 ఓవర్లలో 8 వికెట్లకు) 306.**

వికెట్ల పతనం : 1-19, 2-23, 3-64, 4-136, 5-161, 6-178, 7-179, 8-206.

బౌలింగ్ : షమి 9-0-67-1, సిరాజ్ 7-1-30-2, హార్దిక్ 6-0-33-1, మాలిక్ 8-0-57-3, చాహల్ 10-0-58-1, అక్షర్ 10-0-58-0.

ఆటలు

హైదరాబాద్ ధమాల్

79 పరుగులకే ఆలౌట్



హైదరాబాద్ : రంజీ ట్రోఫీలో హైదరాబాద్ నిలకడగా చెత్త ప్రదర్శన చేస్తుంది. ఎలైట్ గ్రూప్-బిలో సౌరాష్ట్రతో మ్యాచ్‌లో హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 79 పరుగులకే కుప్పకూలింది. జింఖానా మైదానంలో తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన హైదరాబాద్ 30.5 ఓవర్లలోనే చేతులెత్తేసింది. రోహిత్ రాయుడు (23), భగత్ వర్మ (11), అనికెత్ రెడ్డి (10) మినహా మరో బ్యాటర్ రెండెంకల స్కోరు సాధించలేదు. తన్మయ్ (2), అలంకృత్ (7), తొల్కంటి గౌడ్ (4), చందన్ (2), భవేశ్ (3), రవితేజ (8), శశాంక్ (5), మోహిద్దున్ (0) తేలిపోయారు. సౌరాష్ట్ర బౌలర్లలో జడేజా (3/8), జైదేవ్ (3/28), సకారియ (1/8), యువరాజ్‌సిన్హ (2/23) వికెట్ల వేటలో అదరగొట్టారు. ఇక, సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు దిశగా సాగుతోంది. ఓపెనర్లు హార్విక్ (81), చిరాగ్ (68) సహా షెల్డన్ జాక్సన్ (59) అర్థ సెంచరీలు బాదటంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 250/5తో పటిష్ట స్థితిలో కొనసాగుతోంది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి సౌరాష్ట్ర 171 పరుగుల ముందంజలో నిలిచింది.

సైనా, శ్రీకాంత్ ఔట్

- తొలి రౌండ్లోనే పరాజయాలు
- మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్



కౌలాలంపూర్ : భారత స్టార్ షట్లర్లు సైనా నెహ్వాల్, కిదాంబి శ్రీకాంత్ నూతన ఏడాదిని ఓటమితో ఆరంభించారు. మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్‌లో మాజీ వరల్డ్ నం.1 క్రీడాకారులు మట్టికరిచారు. మహిళల సింగిల్స్‌లో సైనా నెహ్వాల్, పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ పోరాడి ఓడారు. సైనా నెహ్వాల్ 12-21, 21-17, 17-21తో హాన్ యు (చైనా) చేతిలో పరాజయం పాలైంది. కిదాంబి శ్రీకాంత్ 19-21, 14-21 వరుస గేముల్లో జపాన్ స్టార్ కెంటో నిషిమోట చేతిలో ఓటమి చెందాడు. మహిళల సింగిల్స్‌లో వర్ధమాన షట్లర్ ఆకర్షి కశ్యప్ 10-21, 8-21తో చైనీస్ తైపీ షట్లర్ చేతిలో భంగపాటుకు గురైంది. మెన్స్ డబుల్స్‌లో కృష్ణ ప్రసాద్, విష్ణువర్ధన్ గౌడ్ జోడీ 10-21, 18-21తో దక్షిణ కొరియా జోడీ చేతిలో ఓడారు. మహిళల డబుల్స్‌లో ట్రెసా జాలీ, గాయత్రి పుల్లెల జంట 21-19, 21-14తో తొలి రౌండ్లో మెరుపు విజయం సాధించింది. మహిళల సింగిల్స్‌లో నేడు జరిగే తొలి రౌండ్ పోరులో ఆరో సీడ్ పి.వి సింధుతో స్పెయిన్ స్టార్ కరోలినా మారిన్ తలపడనుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot No. 8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Published At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot.8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2015/60815